

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

6-10-67

40 పైసలు

19323


ఉచితం
ఒక కూపన్,
దీనివల్ల మీకు
35 పైసలు
సింథాల్ టాయిలెట్
పౌడర్ ధరలో
మిగులును.
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
ప్రతి సింథాల్-శరీర దుర్గంధమును తొలిగించి, సౌందర్యమును
కలిగించే సబ్బు-యొక్క (రేపర్) కాగితపు పైమూత
లోభాగమున గల ఒక ప్రత్యేక కూపన్ సింథాల్ టాయిలెట్
పౌడర్ ఏ డబ్బీ ధరలోనైనా (పెద్దది, కుటుంబసైజు లేక పొదు
పైన చాల పెద్ద సైజు) మీకు 35 పైసలను మిగుల్చును.
సౌమ్యమైన సువాసన గల సింథాల్ సబ్బులో మరియు టాయిలెట్
పౌడర్‌లో ప్రత్యేక సౌందర్యకారియైన పదార్థం జి.11
(హెక్సాక్లోరాఫీన్) గలదు.
సింథాల్ సబ్బు చాలాకాలము వాడుకకు వచ్చును మరియు,
తక్కువ ఖర్చు.
రూఢిగా రెట్టింపు నమ్మికతో రోజల్లా హాయిగొలిపే
పరిశుభ్రంగా నుండుటకు వాడండి-
సింథాల్ టాయిలెట్ పౌడర్
మరియు 35 పైసలను మిగుల్చుకోండి.
INTERPUB/GC 7 TL

ఉత్తరాలు

గాంధీ పీస్ ఫౌండేషన్

మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవం దగ్గర పడుతున్న సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన పీస్ ఫౌండేషన్ మహాత్మా బోధనలను పరిశీలించి అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికి వాటిని అన్వయించే విధానాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న యువతీయువకుల్ని అన్నివిధాలా తర్ఫీదు యిచ్చి పరిశోధనలు చేయడానికి ఈ సంస్థ దోహదం చేస్తుంది. ఉత్తరోత్రా వీరినుంచి సంస్థలు జీవిత సభ్యులను ఎన్నుకొని బాధ్యతల్ని అప్పగిస్తుంది రాజకీయశాస్త్రం, ఆర్థికశాస్త్రం సాంఘిక, వేదాంత, సామాజిక, సాంస్కృతిక శాస్త్ర విషయాలందు ఉన్నత విద్యార్హతలుగల యువ యువకులను ఈ సంస్థ ఆహ్వానిస్తుంది సాంఘిక సేవలో మంచిపేరు సంపాదించి కనీస విద్యార్హతలున్న యువకులను కూడా ఈ సంస్థ ఆహ్వానిస్తుంది. ఈ ప్రకటనకి ఆకర్షితులైనవారు ఈ క్రింది చిరునామాకి వ్రాసి వివరాలను పొంద వచ్చును

కార్యదర్శి,
గాంధీపీస్ ఫౌండేషన్, 123, రాసే ఎవెన్యూ
న్యూఢిల్లీ–1.

ముఖచిత్రం

22–9–67వ తేది ముఖచిత్రం (దేవిక) చాలా బాగున్నది. పత్రికకు ఎంతో నిండుదనాన్ని చేకూర్చింది

రాధారుక్మిణి (గుంటూరు)

* * *

8–9–67 నాటి సంచికలోని వినాయకుని ముఖచిత్రం చాల బాగుంది. కాని రేషన్ రోజులని అంత బొజ్జ వినాయకునికి ఒక్క 'కుడుమే' పెట్టేరు. మరి బొజ్జ వినాయకునికి మాత్రమూ తెలియదా అవి రేషన్ రోజులని?

"వార్తల్లో తమాషా" జయదేవ్‌గారు పంపిన కార్టూన్‌లు చాల బాగా ఉన్నాయి పండుగ సంచిక చాల బాగున్నది.

దారపు. జానకీచంద్రశేఖర్ (జంషడ్‌పూర్)

* * *

'వినాయకచవితి ప్రత్యేకసంచిక' ఆంధ్ర సచిత్రవారపత్రిక అనుకున్నంత బాగా వెలువడింది ముఖచిత్రం. "విఘ్నేశ్వరుడు", "విలువలు" కథ, హాస్యాలగా అబ్బ! అన్నీ బావున్నాయి

రచయితలకీ, చిత్రకారులకీ, మీకూ నా ధన్యవాదాలు

శ్రీమతి ఎల్లచెరువు అన్నపూర్ణ, ఎ వి రంగయ్య,
(గుంతకల్లు)

* * *

సైంటిస్టులు

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించుటకు విధానమును

కనుగొన్నారు

క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

బాధ మా సమస్య : "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము

మైక్రోఫైన్డ్ అంటే ఏమిటి? మైక్రోఫైన్డ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును


అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము మనాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటల దాకా వుంటుంది ఇందువల్లనే, మైక్రోఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది

తీసుకోవడం చాలా సులభము : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును అల్లాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును


వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి : నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరముతో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతుగనొప్పి.

మోతాదు : పెద్దవారికి రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి.
పిల్లలకు : ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది




బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది— అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రోఫైన్డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో, బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, ఇది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త
మైక్రోఫైన్డ్
ఆస్ప్రో
అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (ఇ) ఉత్పత్తి

కథలు

18–9–67 తారీఖు పత్రికలోని "స్నేహ వలయం" కథలో లలితభర్త రామారావుని కథ సగం తర్వాత రఘుపతిరావుగా మార్చేశారు ఈ చిన్నపొరపాటు లేకపోయుస్తే కథ బాగానే వుంది

రావ్, (కార్ధి కుడి)

*   *

15–9–67వ తేది సంచికలో పి సత్యవతి గారి 'ఇంటిదీపం" కథ ఎంతో సహజంగావున్నది "మనదేశంలో ఎన్నో సంసారాలు పిల్లలమూలంగా నిలుస్తున్నాయి • పెద్దలూ— అంతఃకరణాలూ ప్రార్ధ యంలో మంచి పుట్టకకు రావటానికి పిల్లలు కారణం అంటే ఎంత గర్వంగా వుంటుంది?" చాలా బాగా వ్రాశారు

పి. ఆదినారాయణప్రసాద్ (హైదరాబాద్)

*   *   *

8–9-67 సంచికలో 'విలువలు' కథ స్త్రీ మనస్తత్వానికి ప్రతిబింబం ఉపమానాలుతోచక్కగా వ్రాసిన అరుణగారికి ధన్యవాదాలు మగవారు మగ వల మనస్సు అర్ధం చేసుకోలేరని ఈకథ ద్వారా రచయిత్రి నిరూపించేరు

— డాక్టర్ వి. కృష్ణారావు, శ్రీమతి ఎమ్. కమలాదేవి (ధన్‌బాద్, బీహార్)

*   *   *

'శిక్ష' కథ చదివాను. అద్భుతంగా ఉంది. శ్యామ సుందరి, చలపతిరావు పాత్రలు సజీవాలు! పాఠకుల హృదయాలలో కొన్ని కాలాలపాటు నిలిచిపోగల వని టంలో అతిశయోక్తి లేదు. ఒకానొక స్త్రీ తన శీలం బలవంతంగా అపహరించ బడినప్పుడు, ఆ స్త్రీ పడే బాధను, వేదనను కన్నులకు కట్టేటట్లు చిత్రించారు రచయిత్రిగారు ఇకముందు కూడ ఇలాంటి ఉత్తమ కథలను అందివ్వగలరని ఆశిస్తూ, రచయిత్రి గొల్ల పూడి రాజ్యలక్ష్మిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలుపు కుంటున్నాను

— పేటా రామచంద్రరావు, (సికింద్రాబాద్– 25)

*   *   *

15–9–67 సంచికలో "లక్ష్మీదేవిశాపం" కథలో రచయిత "సినిమా రచయితలకు సరస్వతి కటాక్షం లేక పోవడం ఒక ప్రత్యేకార్హత" యని వ్రాసియున్నారు, అంటే సినిమారచయితలు కవు లకు చదువురాని వారుయని వారి ఉద్దేశమని

ఉత్తరాలు

అర్ధమగు చున్నది. దీనినిబట్టి రచయిత సినిమా రచయితలను హేళన పరచినట్లుగా యున్నది

"ఇంటిదీపం" కథ చాలా బాగ యున్నది కథ చదువుటకు ఉత్సాహముగా యున్నది.

ఎం రాజశేఖర్‌రావు (కడప)

సీరియల్

ఒక్క 22–9–67 సంచికలో ప్రచురింప బడ్డ 'పూర్వాసంధ్యా ప్రవర్తతే' భాగంలో మూడు సంశయాత్మకమైన అంశాలు కన్పిస్తాయి అందులో ప్రిన్సిపాలు పార్వతికి 'అడిషనల్ ఛైమ్' ఇవ్వటానికి సిద్దపడినట్లు, బల్లమీది నంబరు అదేగది వాచరు లిస్టులో లేనట్లు రచయిత్రిపేర్కొన్నారు అక్కడే శ్రీమతి తేజోవతి మూడుగంటల ప్రశ్నాపత్రమన్న భావాన్ని కలిగించారు

ఆంధ్రా యూనివర్సిటీలో ఈనాడు బి ఏ క్లాసు లలో మూడు గంటల పరీక్షాపత్రమేదీ లేదనీ, ప్రిన్సి పాలుకూ 'అడి షనల్ ఛైమ్' గ్రాంట్ చేయగల ప్రత్యేక అధికారమూ లేదనీ, బల్లమీది నంబరు లిస్టులో లేకపోవడానికి (బలమైన?) కారణమేదీ చూపించలేదనీ రచయిత్రి గ్రహించెదరు గాక. (బహుశః ఇటువంటి ఉత్తరాలను మీరు ప్రకటించక పోవచ్చు).కానీ నిర్దోషమైన రచనలు వెలువడాలంటే దోషవివరణ అవసరం కాదనుకోంటాను

యం శివకుమార్, (బాపట్ల)

చిత్రలహరి

క్రొద్ది దినముల క్రితమే, ఇండియా నుంచి మా స్నేహితుడు పంపిన పేపర్ కటింగ్‌లలో 9–6–1967వ తెది ఆంధ్రపత్రికలో "మోహన్ కుమార్' గారు వ్రాసిన సినీ ఏక్టరు చంద్రమోహన్ ఇంటర్వ్యూ చదవడం తటస్థించింది ఇందులో రెండవ పేరాలో ఎనిమిదవ పంక్తిలో "ఖాళీగా ఉండ డం ఎందుకని అగ్రికల్చరల్ బి యస్‌సి చదివాడు.' అని వ్రాశారు అంటే దీని అర్థం ఏమిటి? ఖాళీగా ఉన్న వారందరు ఎగ్రికల్చరల్ బి. యస్ సి చదవు తారా? వ్యవసాయంలో వెనకపడి ఉన్న మనదేశంలో ప్రజలను ఉత్సాహపరిచడము పోయి, ఈ విధముగా వ్యవసాయ విద్యనునిరశన పరచడము ఏమీబాగాలేదు.

టి ఎస్ సుబ్రహ్మణ్యం, స్టేట్ విశ్వవిద్యాలయం, (నార్త్ యు ఎస్.ఎస్ ఆర్)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 6–10–'67
ప్లవంగనామ సం॥ ఆశ్వయుజ మాసరి శుద్ధ॥ విదియ

సంపుటము : 60 సంచిక : 5

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60

విషయానుక్రమణిక



ఇండియా-సిలోన్ మైత్రి
సిలోన్ లో చైనా చర్యలు
అబ్దుల్లాని వదిలిపెట్టాలి పాకిస్తాన్ తో స్నేహం చేయాలి!
పాకిస్తాన్ చైనా భాషని నేర్చుకుంటున్నది!
జయప్రకాశ్ నారాయణ్
మార్క్సిస్టులు
OOMMEN

శ్రీకృష్ణ

ప్రస్తుత పరిస్థితి అర్థంకాకుండా మంత్రుల అవకతవక ఉపన్యాసాలు!

'నోటినుంచి వచ్చిన మాటల్లా పనికిందే లెక్క' అనే రాజకీయ పరిజ్ఞానం ఇప్పుడిప్పుడే శ్రీమతి ఇందిరాగాంధీగారికి అలవడుతున్నట్టు తెలుస్తోంది! వార్తా ద్వాహం కల ఒక న్యూస్ ఏజెన్సీ వుంది. వారు ఇటీవల శ్రీమతి గాంధీని ఇంటర్వ్యూ చేశారు. 'ప్రభుత్వానికి ఇప్పుడు స్థిరత్వం ఏర్పడిపోయింది; ఇకనుంచి ఎదురొచ్చే సమస్యల్ని పరిష్కరించుకోవడం బహు తేలిక' అని ఆమె సమాధానం ఇచ్చారు.

'ఏమవుతుంది అనేది మార్చినెలలో తెలిసింది కాదు. కాని, ఆ అస్థిరత్వం ఇప్పుడు పోయింది. నాకిప్పుడు ఎంతో ధయిర్యంగా వుంది. భవిష్యత్తులో కష్టాల్ని ఎదుర్కోవడం ఏమంత కష్టం కాదు. పొంగి పొరలుతున్న నీళ్ళలోనుంచి తొంగి చూడడంలాంటిదది, కొంచెం ధయిర్యం, సాహసం కావాలి, అంతే!' అన్నారామె.

శ్రీమతి ఇందిరాగాంధీగారి ఆశ్రితుడు 'ఛోటారాజా' దినేశ్‌సింగ్ గారు. 'శ్రీమతి గాంధీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలపర్చడానికి ప్రయత్నించి సఫలీకృతమైంది; సరికొత్త సహకార విధానానికి సాదృశ్యంగా నిలబడగల్గింది' అన్నారాయన. వారం మొదట్లో అవుధ్ స్వామ్రాజ్యాధిపతిగారి కుమారుడు శ్రీ రాజా కళికాంకర్‌గారు సోషలిజాన్ని గురించి మద్రాసులో మాట్లాడారు. శ్రీయుత దినేశ్‌సింగ్ మార్కు సోషలిస్టుల్ని ఉత్తరప్రదేశ్ గౌరవిస్తున్నది. బెనారస్‌కు చెందిన బాబు శివప్రసాద్ గుప్తా తాము సోషలిస్టులమని చెప్పుకున్నారు. అలానే కేశవ్‌దేవ్ మాలవియాగారు. రాజా దినేశ్‌సింగ్‌గారు మద్రాసులో ఒక ప్రయోగం చేశారు. ఒక వాణిజ్య మంత్రికి ఈ భూమ్మీద చట్టాన్ని తయారు చేయడానికి ఎలాంటి అధికారమున్నదీ? అనే ప్రశ్న తలఎత్తడం సబబు కాదు. ఎందుకంటే ఆయన ప్రజలకు తెలియని ఉపప్రధానమంత్రిగారు! ఆయన వేలుపెట్టందే ఏ ఒక పైసా కదలడానికి వీల్లేదు! పైనుదహరించిన న్యూస్ ఏజన్సీ ఇంటర్వ్యూలో ఆయన శ్రీమతి గాంధీ సాధించిన విజయాల్ని ఏకరువుపెట్టారు. అరబ్బులను సమర్థించడం ప్రభుత్వం సాధించిన ఘన విజయాల్లో ఒకటి అన్నారాయన. 'మనకి పశ్చిమ ఆసియా అతి ప్రాముఖ్యమైన ప్రాంతం అది యూరప్‌కి సింహద్వారం కూడాను. ఆ ప్రాంతంలోని దేశాలకి సహాయం చేయడం మన విధి మనం అలా చేసినప్పుడు ఆ రాజ్యాలు అంతర్జాతీయ రాజకీయాలకు లొంగి మన మీద ఒత్తిడి చేయవు.' అని ఆయన చెప్పారు.

విదేశ విధానంలో మన ప్రభుత్వ వైఖరి

పాతబడిపోయిన తటస్థ విధాన సృష్టికర్త అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు కూడా భారతదేశ విదేశ విధానం గురించి అంత గొప్పగా ఊహించలేదు. ముఖ్యంగా అరబ్ రాజ్యాల గురించి అసలు అనుకోలేదు.

శ్రీమతి గాంధీగారి అరబ్ రాజ్యాలని సమర్థించే విధానంమీద, ఆమె వంతపాటగాళ్ళ విధానంమీద రాజా సాహెబ్‌గారు రెండు విషయాలు విశదం చేశారు భారతదేశానికి లాభం వుండడంచేతనే అలాంటి విధానం అవలంబించారు అనేది మొదటిది. ఆయా ప్రదేశాల్లోని—అభివృద్ధికివస్తున్న, ఇతర దేశాలతో సంబంధ బాంధవ్యాలున్న, తటస్థ విధానాన్ని అవలంబిస్తున్న దేశాలన్నిటికీ. భారతదేశం సహాయం చేయడం ద్వారా అంతర్జాతీయ రాజకీయాల నుంచి ఆ రాజ్యాలను సంరక్షిస్తుందన్న మాట! అనేది ఆయన రెండవ వాదం. కమ్యూనిస్టుల్ని మినహాయించి, మిగతా అధిక సంఖ్యాకులైన పార్టీలన్నీ—కాంగ్రెసులోను, కాంగ్రెసు బయటా ఈ రెండు విషయాలనీ కూలంకషంగా చర్చించాయి. తటస్థ విధానమంటే పశ్చిమానికి వ్యతిరేకత అని గాని, అరబ్‌లని సమర్థించడం అని గాని ఎక్కడా లేదు. భారతదేశం ఇటువంటి విధానాన్ని ఉపయోగించి తన అసమర్థతని, అవివేకాన్ని వెలిబుచ్చుకుంటోంది! అధికార రంగాలన్నింటికీ నెహ్రూగారు ఎదురుచెపుతూ వచ్చారు. అరబ్ రంగంలో సహాయ సభ్యత్వం కోసం శ్రీమతి గాంధీ ద్వారబంధాల్ని త్రోసుకుని మరీ వెళ్ళారు. ఆగ్నేయాసియాలోని అభివృద్ధి దేశాలగురించి, 'సెక్యులర్' దేశాల గురించి దినేశ్‌సింగ్‌గారు వాక్రుచ్చారు. నాసర్ అభివృద్ధిలో నున్నవాడు, మిగతా ప్రపంచంతో సంబంధబాంధవ్యాలున్నవాడు అని శ్రీ నెహ్రూగారు నాసర్‌మీద ఒక అభిప్రాయాన్ని తెలియజేశారు. అది ఆయన కుమార్తెకు ఇప్పుడొక కంటకంగా తయారయింది! ఆఫ్రికా దేశస్థుల్ని ఇస్లాం మతంలోకి మార్చడానికి యునయిటెడ్ అరబ్ రిపబ్లిక్ ఎంతమందిని పంపించిందో, ఎంత ఖర్చు చేసిందో ఆ లెక్కలన్నీ ఇప్పుడు బయటికి తెలుస్తున్నాయి అమెరికా పరిపాలకులు గాని, సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజెన్సీగాని ఈ పెట్టుబడిదారులెవరో తెలుసుకోడానికి కృషిచేయలేదు. దానివల్ల రాజ్యంలో ఎంతటి విషమ పరిస్థితులు తారసిల్లుతాయో తెలుసు

కోలేకుండా వున్నారు. సెక్యులరిజానిది కూడా అదే పరిస్థితి!

అరబ్ దేశాలతో వ్యాపారం భారతదేశానికి లాభమా?

భారతదేశానికి ఇప్పుడు సహాయమూ కావాలి, వ్యాపారమూ కావాలి అలానే అరబ్ రాజ్యాలకి కూడా. రెంటికీ విదేశ మారకం కావాలి! రాజా దినేశ్ సింగ్‌గారు భారత — అరబ్ వ్యాపారాన్ని ఉవ్వెత్తున లేపివేయాలని చూస్తున్నారు. ఈజిప్టుకిగాని ఇతర అరబ్ దేశాలకిగాని అప్పు ఇచ్చి, వాళ్ళచేత మనదేశంలో సరుకుల్ని కొనిపించేలా చేయాలని ఒక ఉద్దేశం లేదా, అప్పు రూపేణా అయినా ఆయా దేశాలకి మన ఉత్పత్తుల్ని సరఫరా చేయడం ద్వారా వ్యాపార సంబంధాన్ని పెంపొందించుకోవాలనేది మరో ఉద్దేశం. ఈ విధమైన వ్యాపారం మొదలు పెట్టినప్పుడు భారతదేశం ఎటువంటి కష్టనష్టాలనెదుర్కొంటుందో ఆలోచించి తలనొప్పి పుట్టించుకోవడం రాజాసాహెబ్‌గారికి ఇష్టంలేదు. అరబ్‌దేశాలతో వ్యాపారం సాగిస్తూ విదేశీ మారకాన్ని కాలదన్నుకోవడం భారతదేశానికి లాభదాయకమా?

సూయెజ్ కాలువ మూతవల్ల భారతదేశానికి ఎంత నష్టం వాటిల్లిందో చెప్పడానికి సాహసించలేక పోతున్నారు శ్రీమతి గాంధీ. స్వతంత్రపార్టీతో సహా ఏ యితర పార్టీ కూడా ఈ లెక్కల్ని అడిగినట్టు లేదు!

అధికంగా భారతదేశము, కొద్దిగా రష్యా, సూయెజ్‌కాలువ మూతవల్ల ఆర్థికంగా దెబ్బతిన్నాయి.

ఇక్కడ ఒక విషయం మనం గుర్తుంచుకోవాలి. బీహార్ క్షామబాధితుల కోసం ఆహారధాన్యాల్ని తీసుకువస్తున్న ఓడల్ని సూయెజ్‌కాలువ ఆపివేసింది. కొన్ని చుట్టు తిరిగి వరదలకాలంనాటికి వచ్చాయి! ఒక ఓడ అక్కడే చిక్కుకుపోయింది. దానిని విడిపించడానికి, మన దేశంలోని ప్రజల ఆకలి తీర్చడానికి నాసర్ సుముఖుడుగా లేడు!

మరో సమాధానం లేని ప్రశ్న వుంది. అమెరికా గనక సూయెజ్ కాలువను మూసివేసినట్టయితే కమ్యూనిస్టుల, వారి కాంగ్రెసు సోదరుల వైఖరి ఎలా వుండేదో? ఈ దేశంలో అమెరికా వ్యతిరేక వర్గాలు చాలా వున్నాయి. అమెరికనుల్ని 'హంతకులు'గా పేర్కొంటున్నారు. కొన్ని పత్రికలు ఆకలితో బాధపడే పిల్లల ఫొటోలు ప్రచురించి, ఆ పిల్లల్ని అమెరికన్ బాధితులుగా వర్ణిస్తున్నాయి!

ఇప్పటి రాజకీయవేత్తల్లో అగ్రస్థానం వహించిన రాజాదినేశ్ సింగ్‌గారిలా హస్సనేయన్ హెయ్‌కల్ ఒకరు. ఆయన 'అల్ అహ్రాం' పత్రికకి సంపాదకుడు; నాసర్‌గారికి అతి సన్నిహితుడూను. ఆయన ఒక మాట చెప్పారు.

'బ్రిటన్ మాకు ఎంతో సహాయం చేసి పెట్టింది. మళ్ళీ చేస్తుంది మా పౌరులకి ఒకమార్గం చూపించింది. ఆదేశం శాస్త్రవేత్తల్ని, ఉపాధ్యాయుల్ని, డాక్టర్లని మేము గౌరవిస్తున్నాం వారి మిషన్లు ఎంతో చక్కగా పనిచేస్తాయి. నిరాడంబరంగా అవి మంచి ఫలితాలనిస్తూ వుంటాయి. చర్చిల్ కోవలోని వారి సాహసాన్ని, నిస్వార్థాన్ని మేము మెచ్చుకుంటూ వుంటాం.'

ఇందులో భావార్థం ఏమిటంటే, మనం ఒకచోట సమావేశమై చర్చించుకున్నట్టయితే మనలో భేదాభిప్రాయాలు పోయి ఒకటైపోతాము అనేది!


రెండు నెలల్రికితం బ్రిటన్‌ని నాశనం చేద్దామనుకున్న ఈజిప్టు ఇటువంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చింది! ఒకప్రక్క మార్షల్ టిటో, వారి ఫార్ములా నుపయోగించి ప్రయోజనం పొందుదామని చూస్తున్నారు. రష్యావారు శాంతపడ్డారు. మరో యుద్ధానికి వారు సన్నద్ధం చేయరు. మధ్యలో భారతదేశం అపసోపాలు పడిపోతున్నది. రాజా దినేశ్ సింగ్‌గారు, టాన్సిల్స్ వ్యాయామం కోసం వూరికే వూకదంపుడు వుపన్యాసాలనిస్తున్న ఆయన సోదరుడు మియాం ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌గారు చూపిస్తున్న భ్రాతృభావానికి నాసర్‌గారే ఆశ్చర్యపోతున్నారు! ఇది మనదేశంలో అయితే సహజంగా వుంటుంది. ఇక్కడ ఉపమంత్రుల ఉపన్యాసాల్ని కూడా ప్రముఖంగా ప్రకటిస్తూ వుంటారు. ఆ వుపన్యాసాలు కూడా వారివి కాదు. గట్టి రచయితలు రాసినదాన్ని శ్రీవారు చదువుతారు. ప్రొద్దుటే అవి పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చేస్తూ వుంటాయి! విచారకరమైన విషయమేమిటి అంటే అందులో చదువతగ్గది ఏమీ వుండదు.

పత్రికల్లో ప్రచారం కోసం ఊకదంపుడు ఉపన్యాసాలు!

మనదేశంలో మరోరకమైన ప్రచారం వుంది భారత - బల్గేరియాలమధ్య, భారత — రష్యాలమధ్య, తూర్పుజర్మనీ — భారతదేశాలమధ్య అభిప్రాయాలు ఒకటిగానే వుంటున్నాయన్నది ఆ ప్రచారం. అయితే ఎవరు తగ్గారో, ఎవరు ఎవరితో ఏకీభవించారో మాత్రం తెలియదు! ఉదాహరణకి, శ్రీమతి గాంధీ మాస్కో పర్యటన ముగిస్తూ 'రెండు జర్మనీలు' ఉన్నాయన్నప్పుడు భారత — రష్యాల మధ్య ఐక్యత కుదిరింది! శ్రీమతి గాంధీగారే, తూర్పుజర్మనీ అనేది వుందన్న మాట నిజమే అన్నారు. ఇస్రయేలు అనేది, రెండు చైనాలు, నిజాలుకావు; రెండు కాశ్మీరులు లేవు అన్నది ఒకవార్త. భారత విదేశీ కార్యాలయం దేశదేశాలమధ్య సత్సంబంధాల కోసం, ఐక్యతకోసం కృషిచేస్తూ వుంది. నాసర్ — భారతదేశ అభిప్రాయాల్ని ఏకం చేస్తున్నదిప్పుడు తర్వాత మావ్ ట్సెటుంగ్ — భారతదేశాలమధ్య భేదాభిప్రాయాలుండవు!

రాజా దినేశ్ సింగ్‌గారున్నారూ అంటే, ఆయన సర్వరంగ పారంగతుడుగా ఉపన్యాసాలు దంచేస్తున్నారు ఒక న్యూస్ ఏజెన్సీకి రాజా దినేశ్ సింగ్‌గారి అభిప్రాయాన్ని తెలుసుకోవలసినంత అగత్యం ఏమొచ్చింది? ప్రధానమంత్రి అభిప్రాయంగాని, దేశీయాంగ మంత్రి అభిప్రాయాన్నిగాని తీసుకోవడంలో అర్థం వుంది రాజా దినేశ్ సింగ్‌గారు వాణిజ్యమంత్రి. 'కామన్ మార్కెట్' అనే దానిమీద ఆయన అభిప్రాయాన్ని అడిగితే సందర్భశుద్ధిగా వుంటుంది. విదేశ విధానం మీదనా? ఆయన అభిప్రాయం! ఆయనకంతటి అధికారం ఎక్కడుంది? ప్రభుత్వం ఇప్పుడు స్థిరపడిపోయిందనీ, మరే ఇబ్బందీ లేదనీ ఒకరంటున్నారు. మరొకరు క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్నదంటున్నారు. ప్రభుత్వంలోనే ఇటువంటి అవకతవకలు జరుగుతుంటే మంత్రులు దేశపరిస్థితుల్ని ఎంతగా అర్థంచేసుకుంటున్నారో అవగతమై పోతూవుంది. దేశంలోని పరిస్థితి నిజంగానే చక్కబడిందా? ప్రభుత్వం గాడిలో పడినట్టేనా? అయితే ప్రజల్లో అసంతృప్తి మాటేమిటి? చివరికి తేలింది ఏమిటీ అంటే, న్యూస్ ఏజన్సీలకి ఏవేవో వార్తలు కావాలిసి వస్తూంటాయి గనక ఉబుసుపోకకు ఖాళీగావుండే ఉత్తుత్తి వాళ్ళదగ్గర ఇంటర్‌వ్యూలు తీసుకుంటున్నాయి. పార్లమెంటులోనే సక్రమ శిక్షణలేని నాయకులు, బయట ఎవరివిధిని వారు నిర్వహిస్తారని ఎలా చెప్పగలం? ●

లివ్ అండ్ లెట్ డయ్ - 15 జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్




సాలిటేయిర్ దగ్గిరకి తిరిగి వెళ్ళిపోతున్నప్పుడు గూఢచారిదళం అధికారి 'ఎమ్' పంపిన సందేశం చదువుకున్నాను.

—సలహాదారుని పెట్టాము. హక్కులు ట్రెజరీ లోని——ఫీసు. ఇంతలో బాగా పని ముగించి.. రెండువారాలు 'పేషనేట్‌లీవ్' మంజూరు అయింది..


''పేషనేట్ లీవ్'ఏమిటి? 'కంపేషనేట్ లీవ్' అని అతని ఉద్దేశం కాబోలు......''

''నారిపోర్టులో ఒక అమ్మాయి గురించి ఉంది. ఇప్పుడు బాగా కోలుకుందిట......''



''బాగానే కలిపాననుకుంటాను. 'ఆరు—ఒకటి' మరీ ఘాటుగా ఉంటుందా? ఇంతకిముందు వోడ్కా మార్టినీలు ఎప్పుడూ పుచ్చుకోలేదు.''

''ఏదయినా ఎప్పుడో ఒకసారి ప్రారంభించాలి కదా......''




''భలేగా ఉన్నావనుకో. నాకాళ్ళూ చేతులూ గనక ఆడినట్లయితే లేచివచ్చి ముద్దుపెట్టుకునేవాడిని..''


''ఇట్టే నయమయిపోతుంది నీకు—ఇంకా రెండు వారాలున్నాయి మనకి.......''

''పేషనేట్‌లీవ్! 'ఎమ్' నిజంగా గట్టివాడు.....''

(అయిపోయింది)

మూన్ రేకర్ -1. కొత్త జేమ్స్‌బాండ్ సాహసాల సీరియల్ ప్రారంభం





"మాముఖ్యాధికారి 'ఎమ్'నాకొక పని కల్పించాడు, జమయికా వ్యవహారం అయిపోయిన తర్వాత ఈ పని చరిత్ర యూరప్‌లో యుద్ధం ముగిసిన ఏడు మొదలు పెట్టింది........"

ఆర్డెన్స్ ఛేదించాము కాని 'వెరెవుల్వ్స్' అనే గెరిల్లాలని ఉంచి వెళ్ళారు నాజీలు.

ఒక అదనపు బలం ఇచ్చే యూనిట్‌ని పేల్చేశారు వీళ్ళు. సరదాగా చెప్పుకోదగ్గ విషయం కాదు



"మిత్రరాజ్యాల దళం ఒకదానిని ఆర్డెన్స్‌లో జర్మన్ గెరిల్లాలు పేల్చగానే ప్రాణంతో మిగిలిన కొద్దిమందిని ఒక స్థావరం ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు.

అందులో ఒకతను తనెవరో మరిచి పోయాడు.

(ఇంకావుంది)

కీర్తిశేషులైన ఏ. సి. సుబ్బారెడ్డి



'సింహపురి సింహం మనకిక లేదు'

శ్రీ ఆనెం చెంచు సుబ్బారెడ్డిగారు ఇక లేరు. బుధవారంనాటు సాయంత్రం చివరి సారి కన్నుమూతతో ఆయన జీవితం, చరిత్ర నాయకత్వం అన్నీ భూతకాలిక విషయాలు అయిపోయినాయి. ఆంధ్రదేశంలో చరిత్ర గల ఒక వ్యక్తి కాలధర్మం చెందారు.

శ్రీ సుబ్బారెడ్డిగారిని సుబ్బారెడ్డి అనే కంటే ఏ.సి.అనే పేరుతో దేశం ఎరిగి ఉంది. ఆ ఏ. సి. అన్న రెండు అక్షరాలలో, నెల్లూరు, నెల్లూరుజిల్లా 30 సంవత్సరాల చరిత్రేగాక, ఆంధ్రప్రదేశ్ చరిత్ర కూడా కొంత ఇమిడి ఉంది.

శ్రీ. ఏ. సి. సుబ్బారెడ్డిగారికి చిన్నప్పుడే రాజకీయాలు అబ్బాయి. 1927 లోనే ఆయన రాజకీయాలలో ప్రవేశించారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు గాని కాంగ్రెసులో ప్రవేశించలేదు. 1927 అనంతరం తెలుగుదేశంలో నడిచిన చరిత్ర ఇప్పుడు చాలా మందికి జ్ఞప్తిలో ఉండి ఉండదు. దక్షిణ ప్రాంతంలో ఆ రోజులు ఒక పలుకుబడి తగ్గి ఇంకో పలుకుబడి పైకి వస్తున్న రోజులు. ఒక ఉద్యమం తగ్గి, ఇంకో ఉద్యమం రాజకీయ రంగాన్ని సర్వత్రా ఆకర్షించుకొంటున్న రోజులు. అప్పుడు దేశం అంతటా కాంగ్రెసు ఒకే విధమైన పలుకుబడిని సాధించింది దేశంలో జాతీయ వాదానికి ఏకైక ప్రతినిధిగా పైకి వచ్చింది.

అటువంటి ఏర్పాటులలో శ్రీ సుబ్బారెడ్డిగారు కాంగ్రెసులో చేరారు. ఇది 30 సంవత్సరాల క్రిందటిమాట. 30 సంవత్సరాలలో నెల్లూరు జిల్లాకు, తరువాత రాష్ట్రం అంతకూ—ఇట్లా సేవచేసారు. శ్రీ సుబ్బారెడ్డిగారి వ్యక్తిత్వం అభివృద్ధితో ఈ దశలన్నీ సమన్వయమై కొట్టవచ్చినట్లు కనిపిస్తాయి.

శ్రీ సుబ్బారెడ్డిగారు దాదాపు ఒక రెండు పుష్కరాలపాటు నెల్లూరు మున్సిపల్ కౌన్సిలు ఛైర్మన్‌గా పనిచేసారు. ఆయన తమ పదవీ కాలంలో ఆ పట్టణానికి ఏమి పని చేసిందీ, ఇప్పటి నెల్లూరు పట్టణమే సాక్షి. ఆయన ఈ రెండు పుష్కరాల పట్టణ పరిపాలనానుభవము ఆయనకు రాజకీయ జీవితంలో ఎంతో కలసి వచ్చింది. పట్టు విడుపు అనే ప్రశస్త లక్షణం ప్రకృతిసిద్ధమైన విధంగా ఏర్పడి పోయింది. మాట పెళుసైనా, హృదయం మెత్తన అయి, అందరికీ ఆయన్ను ఆదర్శ పాత్రుడిని చేసింది. ఆయన ప్రాతికూల్యం పట్టు విడుపు కలది: ఆయన అనుకూల్యము జాగ్రత్త, విజాయితీ కలవి అయినాయి. ఆంధ్ర రాజకీయాలలో శ్రీ ఏ. సి. నిర్వహించిన భూమిక యొక్క లక్షణాలు పరిశీలిస్తే ఈవిషయం స్పష్టంగా తెలుస్తుంది.

కాంగ్రెసులోను, రాష్ట్రంలోను ఉన్న పలుకుబడిని బట్టి చూస్తే ఆయన ఎప్పుడో మంత్రి కావలసినవారు. 1960లో మంత్రి అయినారు. తర్వాత కూడా మంత్రి పదవులు నిర్వహించారు. ఏ పదవిని నిర్వహించినా అందులో తాను గడించుకున్న అనుభవము, దక్షత కనిపించేవి. 1967 ఎన్నికల అనంతరం ఆయన నడిచిన మార్గం

ఆదర్శప్రాయమైంది. కాంగ్రెసుపట్ల భక్తి తాత్పర్యాలే గాక, రాష్ట్రము, దేశము యొక్క భద్రతను గూర్చిన పరాయణ భావం కూడా ఆ నడచిన చరిత్రలో వ్యక్తం అయింది

ఆ పదవి నిర్వహిస్తూనే శ్రీ సుబ్బారెడ్డిగారు తనువు చాలించారు. విద్యుక్త ధర్మ నిర్వహణలో ఆదమరువని వారి జీవితంతో వారి 60వ ఏట చివరి తెర జారిపోయింది. అఖిల ఆంధ్ర దేశము విషాదంలో మునిగింది. ఆకారంలోనే గాక, రాజకీయాలలో కూడా ఒడ్డు పొడుగు గల వ్యక్తి ఆత్మ అనంతంలో, భౌతికకాయం పంచభూతాలలో కలిసిపోయాయి. వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

(22-9-67 ఆంధ్రపత్రిక సంపాదకీయం)

అధ్యక్షుని మరణం

18

కొత్త అధ్యక్షుడి గురించి వివాదాలు పెరిగాయి. ష్లెసింగర్ అతను డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఉండతగినవాడా అసలు అన్నాడు. (రాబోయే ఎన్నికలలో) జాన్ బెయిలీ పార్టీ అధ్యక్షుడు. అతనితో ష్లెసింగర్ ఈ అనుమానాలని గురించి చెప్పాడు 'మరొక అభ్యర్థిని పెడితే?' అన్నాడు 'మార్చవచ్చుగాని, డెమోక్రెటిక్ పార్టీ ఓటమికూడా చూడవలసి రావచ్చు' అన్నాడు బెయిలీ ఎలాగూ డెమోక్రెటిక్ అభ్యర్థి నెగ్గడని ష్లెసింగర్ అభిప్రాయం. 'కార్మిక రాష్ట్రాలలో నిక్సన్, రాక్‌ఫెల్లర్ల గెలుపు అవకాశాలే అధికం' అన్నాడు. 'అయితే, జాన్సన్ గడుసువాడు కాబట్టి ఎన్నికలలో పనికివచ్చే మితవాద పథకాలు ప్రచారం చెయ్యవచ్చు'నన్నాడు కూడా.

* * *

శ్రీమతి కెన్నెడీ దుస్తులు మార్చుకొనటానికి అంగీకరించింది అమె వస్త్రాలమీద రక్తాన్ని చూసి ఆమె పరిచారిక అదిరిపడ్డది...

డాక్టర్ వాల్ష్, ఆమె స్నానం పూర్తి చెయ్యగానే మరొక ఇంజెక్షన్‌తో సిద్ధంగానుంచున్నాడు. అరగ్రామ్ సోడియం ఎమిటాల్ ఇచ్చాడు. ఈ మోతాదుకి ఒక పెద్ద ఫయిల్వాన్ కూడా పడిపోవలసిందే కాని ఆమె మాత్రం జాగ్రత్తగానే ఉంది—కొంతసేపు. చివరికి నిద్రపోయింది.

గంటసేపటలో మళ్లీ మేలుకుంది. ఒక గ్లాసు నారింజరసంకోసం అడిగింది తర్వాత మరొక రెండుగంటలు మత్తు నిద్రలో మునిగిపోయింది. ఇది గడిచిన పిదప అంత మత్తుమందూ ఏమీ చెయ్యలేకపోయింది లేచికూర్చుని తర్వాతి కర్తవ్యంగురించి ఆలోచించటం మొదలుపెట్టింది. శవపేటిక గురించి రాబర్ట్ కెన్నెడీతో మాట్లాడాలి అనుకున్నది. అతను కూడా తనతో ఏకీభవించాడన్న సంగతి శ్రీమతి కెన్నెడీకి తెలియదు. ఇంకా పిల్లలతో మాట్లాడాలి.

7-30 కి అధ్యక్షుడి పడకగది తలుపు తెరుచుకుంది కారొలీన్ కెన్నెడీ లోపలికి వచ్చింది. కలలో మాట్లాడినట్లు అడిగింది అక్కడే ఉన్న శ్రీమతి ఆకిన్‌క్లాస్‌ని 'చచ్చిపోయాడుకదూ?' ఏమి సమాధానం ఇవ్వాలో తెలియక శ్రీమతి ఆకిన్‌క్లాస్ చిన్నగా తల ఆడించింది కాని, ఆ చిన్నపిల్లకి ఈ సమాధానమే సరిపోయినట్లున్నది

చిన్న జాన్ కెన్నెడీతో శ్రీమతి కెన్నెడీ చెప్పిందీ ఒక చెడ్డవాడెవరో నాన్నని కాల్చాడు బాగా దెబ్బ తగిలింది. జాన్‌కి ఇంతకన్నా ఎక్కువ అర్థం చేసుకునే వయసు రాలేదు

కొన్ని నిముషాల తర్వాత రాబర్ట్ కెన్నెడీ వదినగారితో శవపేటికని తెరిచి అధ్యక్షుడిని ప్రదర్శించరని చెప్పాడు.

* * *

కొత్త అధ్యక్షుడు తన గమ్యస్థానం ఎన్నుకోవాలి అధ్యక్షుడి 'ఓవల్‌రూమ్' పనికిరాదు ఈ పరిస్థితులలో దానిని ఆక్రమిస్తే అపార్థాలు తీస్తారు. కోపాలు వస్తాయి. సాధారణంగా నిర్ణయాలకి దృఢంగా వచ్చే జాన్సన్ తటపటాయించాడు. చివరికి పడమటివయిపు వాటాని ఆక్రమించాడు.

'వయిట్‌హౌస్ డిటెయిల్' ముఖ్యఅధికారి జెర్రీ బెహ్న్ ఎప్పుడెవరు కనిపించినా 'ఏమిటి విశేషం?' అని అడిగేవాడు. ఇది ఒక చిన్న జోక్ అయిపోయింది అక్కడి ఆఫీసులో. ఆ రోజు జెర్రీ కనిపించాగానే ఇవిలిన్ లింకన్ గుచ్చి చూసి, 'జెర్రీ ఇవాళ విశేషం ఒకటి ఉంది' అన్నది కటువుగా.

అతను సమాధానం ఇవ్వకుండా తిరిగి వెళ్లిపోయాడు.

పడమటివాటానుంచి జాన్ ఎఫ్. కెన్నెడీ సామానులన్నిటినీ తీసివెయ్యాలని రాబర్ట్ కెన్నెడీ అభిప్రాయం. ఇవిలిన్ లింకన్‌కి ఇది తెలుసు. కాని, అమెకి అంత అవసరం తోసిపించలేదు. అంతేకాక; అతని సామానంతా అక్కడ ఉండగానే కొన్ని ఫోటోలు తియ్యమని అధ్యక్షుడి ఫొటోగ్రాఫర్ కాప్టెన్ సెసిల్ స్టాఫ్టన్‌తో చెప్పింది ఇంతలో జాన్సన్ హటాత్తుగా అక్కడికి వచ్చాడు. 'ఓవల్ ఆఫీసు లోకి రమ్మన్నాడు ఆమెని

కొత్త అధ్యక్షుడు ఒక సోఫా మీద కూర్చున్నాడు, ఇవిలిన్ అతనికి ఎదురుగా కూర్చుంది. 'నా అవసరం మీకులేదు గాని, మీ అవసరం నాకు ఉంది అయినా విదేశాల పరిస్థితుల మూలంగా' (విదేశాలలో ఆందోళన అధికం కారాదని అతని ఉద్దేశం) 'నాకు వ్యవధి కావాలి 9-30 కి నాగదిలోకి మా అమ్మాయిలని పంపించగలరా?' అని అడిగాడు.

'అలాగే మిస్టర్ ప్రెసిడెంట్,' అన్నది ఆమె నెమ్మదిగా. ఇంకొక గంటమాత్రమే ఉన్నదన్నమాట.

'బిల్ మోయర్స్‌ని కెన్ వోడాన్నెల్ ఆఫీసులోకి తీసుకురాగలరంటారా?' అని అడిగాడు జాన్సన్

ఆమె సందేహించింది కెన్నెడీ 'ఛీఫ్ ఆఫ్ స్టాఫ్'తో తన కొంతమాత్రం పలుకుబడి ఉన్నది? 'నాకు తెలీదు. మిస్టర్ ప్రెసిడెంట్,' అన్నది కొన్ని క్షణాల తర్వాత.

హడావుడిగా బయటికి వెళ్లిపోయింది. తన ఆఫీసు గదిలో ఎటార్నీ జనరల్ ఉన్నాడు. '9-30 కల్లా వెళ్లిపొమ్మన్నాడు తెలుసా?' అని వెక్కుతూ అడిగింది

కెన్నెడీ అదిరిపోయాడు. 'ఆ! అదెలాగు!' అన్నాడు.

హాల్లోకి వెళ్లి కొత్త అధ్యక్షుడిని కలిశాడు. హత్య జరిగిన తర్వాత వాళ్లిద్దరూ కలవటం ఇదే మొదటిసారి

'మీతో మాట్లాడాలి,' అన్నాడు. అధ్యక్షుడు.

'అలాగే,' అన్నాడు రాబర్ట్ కెన్నెడీ. అయితే, 'అధ్యక్షుడి ఆఫీసు'గదిలో మాట్లాడటం అతనికి ఇష్టంలేదు ఇద్దరూ ఒక చిన్న గదిలోకి వెళ్లారు. 'మీ అన్న కన్నా నాకే మీ అవసరం అధికం,' అన్నాడు జాన్సన్. ఇదే మాట మరికొందరు కొత్త

'ప్రభుత్వం' వారు రాబర్ట్ కెన్నెడీతో అన్నారు. ఆ సమయంలో ఈ విషయాన్ని గురించి మాట్లాడాలని కెన్నెడీకి లేదు. తన అన్నగారి సామాను తీసుకుపోయేదాకా ఆగగలరా, అని అడిగాడు

'తప్పకుండా!' అన్నాడు జాన్సన్. కాని, తనకి సలహా ఇచ్చే పెద్దలు కొందరు మాత్రం ఆలస్యం వద్దంటున్నారని చెప్పాడు

ఈ సంభాషణ తర్వాత జాన్సన్ నిర్ణయం దృఢం అయింది ఆతనివిరోధ మిత్రుల శ్రేయోభిలాషుల వత్తిడి ఉన్నమాట నిజమే 'ప్రజలకి నమ్మకం కుదురుతుంది,' అన్నాడు ఆతని మిలిటరీ సలహాదారు.

'పని సరిగ్గా చేస్తే నమ్మకం దానంతట కలుగుతుంది,' అన్నాడు జాన్సన్ 'ఇదంతా అవు! ఇప్పుడు మనం శ్రీమతి కెన్నెడీ, ఆమె పిల్లల సంగతి కనుక్కోవాలి. అదే మన కర్తవ్యం.'

ఇంతలో కెన్నెడీ సామాను జరపటం చురుకుగా సాగుతున్నది. ఇవిలిన్ లింకన్ డెస్కు వెనుక జాన్సన్ పటం ఒకటి తగిలించారు ఎటార్నీ జనరల్ పనులన్నీ నిక్ కాట్జెన్‌బాక్ చేస్తున్నాడు జస్టిస్ ఎర్ల్ వారెన్ కమిషన్ నెలకొల్పాలన్న సూచన ఇతనిదే ఎవరో, జాన్సన్ టెక్సాస్‌లోనే ఒక కమిషన్ ఏర్పరుస్తున్నారని చెప్పారు. ఇది విని కాట్జెన్‌బాక్ హడిలి పోయాడు అది పెద్ద పొరపాటు అవుతుందని నిర్మొహమాటంగా చెప్పేశాడు, జాన్సన్‌కి ఆప్తుడయిన అబ్‌ఫోర్టాస్ అనే అతనితో ఎఫ్. బి ఐ వారు తయారుచేసిన రిపోర్టు తయారు కాగానే జాన్సన్ దానిని విడుదల చెయ్యబోతున్నాడని ఎవరో ఆతనికి చెప్పారు. ఇదీ అనుచితం అన్నాడు కాట్జెన్‌బాక్. విడుదల నేరుగా గాక ఎటార్నీ జనరల్ లేక తన ద్వారా జరగాలన్నాడు.

* * *

జాక్వెలిన్ కెన్నెడీ వద్దకి కాథలిక్ ఫాదరీ జాన్ కావనా వెళ్లాడు. అతను ఆమె కుటుంబానికి ఆప్తుడు. కావనాని చూడగానే శ్రీమతి కెన్నెడీ కన్నీరు పెట్టుకుంది. కింద 'మాస్' జరుగుతోంది కన్‌ఫెషన్ గురించి అడిగాడు కావనా అది ఇప్పుడు బాగుండదనిపించింది శ్రీమతి కెన్నెడీకి ఆ మాట అతనితో చెప్పింది ఫాదర్ కావనా తికమక పడ్డాడు. ఆతని అవస్థ గ్రహించిన శ్రీమతి కెన్నెడీ కన్‌ఫెషన్‌కి అంగీకరించింది.

ఆప్త మరణం తెలిపే దుస్తులు వేసుకుని కారొలిన్, జాన్‌లని చెరొక చేతా నడిపించుకుంటూ కిందకి దిగి వెళ్లిపోయింది

తూర్పువయిపు స్వచ్ఛంగా ఉంది పడమటి వయిపు కిటకిలాడి పోతున్నది. వీటి రెండిటి మధ్య ఒక్క ఎల్ల అడ్డు ఉన్నట్లనిపించింది ఆ ఉదయం ఒక వయిపు చాలా చిన్న వయసులో అధ్యక్షుడయిన వ్యక్తి ఆత్మ సంచరిస్తున్నది; మరొక వయిపు ఎందరో తమ వృత్తిలో నిమగ్నులయి ఉన్నారు. కొందరు ఈ ఎల్లని దాటుతున్నారు. జాన్సన్ వారిలో ఒకరు. అందరికీ ఈ ఎల్ల ఉందని మాత్రం తెలుస్తున్నది ష్లెసింగర్, సోరెన్సన్, ఓడొన్నెల్, వారి నాయకుడు రాబర్ట్ కెన్నెడీ ఒక వయిపు; మెక్‌బండీ వంటివారు — ఏది ఎలా ఉన్నా పనిమాత్రం సాగిపోవాలనేవారు-- మరొక వయిపు.

ఏడిచి, ఏడిచి రాబర్ట్ కెన్నెడీ కళ్లు వాచాయి. వాటిని కప్పి ఉంచటానికి అతను నల్ల అద్దాల కళ్లజోడు వేసుకున్నాడు.

అధ్యక్షపదవిని ఆక్రమించేది ఒక వ్యక్తి. అతను పోగానే మరొకరు యాంత్రికంగా దానిని నింపలేరు అని కెన్నెడీ వర్గంలో ఎందరో అనుకున్నారు. ఎన్నో వాదవివాదాలు జరిగాయి, అప్పుడూ తర్వాతా కూడా

'నిజం చెప్పాలంటే, అందరూ నాలాగే, కెన్‌ఓడొన్నెల్ లాగే ప్రవర్తిస్తే ప్రభుత్వం స్తంభించి పోయేది' అని తర్వాత ఒకసారి ష్లెసింగర్ అన్నాడు. 'కాని, ఈ విషయాలతో భావావేశాలని అదుపులో ఉంచుకోవటం కష్టం. అంటే, బండిలాగ నిబ్బరంగా ఉన్నవారు రాతిగుండెల వారని కాదు.' అంటి గ్రాత్తి ఏడిచాడు.



శ్రీ లిండన్ జాన్సన్

ఓ'బ్రియన్ రష్యాతో గోధుమ అమ్మకం గురించి మాట్లాడటానికి వెళ్లాడు కెన్నెడీ బావ సార్జెంట్ శ్రీవర్ యదార్థవాది. నేరుగా జాన్సన్ ఆఫీసుకి వెళ్లి తను సేవ చెయ్యటానికి సిద్ధంగా ఉన్నానన్నాడు రెండు వర్గాల మధ్య రాజీ కుదురుద్దామని చూశాడు కాని ఆవేశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుసుకుని ప్రయత్నం విరమించాడు. కెన్నెడీ అనుచరుల విశ్వాసం ప్రశంసనీయమే కాని కొత్త అధ్యక్షుడితో సహకరించి పని నడపాలని అన్న యదార్థవాదుల ధోరణినే చరిత్ర మెచ్చుకుంటుంది. వారు తమ వ్యక్తిగతమయిన భావాలకన్నా దేశ శ్రేయస్సుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు

సామాన్య ప్రజలకి ఇదంతా ఏదీ తెలియదు 'టయిమ్' పత్రిక విలేఖరి హ్యూగ్ సిడీ వెంటనే జాన్సన్ బొమ్మ అట్టమీద వెయ్యవద్దన్నాడట పయివారు వినలేదు. జాన్సన్ వ్యక్తిత్వం అరోజుల్లో ఎందరికో ఎన్నో రకాల మనిషిగా కనిపించాడు. ఊసరవిల్లి అనిపించేట్టు ప్రవర్తించాడని కొందరనుకున్నారు.

'పౌరహక్కుల కోసం పోట్లాడుదామనుకుంటున్నాను. కెన్నెడీ పోట్లాడడని కాదు. నా అభిప్రాయమూ అదే! నేనూ రూస్‌వెల్ట్ రకం మితవాద డెమాక్రాట్‌నని గుర్తుంచుకోండి!' అన్నాడు జాన్సన్ జాన్ కెన్నెత్ గాల్‌బ్రెయిత్‌తో. గాల్‌బ్రెయిత్ సుప్రసిద్ధ మితవాది

కొందరితో అతి వినయంగా ప్రవర్తించాడు. కొందరితో తన విచారాన్ని వెళ్లబోసుకున్నాడు. బ్రిటిషు రాయబారి సర్ డేవిడ్ ఆర్మ్స్‌బీగోర్‌తో, 'నా కుటుంబంలో నేను ఉద్యోగంలో చేరాలా వద్దా అని వోటు తీసుకుంటే వద్దని మూడు పడతాయి — నాలుగు కూడా పడవచ్చు,' అన్నాడు గద్గదంగా.

ఇందరితో ఇన్ని విధాలుగా అతను ప్రవర్తించవలసి వచ్చిందంటే ఆ, ఆ వ్యక్తుల వయివిధ్యం అటువంటిది అని గ్రహించ

పెట్టు. కెన్నెడీ సేకరించిన జట్టు అటు వంటిది! ఇక వీరందరితో అన్ని రకాలుగా ప్రవర్తించిన జాన్సన్‌లలో ఎవరు నిజమయిన జాన్సన్? ఈ ప్రశ్నకి అతని జీవిత చరిత్ర రచయితలు మాత్రమే సమాధానం ఇవ్వగలరేమో.

అమాంతంగా అతను కొత్త 'బరువు'ని సంపాదించుకున్నాడు జాన్సన్ వివేకాన్ని సందేహించేవారు కూడా అతని ఓపికని సందేహించలేకపోయారు. జాన్. నెల్లీ కాన్నలీలకి టెలిఫోన్ చేశాడు. మెత్తగా మాట్లాడినా దృఢంగా ఉడిపోయిన నిక్ కాట్జెన్‌బాక్‌తో హత్య విచారణ సంఘం ఫెడరల్ ప్రభుత్వం ఆధ్వర్యంకిందనే ఉండాలా లేదా అన్న విషయమయి వాదించాడు. 'జాన్సన్ ముల్లుకర్ర' అనేది సుప్రసిద్ధం, దానితో ఎడ్గార్ జె-హూవర్‌ని పొడిచి ఏజంట్ల దండులు లవ్‌ఫీల్డ్‌కి వెళ్ళేట్లు చేశాడు. సోమవారం సెలవుదినం— సంతాప ప్రకటన కోసం— గా ప్రకటించాడ. సుప్రీం కోర్టు జడ్జి గోల్డ్‌బర్గ్‌ని కలిశాడు డీన్ రస్క్, మెక్‌జార్జిబండీ. మెక్నమారా, అయిసెన్‌హోవర్లతో ఫొటో తీయించుకున్నాడు. ('కొత్త అధ్యదుడుగా ఎల్ బి జె పనిలో మునిగిఉన్నప్పుడు తీసిన బొమ్మలు'గా అవి వెంటనే ప్రచురణ అయ్యాయి) చిన్న ఉద్యోగాలలో శ్రమకీ, ఫలితాలకీ నేరుగా సంబంధం ఉంటుంది. పెద్ద ఉద్యోగాలలో ఏ నిష్పత్తి ఉందనలేము ఈ సంగతి జాన్ ఎఫ్ కెన్నెడీకి బాగా తెలుసు అమెరికా అధ్యదుడు చమట వోడ్చి పని చెయ్యవచ్చు ఒక నిర్ణయం విషయమయి అతనికి అపఖ్యాతి రావచ్చు నిద్రపోతూ ఉండగా జరిగిన సంఘటనలవల్ల పెద్దకీర్తి రావచ్చు జాన్సన్ ఈ సంగతి అర్థం చేసుకొనలేదు

అధ్యక్షుని పురాణం

రాబర్ట్ కెన్నెడీని కలిసిన తర్వాత శాసన సభ నాయకులు కొందరు వచ్చి జాన్సన్ పట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

జాన్సన్‌కి ఇది ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. భార్యతోబాటు ఈ నాయకులని 'తూర్పుగది'లోకి తీసుకువెళ్ళాడు. దారిలో అయిసెన్‌హోవర్ కనిపించగా తనతో మాట్లాడటానికి ఇవతలగా రమ్మని ఆహ్వానించాడు. ఇరవయినిముషాలు అడిగాడు కాని రెండుగంటలు తీసుకున్నాడు అమెరికా 34వ ప్రెసిడెంటు అయిన అయిసెన్‌హోవర్‌కి కొత్త అధ్యకుడు కొంచెం బెరుకుగా ఉన్నట్లు అనిపించిందిట

'అతను నాకు చాలాకాలంగా తెలుసు ఎప్పుడూ బెరుకుగా ఉండేవాడు - ఇప్పుడూ అంతే ఇటూ అటూ తిరిగేవాడు, టెలిఫోన్ చేసేవాడు ఎవరిపేరునయినా నేను ఉచ్చరించగానే ఆ వ్యక్తికి టెలిఫోన్ చేసేవాడు నన్ను ఎన్నో విషయాలమీద సలహా అడిగాడు పన్నుల తగ్గింపు గురించి అడిగాడు. బడ్జెట్ విషమమయి ఏమిచేస్తాడో తెలియచెయ్యటం అవసరం అన్నాను విదేశ వ్యవహారాలని చర్చించాము ఏమి జరుగుతున్నదో తెలుసుకుని, విధానాలని అమలుపరచటం సవ్యంగా జరుగుతున్నదీ లేనిదీ చూడటమే లిండన్ జాన్సన్ ఉద్దేశం అని నాకు అనిపించింది. కొత్త పద్ధతులని నేటికీ అతను సూచించలేదు విదేశ వ్యవహారాలని గురించి అంతగా తెలిసినట్లు నాకు అనిపించలేదు ఆంతరంగిక వ్యవహారాలతో పోలిస్తే.'

మధ్యలో మెక్‌బండీ వచ్చి స్లెసింగర్ రాజీనామాని తీసుకువచ్చి డెస్కుమీద పెట్టాడు. జాన్సన్ ఉరిమి చూశాడు: 'వెనక్కి తీసేసుకోమని చెప్పండి!' అన్నాడు. 'ఇటువంటి ఉత్తరాలు నాకు అనవసరం. అందరితో ఈ సంగతి చెప్పండి!' అయిసెన్‌హోవర్ ఇది పొరపాటు అని జాన్సన్‌తో చెప్పాడుట. 'అన్నిటినీ తీసుకోవాలి మీకు తోచినట్లు మీరు చెయ్యాలి! స్థిరపడాలి! మీకు ఇష్టం వచ్చినవారిని ఉంచుకుని తక్కినవారిని పంపించివెయ్యాలి, ఈ మూడు, నాలుగు రోజుల్లో!' అన్నట్లు గుర్తు అని తర్వాత ఎప్పుడో ఒకసారి చెప్పాడు.

జాన్సన్ ఆలోచనగా అతని వంక చూశాడు అంత్యక్రియలు పూర్తి అయిన తర్వాత తనకి ఇష్టం వచ్చినట్లే చేశాడు. ఉందామనుకున్న వారిని కూడా చాకచక్యంతో పనులలో నుంచి తీసివేశాడు ప్రస్తుతానికి మాత్రం ఎవరి రాజీనామానీ పుచ్చుకోలేదు. రాజీనామా దేశద్రోహంతో సమానంగా పరిగణించినట్లు మాట్లాడాడు.

డీన్‌రస్క్ వచ్చి కొత్త అధ్యక్షుడు రాగానే పాతవారంతా రాజీనామాలు ఇవ్వటం సంప్రదాయం అన్నాడు జాన్సన్ అంగీకరించలేద వరవడి విషయం ఏమిటని అడిగాడు రస్క్ అప్పటికీ జాన్సన్ ఒప్పుకోలేదు.

కొత్త అధ్యక్షుడు, అతని సతీమణి, కెన్నెడీ మెమోరియల్ సర్వీస్'కి వెళ్ళారు. అప్పటికి హత్య జరిగి 24గంటలు అయింది. మధ్యాహ్నం వేళ స్లెసింగర్ తన అప్తులకి భోజనం ఏర్పాటు చేశాడు అక్కడ 1964 ఎన్నికలని చర్చించాడు బాబ్ కెన్నెడీని అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నుంచోపెట్టవచ్చునన్నాడు గాల్‌బ్రెయిత్ ఈ ఊహాగానం యదార్థానికి చాలా దూరంగా ఉందన్నాడు...

కొంతసేపటి తర్వాత జాన్సన్‌కి ఎదురయ్యాడు. 'నీ కోసమే చూస్తున్నాను,' అంటూ అధ్యక్షుడు అతన్ని తనతో తీసుకువెళ్ళాడు రెండు శాసనసభల సమావేశానికి ఒక ఉపన్యాసం రాసిపెట్టమని అడిగాడు. గాల్‌బ్రెయిత్ ఈ కోరిక విని ఉబ్బిపోయి ఉండవచ్చు కాని అటువంటి కోరికలనే ఎందరితోనో చెప్పాడు జాన్సన్. చదువు, సామర్థ్యం ఉన్న వారందరినీ ఈ విధంగా దగ్గిరికి తీశాడు కొత్త అధ్యక్షుడు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఆర్. కె, కొత్తగూడెం

ఒక యువతి 'నిన్ను ప్రేమించాను. నిన్నే పెళ్లి చేసుకుంటాను' అని ఉత్తరాలు రాస్తోంది. నన్నేం చెయ్యమంటారు ?

చేయడానికేముంది? అమ్మాయి పెద్దలతో మాట్లాడి కట్నం విషయం తేల్చుకోండి. ఈ రోజుల్లో ప్రేమవివాహాలు కూడా కట్నంమీదే జరుగుతున్నాయట

ఎ. జె. ఆర్. వాల్తేరు

'కట్నాలు — నిర్మూలన' మీద సునిశిత మైన అభిప్రాయాలున్న యువతీ యువకులు వివాహ వ్యవస్థను తల్లితండ్రుల చేతులనుండి తామే తీసుకొని పురోగమిస్తే మంచిదని నా అభిప్రాయం. ఇదెంతవరకు ఆచరణ యోగ్యం ?

1 సునిశితమైన అభిప్రాయాలున్న యువతీ యువకులు తక్కువ. వారి అభిప్రాయాలకి నిలకడ లేదు. అవసరాలకి అనుకూలంగా వాటి విలువ మారుతూ ఉంటుంది 2 వివాహ వ్యవస్థ చాలా మటుకు ఆర్థిక స్వాతంత్ర్యం మీద ఆధారపడి ఉంటుంది. సంపాదనా పరులు కాని యువకులకి ఆదర్శాలు అందనిమానిపళ్ళు

డి. ప. బి, విజయనగరం

పేర్లు పొడి అక్షరాలు వేబాగులేదు స్తే ఎందుకిలా మార్చారు ?

ఏంచేయమంటారు? ఇటువంటి శీర్షికలు చదువరుల నిజాయితీపై ఆధారపడి ఉంటాయి. ఉత్తరాలు వ్రాసి, పిరికితనంతో వ్రాయలేదని దబాయిస్తారు కొందరు. ఉత్తరాలలో పేరులకి, ఊరులకి ఉత్తగాలు వ్రాసి ఉత్సాహవంతుల ఉత్సాహాన్ని మొగ్గలోనే తుంచేస్తారుమరి కొందరు. ఇలాంటి వారి బారినుండి రక్షింపబడాలంటే పొడి అక్షరాలే గతి.

వి. కె, హైదరాబాదు

లావువాళ్లకి పొట్టబిడ వుంటే ?

వేసుకోవడమే! నవరం పెట్టుకోవడం పాటి జేబులు!!

ఎం. బి, హైదరాబాదు

మేం పదిమంది యువ రచయితలం ఉన్నాం. 'యువతార' 'యువమిత్రి' అనే లిఖిత పత్రికలు నడుపుతున్నాం మా పత్రికలకి విమర్శకులుకూడా వున్నారు కథలలోని లోటుపాట్లు తెలియజేస్తూ ఉంటారు .

లిఖితపత్రికలు యువకుల ఉత్సాహానికి ప్రతిబింబాలు. భావి రచయితలకు తొలిమెట్లు. విష్ యు గుడ్ లక్ ఫ్రెండ్స్!

డి. వి. ఆర్, బాబానగర్

మానవులకు అసలు కోరికలే లేకపోతే ?

దేవుడయి కూర్చుంటాడు.!

ఎం. ఆర్, విజయవాడ—2

నేను ఏ పుస్తకం చదివినా సరే ఆ కథ నాకిదివరలో పరిచయం ఉన్నట్టు కనిపిస్తుంది. ఏ సంఘటన జరిగినా, అంతే చదవకుండానే ముందు కథ అంతా చెప్పకలను. ఇది నా 'ఓవర్ కాన్ఫిడెన్సు' అని కొందరూ, గర్వం అని కొందరూ అంటున్నారు

ఓవర్ కాన్ఫిడెన్సు కాదు, గర్వంకాదు అలవాటు మనసినిమాల్లోని హీరోలమాటలు చేష్టలూ అందరూ ఊహించేయడంలేదూ. మీరొక అడుగు ముందున్నారు అంతే

పి. కె. ఆర్, ఒంగోలు

కొన్ని విషయములు పాఠకులకు మీ ద్వారా తెలుపుచుండినచో నా హృదయావేదన, భారం కొంత తరిగి, సంతృప్తి పెరుగుతున్నట్టు కనబడుతుంది, కారణమేమి?

చెప్పే బాధ్యత, దానివల్ల వచ్చే ఫలితాలు . . ఒప్పించుకోవడం వల్ల కాబోలు —మీకా మనసు తేలిక అవుతుంది!.

పి. ఎన్. ఆర్. యు, కొత్తపల్లి

పురాణాలలో చూసినా, నేటి మన సినిమాలలో చూసినా పతివ్రతలే ఎక్కువ కష్టాలు, అవమానాలు పొందుతున్నారు. ఎందువల్లనంటారు ?

పడ్డవాళ్లకే పేట్లు ఎక్కువలని ఎక్కడా వినలేదా తమ్ముడూ, పురాణాలలో దైవాదిసతులూ, నేటి సినిమాలలో ప్రొడ్యూసర్లూ— ఒకదృష్టితోనే పతివ్రతలను కష్టపెడుతున్నారు— మీ సానుభూతి సంపాదించడమే వారి ధ్యేయం.

ఎస్ పి. ఆర్. పి, కాకినాడ—3.

నే చదువుకునే రోజులలో గుర్తింపుకై తీసుకొన్న పుట్టుమచ్చలు సమిసిపోయాయి.

వార్తలలో వనిత

'నాకు సంతోషంగానే ఉంది,' అన్నాడు పెళ్లికూతురు తండ్రి సన్నగా నవ్వుతూ, విలేఖరులు తన కుమార్తె వివాహం గురించి అడగగా. ఆయన అమెరికా సంయుక్త రాష్ట్రాలకి సెక్రెటరీ ఆఫ్ స్టేట్. ఆయన ఇంట్లో పెళ్లి అయితే సాధారణంగా కూడా వార్తలలో విశేషమే అవుతుంది. కాని, ఇది విశేషాలలో విశేషం ఎందుచేతనంటే, వధువు, 18 సంవత్సరాల మార్గరెట్ ఎలిజబెత్ రస్క్ తెల్ల జాతికి చెందినది. వరుడు 22 సంవత్సరాల యువకుడు గయ్‌గిబ్బన్ స్మిత్, నీగ్రోజాతికి చెందినవాడు. అంతేకాక, శ్రీ రస్క్ రాష్ట్రం జార్జియాలో నల్లజాతి వారిపట్ల 'విచక్షణా భావం' అధికం.

వివాహం ఇంచుమించు రహస్యంగా జరిగింది. మొత్తం ఏభయి మంది మాత్రమే హాజరుఅయ్యారు సాంప్రదాయాల ప్రకారం విలేఖరులు వరుడిని వధువుని ముద్దుపెట్టుకోమని అడిగారు. 'ఏం ఎందుకు పెట్టుకోరాదు ?' అని ఆ పనికి ఉపక్రమించాడు అతను. క్షణ మాత్రమే అయినా అతని సందేహం బాగా పాతుకుపోయిన సాంఘికాచారాల పరిస్థితిని వెల్లడిస్తుంది

ఈ వర సంకరం రాజకీయంగా శ్రీ జాన్సన్‌కి ఇబ్బందులు తీసుకురావచ్చునని శ్రీ రస్క్ రాజీనామా ఇవ్వనున్నారుట. శ్రీ రస్క్ దగ్గర బంధువు అయిన శ్రీ జాన్ ఫాయిసీ, వధూవరులకి 'కావలసినన్ని సమస్యలు' ఏర్పడుతాయి అన్నారు.

—ఆనంద్

కొత్తవి వచ్చాయి. ఏం చేయను?

అందుకే ఏ ఒక్కటీ కాకుండా కనీసం మూడు తీసుకుంటారు. అన్నీ నచ్చి పోయాయా?

డి. పి. ఎల్. కె, కొడాలి

కథ కవరులో పెట్టి అంటించాక ఎన్ని పైసాల స్టాంపులు అంటించాలి? ఇది హాస్యం క్రింద జమకట్టకండి.

నేను హాస్యంఎందుకు చేస్తాను సోదరీ, బరువును పట్టి దానికి తగినన్ని స్టాంపులు అంటించాలన్న సంగతికూడా తెలియకుండానే కథవ్రాసి కవరులో పెట్టి అంటించాలనే సంగతి తెలిసినందుకు సంతోషిస్తాను.— పోస్టాఫీసుకి కవరు పట్టుకెళ్ళి బరువు తూచమను (నిన్నుకాదుసుమీ, కవరుని) ఎన్ని స్టాంపులు అంటించాలో వారే చెప్తారు.

పి. ఎం. ఆర్, హైదరాబాదు

మానవునికి ధనాశ చాలా ఉంది. ఎంత ఉన్నా ఇంకా ఉండాలనిపించడం సహజమే. ఈ ధనాశ ఎప్పుడేనా తీరుతుందా?

ఎలా తీరుతుంది? ఎంత ఉన్నా ఇంకా ఉండాలన్న కోర్కె సహజమే అంటున్నారుగా?

డి. హెచ్. కె. కె, ఉరకొండ

మనిషికి మనిషికి మధ్యగల అన్యోన్యత అనుబంధం ఎలాంటివి?

మనిషికి మనిషికి మధ్య ఉండతగిన లాంటివిసోదరీ!

వి. ఎన్. ఆర్. ఆర్, మహబూబ్‌నగర్

ఈ కాలంలో కూడా దూరమైన ఆత్మీయత కోసం ప్రాకులాడి దాని కోసం ఒకరిని అమితంగా ప్రేమించడం గౌరవించడం తప్పా? అలాంటి ప్రేమ ఆదరించి స్వీకరించే సంస్కారం ఈ కాలంలో మనుష్యులకి ఉండదా?

మీరు ఏకాలంలో వారేమిటి ఈకాలంవారికి ఉండదా అని అడుగుతున్నారు? లోకం దృష్టిలో అసహజం అయిన ప్రేమ, ఆత్మీయత అన్నది హాస్యాస్పదంగా కనబడక తప్పదు! 'లోకంతో నాకు సంబంధంలేదు'అని మీ ఆత్మీయతావాదం పెంచుకోండి. ఎవరు వద్దన్నారు? అంతేగాని లోకంమీద అధికారం చేయగల హక్కు ఎవరికీ లేదు దాని నోరుమూయించలేమూ లేదు!

వై. ఏ, గుంతకల్లు

స్త్రీ హృదయం గలగల పారే సెలయేరు లాంటిదని నుడివిన పెద్దలే నాతి హృదయం రాతి వంటిదని చెప్పుదురు ఎందుకు?

కుసుమ పేశలమూ వజ్రకఠినమూ అయిన స్త్రీ హృదయం జాలితో నిండినప్పుడు గలగలపారే సెలయేరే. కక్ష సాధించేటప్పుడు మాటుకు కఠినమైన శిలే.

శ్రీమతి పరిమళా సోమేశ్వర్

[illegible] చేసుకోండి!

కలలు కనటం యువతరం సహజ లక్షణం. అందునా వివాహత్పూర్వం దాదాపు వారు కలల్లోనే జీవిస్తారనటంలో అతిశయోక్తి లేదు. కాని యీ విషయంలో యువకులకీ, యువతులకూ చాలా తేడా ఉంది. యువకుల కోరికల్లో స్వార్థం, శాక్యం కనపడినా కొంతలో కొంత వాస్తవికత ఉంటుంది. కాని ఆడపిల్లల ఆలోచనలు మాత్రం (వివాహాన్ని గురించి) ఎప్పుడూ ఆకాశంలోనే ఎగిరిపోతుంటయ్. ముఖ్యంగా చదువుకున్న స్త్రీలకోరికల్లో అసహజత్వం మరీ కన్పిస్తూంటుంది. ఒక్కొక్కప్పుడు వీళ్ల ఆలోచనలు ఎంత తీవ్రంగా, దూరంగా పోతాయంటే చివరికి పెళ్లయి, జీవితంలో స్థిరపడిపోయినాక కూడా వీళ్లు తమ కోరికలను చంపుకోలేరు. పైగా భగ్నమైన తమ కలలను తలచుకుని తాము సుఖపడక పోవటమే కాక ఎదుటివాళ్లను సుఖపెట్టలేక చివరికి ఇంటిని నరకం చేసుకుంటారు.

ఉదాహరణకు వో బి. ఏ. ప్యాసయిన అమ్మాయే ఉంటుందనుకోండి. కాస్త యీ డిగ్రీకి తోడు కనుముక్కుతీరు బాగా ఉందంటే యిక యీమె భూమ్మీద నిలవదనే చెప్పాలి. సాధారణంగా ప్రతి స్త్రీకీ తానెంతో అందగత్తెనన్న అభిప్రాయం గాఢంగా ఉంటుంది. చదువున్న స్త్రీలలో తమ అందాన్ని గూర్చిన కాంషస్‌నెస్ ఓపాలెక్కువే ఉంటుంది. దానికి తగ్గట్టు నిజంగానే ఆమె అందంగా ఉన్నట్లయితే యిక ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం చెప్ప నలవికాదు. ఇక రాబోయే వరుడిని గురించి ఆమె ఆలోచన లెలా ఉంటాయో తెలుసా? అతనో పెద్ద గెజిటెడ్ఆఫీసరయి ఉండాలి. పట్టి హోదాయేకాక కాస్తో కూస్తో వెనక ఆస్తిపాస్తులైనా ఉండాలి. ఈడూజోడూ తగ్గట్టుగా తనలానే అందంగా ఉండాలి. తనని భూమ్మీద కాలు పెట్టనీయకుండా దాస దాసీజనం యింట్లో ఉండాలి. అత్త, మామలూ ఆడబడచులు వీరెవరూ తమతో ఉండకూడదు. వాళ్లు అసలే లేకపోతే మరీ మంచిది. వీటన్నిటికీ తోడు అతను కట్నం దమ్మిడీ తీసుకోకుండా తనంతట తనే వచ్చి ఏరికోరి, తనని పెళ్లాడాలి— ఎట్సెటరా, ఎట్సెటరా:

నిజజీవితంలో యివన్నీ ఒక్కరికే సమకూడాలంటే సాధ్యం కాదని మనకందరికీ తెలిసిన విషయమే. కాని ఈ అమ్మాయిలు మాత్రం యీ సంగతిని గురించి ఆలోచించనే ఆలోచించరు. పైగా తామలా కోరుకోవటం తమ జన్మహక్కని భావిస్తూంటారు.

అందుకనే తమ కోరికలతో పొంతనలేని జీవిత భాగస్వామి లభించేసరికి వివాహజీవితం తమ పాలిట శనిలా దాపురించినట్లు, తమ సుందర స్వప్నాలన్నీ కరిగిపోయినట్లు భావించి రొమాంటిక్‌గా దుఃఖిస్తూంటారు. దీనంతటికీ ముఖ్యకారణం స్త్రీలలో- ముఖ్యంగా చదువుకున్న అమ్మాయిల్లో 'ఎడ్జస్ట్' అయే గుణం లేకపోవటమే.

పెళ్ళయిన తరువాతవైనా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తారా అంటే అదీ లేదు. వివాహపూర్వం భార్యావిధేయుడైన అన్నయ్య తన అచ్చటా ముచ్చటా చూడనే లేదని ఆరోపించిన అమ్మాయే తన భర్త అతని చెల్లెలికొక మంచిచీర కొనిపెడితే చూసి సహించలేదు. దీనికి అసూయతప్ప మరోకారణం కనిపించదు. ఈ అసూయకు చదువుతో సంబంధం లేదు. ఎంతో పెద్ద చదువులు చదివిన స్త్రీలు కూడా యిలాటి విషయాల్లో చాలా అల్పంగా ప్రవర్తిస్తూంటారు.

డాక్టర్ సలహా

రెండవ ఆపరేషనా?

ఒక బిడ్డకి ఒక గజ్జ దగ్గిర హెర్నియా ఉందనుకోండి. డాక్టరు రెండువయిపులా ఆపరేషన్ చేస్తానంటాడు అంగీకరించాలా వద్దా? అంగీకరించటమే మంచిది. రెండవ వయిపు సరిగ్గానే ఉన్నా సరే.

సాధారణంగా ఒకవయిపు హెర్నియా వస్తే రెండవయిపుకి కూడా తర్వాత వచ్చే అవకాశం ఉంటుంది. ముందే జాగ్రత్తపడటం మంచిది.

మూడేళ్ల లోపు వయసు కల కొందరు బిడ్డలని పరీక్షించగా రెండువయిపులా హెర్నియా ఉన్న వారి శాతం 74 అనీ, మూడేళ్లు — ఆరేళ్ల మధ్య ఉన్న వారిలో రెండువయిపులా హెర్నియా కల శిశువుల శాతం 62అనీ, 6—9 మధ్య వయస్సులలో ఈ శాతం 46 అనీ తేలింది.

అవతలి వైపు శస్త్రచికిత్స వల్ల అదనపు నష్టం ఏమీలేదు. నయం కావటానికి కావలసిన కాలం ఒకటే!



(కాపీరయిటు)

సంగీతంవల్ల చెవుడు!

పిల్లలకి, పెద్దవారికీ ఏర్పడే మానసిక అస్వస్థతలను నివారించడానికి ప్రస్తుతం సంగీతం సహాయకారిగా ఉంది. వ్యక్తి మనస్సులో అణిగి ఉండే ఉద్రేకంవల్ల ఏర్పడే చికాకుల నుంచి దూరం కావడానికి సంగీతం ఉపయోగపడుతుందని అంటున్నారు. తద్వారా ఆ వ్యక్తి నిత్య జీవితంలో మామూలుగా తన విధులను నిర్వర్తించుకు పోతాడు.

సంగీతం మెదడుకి మేత లాంటిదని కూడా అంటారు. ఆ మాటకొస్తే వృక్ష సంతతికి కూడా మంచిని చేకూరుస్తుంది సంగీతం అంటారు శాస్త్రజ్ఞులు.

అసలు, ఈ చికిత్స వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమంటే ఇతరుల యందూ, తమ ఉద్యోగం మీదా ద్వేషాన్ని పెంపొందించుకున్నవారు, ఆత్మవిశ్వాసం తక్కువ కలవాళ్లు, తామేదో తప్పు చేసినట్లు భయపడే భావాన్ని కలిగిఉన్నవారు బిగ్గరగా పాడటం, ఏదైనా వాయిద్యాన్ని గట్టిగా వాయించడం ద్వారా ఆయా పరిస్థితులను మరచిపోవడానికి తేలికగా మార్గాన్ని వెతుక్కుంటారు.

ఉద్రేకంవల్ల కలతచెందిన పిల్లలు ఈ సంగీత పాఠాలవల్ల ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ సంగీత చికిత్సలో బాలురు మహా చాంచల్యం కలవారైనా, మందబుద్ధులనిపించుకున్నా తరచు అతి చక్కని లయబద్ధమైన అంగ విన్యాసాన్ని ప్రదర్శిస్తారు. ఆరోగ్యంగా, దేశానికి ఉపయోగపడే పౌరులుగా పిల్లలు రూపొందటానికి వారి జీవితంలో ఒకభాగంగా సంగీతం ఉండాలని స్పష్టమైంది.

* * *

సాధారణంగా యిలాంటి ఉపయోగాలు ఉన్న సంగీతమే చెవులకు హాని కలిగిస్తుందన్న మరో అంశాన్నికూడా మనం గమనించాలి రాక్—ఎన్—రోల్ నాట్యంలో వినిపించే ధ్వని చెవులు బద్దలయ్యేలా ఉంటుంది సాధారణంగా మామూలుగా మానవుని చెవి వినగలిగే చిన్న శబ్ద తరంగానికంటె 95 నుంచి 105 రెట్లు అధికంగా ఉండే ఆ ధ్వని ఒక జెట్ విమానం యింజన్ మోతతో సమానం ఇలాంటి శబ్దం చెవికి హాని కలిగిస్తుంది, చెవుడు రావడానికి దారితీస్తుంది. 'నిత్యం ఈ శబ్దానికి చెవియొగ్గటం దీర్ఘకాలిక, అంతకంతకు అధికం అయ్యే, లోపలి చెవి పాడవడానికి దారితీస్తుంది' అంటారు చెవికి సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న చాలా మందిని పరీక్షించిన ఒక డాక్టర్. అందులో అధిక భాగం నిత్యం రాక్—ఎన్—రోల్ నృత్యానికి అలవాటుపడినందునే అన్నారాయన.

* * *

స్వల్పంగా చెవి వినపడక పోవటంతో మీ బిడ్డ బాధపడుతూండవచ్చు. అది మీకు తెలీకపోవచ్చు స్కూళ్ళకు వెళ్లే పిల్లలలో దాదాపు పది శాతం కొద్దో గొప్పో చెవి వినిపించక పోవటంతో బాధపడుతూంటారు.

ఆడియోలజిస్ట్లు పిల్లలకోసం శబ్దాన్ని విన గల శక్తిని పరీక్షించే ఆటని ఒకదాన్ని రూపొందించారు. పిల్లలకి ఇయర్—ఫోన్, టేప్ రికార్డర్‌ని తగిలిస్తారు. టేప్ రికార్డర్ పిల్లలకి పరిచయమైన 12 బొమ్మల్ని గురించి ప్రశ్నిస్తుంది ఈ ప్రశ్నించడం వివిధ గతులలో ఉన్న శబ్దాల రూపంలో, మాటల రూపంలో ఉంటుంది. శబ్దాన్ని ఉత్పత్తి చేసే విమానం, ట్రక్కు, చేతి గడియారం మొదలగు బొమ్మలు కూడా అక్కడ ఉంటాయి. తక్కువ స్థాయిలో ఉన్న శబ్దతరంగాలని కొన్నిటిని వినలేకపోవడం అన్నది చెవుడు వస్తుందనడానికి సూచన. సింహగర్జన — తక్కువ స్థాయిలో, పక్షికూత — ఎక్కువ స్థాయిలో ఉండేట్లు అమర్చటం ఈ పరీక్షలో ఒకభాగంగా ఉంటుంది.

—ప్రదీప్‌కుమార్ (ఇన్‌ఫా)

వీటన్నిటికీ తోడు విద్యాధికులైన స్త్రీలు చాలామంది భర్తని గౌరవించటం పోయి పైగా విరసనగాకూడా చూస్తుంటారు. తాముకూడా చదువుకున్నవాళ్లమే కనుక భర్త అడుగులకు మడుగు లొత్తవలసిన ఖర్మ తమకేం పట్టలేదన్న అభిప్రాయంతో ప్రవర్తిస్తుంటారు. ఎంత సేపూ భర్త తన వ్యక్తిత్వాన్ని గుర్తించాలన్న పోషేతప్ప భర్తకూడా తనలానే ఒక వ్యక్తనీ ఆయననీ గౌరవించవలసిన బాధ్యత తనకుందనీ ఆలోచించరు. ఈ విషయం పూర్తిగా కాకపోయినా కనీసం 50% స్త్రీలలోనైనా నిజం.

'వివాహం' అనగానే యిచ్చి పుచ్చుకోవటాలు రెండూ ఉంటయ్. ఈ యిచ్చిపుచ్చుకోవటాల్లో గౌరవం, ప్రేమ, సేవ ఏదైనా కావచ్చు. సాధారణంగా కొందరు విద్యాధికు

మీ భర్తలనర్థంచేసుకోండి

లైన పురుషులు, సున్నితమైన మనసు కలవారు భార్యకి (అందునా చదువుకున్న భార్యకి) అధికమైన ప్రాధాన్యతనిచ్చి కంటికి రెప్పలా చూసుకుంటూ ఉంటారు కాని వారిలోని యీ మంచితనాన్ని ఆసరాగా తీసుకుని చదువుకున్న స్త్రీలు చివరికి భర్తలను కించబరచటానికి కూడా వెనుదీయరు. పైగా భర్త తనను ప్రేమించటం గౌరవించటం అతని కర్తవ్యమని వీరిభావం అంతేకాని తాము కూడా భార్యలాగా ఒక పురుషుడిని గౌరవించాలన్న విషయాన్ని ఆలోచించరు. మరికొందరు ఆడవాళ్లకు భర్త తమ కొంగు పట్టుకుని ఎల్లవేళలా తిరుగుతూంటే యిష్టం. ఒక రకంగా అది భర్త మీద వారికిగల గాఢానురాగాన్ని వ్యక్తం చేస్తున్నా శ్రుతి మించితే చూసేవాళ్లకు ఎబ్బెట్టుగా కనపడుతుంది పురుషుడి పరిధులు స్త్రీల వాటికన్నా విశాలమైనవి. ఎంత చదువుకున్నా స్త్రీ గృహంలోనే శాంతి భద్రతలను పొందగలిగినట్లు, ఎంత భార్యా విధేయుడైనా, పురుషుడు బయట ప్రపంచంలోకి వెళ్లినప్పుడే అతని వ్యక్తిత్వం రాణించగలదు. ఈ విషయాన్ని స్త్రీలు మర్చిపోకూడదు. స్త్రీ అనగానే మానసికోద్రేకాలకు (emotions) ఆలవాలమని పేరు. అనుభవాలకన్న ఎక్కువగా ఊహలు వారిని కదిలించి వేస్తయ్. కనీసం వివాహ విషయంలోనైనా అర్థంపర్థం లేని సెంటిమెంట్సుని వదులుకుని ప్రాక్టికల్‌గా ఆలోచించగలిగినప్పుడే ఆమె, ఆమె చుట్టూ ఉన్న వ్యక్తులుకూడా సుఖపడగలరు.



హాయిని గొల్పుతూ రక్షణ యిచ్చే హెక్సక్లోరోఫిన్ కూడిన బ్లూ సీల్ టాల్క్ వాడి చూడండి!

మన దేశము ఉష్ణాధిక్యత గలది కనుక, చెమటకు సంబంధించిన సమస్య అతి కఠినమైనది. చెమట పట్టడం చర్మముపైన సూక్ష్మజీవులు కలిగించే దుర్గంధమునకు దారి తీస్తుంది □ బ్లూ సీల్ టాల్క్ జల్లుకొంటే అది చర్మాన్ని సూక్ష్మ జీవులనుంచీ, చెడ్డ వాసనల నుంచీ కాపాడుతుంది...దీనికి కారణం బ్లూ సీల్ టాల్క్ హెక్సక్లోరోఫీన్‌తో కూడి వుండడం. హెక్సక్లోరోఫీన్ ప్రపంచమంతటా అంగీకరింపబడిన శరీర దుర్గంధ నివారిణి □ బ్లూ సీల్ టాల్క్ రోజంతా చక్కని కొలోన్‌వలె మీకు హాయిని గొలుపుతూ మీ చర్మానికి మృదుత్వం, రక్షణ యిచ్చి కాపాడుతుంది!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

P-5531

ఘోషనుంచి సింహళం

అని మహానాముడు సింహళాన్ని పాలిస్తున్న రోజులు అతని దేశానికి కొత్తగా ఒక భిక్షువు వచ్చాడు. విహారం నుంచి విహారం వెళ్లి తనని శిష్యుడుగా స్వీకరించమని అక్కడి పెద్దవారందరినీ అడిగాడు. ఒక్కరూ అతని కోరికని మన్నించలేదు. సింహళ భాషరాదు; బౌద్ధవాఙ్మయం బాగా చదువుకోలేదు; కాని, ప్రపంచ ఖ్యాతి పొందిన సింహళ బౌద్ధవాఙ్మయాన్ని క్షుణ్ణంగా చదువుకుని వాటిని పాలీ భాషలోకి అనువాదం చెయ్యాలని, ఈ భిక్షువు ఉద్దేశంట! అందుకోసమే భారతదేశం నుంచి సింహళద్వీపం వచ్చాడుట! అతని పేరు బుద్ధ ఘోషుడు. ఎందరి వద్దనో తిరస్కారాన్ని ఎదుర్కొన్న బుద్ధఘోషుడు సంఘపతి అనే పండితుడిని కలుసుకుని అతన్ని ఒప్పించ గలిగాడు. సంఘపతి బుద్ధఘోషుడిమీద దయతలచి అతన్ని తన శిష్యుడుగా స్వీకరించాడు.

ఘోష ఒక చిన్న గ్రామం. గయకి దగ్గిరలోనే ఉండేది. ఘోషలో కేశి అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన భార్య పేరు కేశిమ్. కేశి అక్కడి రాజుగారయిన సంగముని కులగురువు. బుద్ధఘోషుడు శాస్త్రోక్తంగా చదువు పూర్తిచేసుకుని దేశం తిరగటం మొదలుపెట్టాడు. ఎందరో పండితులని కలుసుకున్నాడు. వారితో ఎన్నో విషయాలని గురించి వాదించాడు. ఒకనాడు రేవటుడనే బౌద్ధసన్యాసిని కలిశాడు. ఇతని ప్రభావానికి లోనయి బౌద్ధమతం పుచ్చుకున్నాడు. రెండు సంవత్సరాలలోనే బౌద్ధమత సిద్ధాంతాలమీద వ్యాఖ్యానాలు రాశాడు. బుద్ధఘోషుడి గురువుగారు వాటిని చదివి శిష్యుడి తెలివికి సంతోషించాడు. ఇంకా జ్ఞానం సంపాదించుకోవాలంటే సింహళ ద్వీపానికి వెళ్లమని సలహా ఇచ్చాడు. అక్కడి సింహళభాషలో ఉన్న గ్రంథాలని చదువుకోమన్నాడు. వాటిని పాలీలోకి అనువదిస్తే భారతదేశంలోని వారెందరికో మేలు చేసినవాడి వవుతా వన్నాడు.

బుద్ధఘోషుని బుద్ధికౌశల్యం చూసి సంఘపతి కూడా ఆశ్చర్యపోయాడు బుద్ధఘోషుడు అతి శీఘ్రంగా సింహళ భాషనే కాక కొన్ని సూక్ష్మ సిద్ధాంతాలనికూడా తేలికగా అవగాహన చేసుకున్నాడు సంఘపతి శిష్యుడికి పండిత పరీక్షఒకటి పెట్టాడు. రెండు శ్లోకాలు ఇచ్చి వాటికి వ్యాఖ్య చెప్పమన్నారు. అతని వ్యాఖ్య చూసి ఎంతో ఆశ్చర్యపోయారు, అతని పాండిత్యాన్ని ప్రశంసించారు. సింహళ భాషలోనుంచి అనువాదాలు చెయ్యటానికి అన్నివిధాలా అర్హుడి వన్నారు.

విచిత్రమేమిటంటే బుద్ధఘోషుడి పయువ్యాఖ్య—'విశుద్ధి మార్గ'—అతను రాసిన తక్కిన గ్రంథాలన్నిటికంటే ప్రసిద్ధి చెందినది! కొన్ని సంవత్సరాలు సింహళంలోనే ఉండి బుద్ధఘోషుడు సింహళభాషలో ఉన్న బౌద్ధ గ్రంథాలన్నీ పాలీలోకి మార్చాడు. తర్వాత అనువాదాలతో స్వదేశానికి తిరిగి వచ్చేశాడు మిగతా జీవితం బోధివృక్ష పూజలో గడిపాడు.

—ఎన్.



చిన్నారి ఊహలు (ఫొటో: బ్రహ్మదేవ్)

ముగ్గురు మూర్ఖులు * మహేష్



బ్రహ్మదేవుని శాపం

'మరొక విషయాన్ని కూడా మనం యిప్పుడే పకడ్బందీగా రాయడం మంచి దన్నాడు చంచ్రలావు.

'ప్రతి విషయంలోను నాకు యేదో ఒక సందేహం వస్తూనే ఉంటుంది. ఆ 'మరొక విషయం' యేమిటి? అని ప్రశ్నించాడు చిదంబరం.

'ఏం లేదు. మన రచనలకు యేదో ఒక్క కారణం వలన మంచి పేరు వచ్చినట్లయితే అప్పుడు కొంతమంది పండితులు తమ ప్రత్యేకతను చూపించడం కోసం మన రచనలకు అంతరార్థం వేరే ఉందనీ, వేదాంతార్థం ఉందనీ, లేకపోతే వీనిలో విమానాలు తయారుచేసే విధానం ఉందనీ వాదిస్తుంటారు. మన రచనలకు అటువంటి ప్రమాదం యేర్పడకుండా, మన రచనలకు మామూలు అర్థం కాకుండా మరే అర్థం లేదని ముందుగానే రాయాలి. లేకపోతే యిప్పుడు వేమన పద్యాలు మొదలైన వాటికి వచ్చిన పరిస్థితే మన రచనలకు మున్ముందు పడుతుంది' అంటూ చంచ్రలావు చెప్పడం ప్రారంభించాడు.

'ఉదాహరణకు వేమన రచించిన
చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు యింతింత కాదయా
విశ్వదాభిరామ వినురవేమ.

అనే పద్యాన్ని తీసికొందాం. దీనికి వేరే తాత్పర్యం అవసరం లేకుండానే అందరికీ దీని అర్థం బోధపడుతుంది. అయినా [illegible] వేరే వేదాంతార్థం ఉందని కొంతమంది యిలాగ చెబుతారు.

'ఒక శిష్యుడు గురువు వద్దకు వెళ్ళి యిలాగ అన్నాడట. ఓ గురువర్యా! చెప్పు (చెప్పుము)లోని రాయి (తనలో ఉన్న [illegible]త్వాన్ని) చెవిలోని (చెవిలో చెప్పుము) జోరిగ (నేను బెదరిపోను) అని శిష్యుడు అడగ్గా గురువు శిష్యుడికి వేదాంతాన్ని బోధించేడట. తరువాత శిష్యుడు అన్నాడట కంటి (చూసేను) లోని నలుసు (తనలో ఉన్న అజ్ఞానాన్ని) కాలిముల్లు (తనలో ఉన్న దుర్గుణాలు అప్పుడు కాలిపోయేయి) యింటి లోని పోరు (తనలో జరిగే సంఘర్షణ) ఇంతింత కాదయా (చాలా పెద్దది)'

'ఇటువంటి అర్థాన్ని చెప్పదలుచుకొంటే యే పద్యానికైనా యే శ్లోకానికైనా మరొక అర్థాన్ని సృష్టించవచ్చు'నంటూ మూడో మణి చెప్పడం ప్రారంభించాడు.

శ్లో॥ ఉపమా కాళిదాసస్య
భారవే రర్థగౌరవం
దండినః పదలాలిత్యం
మాఘేసంతి త్రయోగుణాః

కాళిదాసు రచనలో ఉపమాలంకారం, భారవి రచనలో అర్థగౌరవం, దండి కవి రచనలో పదలాలిత్యం బాగా ఉంటాయి కాని మాఘుని రచనలో యీ మూడు కూడా ఉంటాయి. అని అసలు అర్థం. దీనికి మరొక అర్థాన్ని యిలాగ చెప్ప వచ్చును.

ఉప్మా కథ

భోజరాజుకు కవిత్వం అన్నా, ఉప్మా ఉన్నా చాలా యిష్టం. అందుచేత భోజరాజు వేటకు వెళ్ళేటప్పుడు కూడా కవుల్ని వెంటబెట్టుకొని వెళ్ళేవాడు. ఉదయం తొమ్మిది గంటలకు భోజనం చేసి యిప్పటి వాళ్ళు ఆఫీసుకు వెడుతున్నట్లుగానే భోజరాజు అడవిలో మకాం చేసి, ఉదయం తొమ్మిదిగంటలకు భోజనం చేసి, వేటకు వెళ్ళి, సాయంత్రం నాలుగ్గంటలకు తిరిగి వచ్చేవాడు. కవులు మాత్రం మకాంలోనే ఉండిపోయేవారు. వారికి మరొక పని యేదీ లేక పోవడం వలన, వేరే వంటవాళ్ళు ఉన్నప్పటికీ, తామే భోజరాజు నిమిత్తం ఉప్మా తయారుచేసి ఉంచేవారు. మొదటి రోజున

ముగ్గురు మూర్ఖులు

కాళిదాసు ఉప్మా తయారు చేశాడు. భోజ రాజు వేట నుండి తిరిగిరాగానే ఆ ఉప్మా తిని

'ఉపమా కాళిదాసస్య'

అంటే కాళిదాసుని ఉప్మాయే ఉప్మా అన్నాడు. రెండవనాడు భోజరాజు భారవి తయారు చేసిన ఉప్మా తిని

'భారవేరర్థ గౌరవం'

భారవి తయారు చేసిన ఉప్మాలో 'అర్థ గౌరవం' అనగా సగం సరిగ్గా ఉడక లేదు. అన్నాడు. మూడవనాడు భోజరాజు దండి కవి తయారు చేసిన ఉప్మా తిని

దండినః పదలాలిత్య'

దండికవి తయారుచేసిన ఉప్మాలో 'పద లాలిత్యం' నాలుగవ వంతు మాత్రమే మెత్తగా ఉడికిందన్నాడు నాలుగవ నాడు భోజరాజు మాఘుడు తయారు చేసిన ఉప్మా తిని

మాఘేసంతి త్రయోగుణాః'

మాఘుడు తయారు చేసిన ఉప్మాలో 'మూడు గుణాలు' అనగా కొంతభాగం పూర్తిగా ఉడికింది; కొంతభాగం సగం ఉడికింది, కొంతభాగం నాలుగవ వంతు మాత్రమే ఉడికిందన్నాడు.

'నీకు కొంతపేరు వచ్చిన తరువాత నువ్వు వద్దన్నాకూడా నీకు యేవో భుజ కీర్తులు గండపెండేరాలు వగైరా తగిలించకుండా వదిలిపెట్టరు విమర్శకులు. కొన్నాళ్ల క్రిందట ఒక ప్రసిద్ధ చిత్రకారుడు గాడిద తోకకు రంగులో ముంచిన కుంచెకట్టి తోకకు దగ్గరగా కేన్వాసు బిగించిన చిత్రం ఉంచాడు. ఆ గాడిదతోక అటూ యిటూ ఆడించినప్పుడు ఆ కేన్వాసుమీద కొన్ని గీతలు పడ్డాయి. దానికి సూర్యోదయం అనో సూర్యాస్తమయం అనో పేరుపెట్టి ఆ చిత్రకారుడు దాన్ని ప్రదర్శించాడు. విమర్శకులందరూ దాన్ని చూసి 'ఆహా! యేమి భావశబలత? యేమి సౌందర్యం? వెలుగునీడల రచనలో చిత్రకారుడు చూపిన ప్రతిభ అద్వితీయం అంటూ పొగడడం ప్రారంభించారు.' అన్నాడు చిదంబరం.

'అంతేకాదు. కొంతపేరు వచ్చినతరువాత ఆధునిక శిల్పకారుడు చేయవలసిందల్లా ఒక రెండెడ్లబండి కట్టుకొని ఒక కొండ వద్దకు వెళ్లి అక్కడ వికృతంగా ఉన్న రాళ్ల కొన్నింటిని బండిమీదవేసి తీసికొని రావడమే. తరువాత వాటికి పేర్లుంచి ప్రదర్శించడం. ఒకరాయి సన్నగా పొడవుగా ఉంటదనుకోండాం. దానికి 'బీహారు క్షామం' అని పేరు పెట్టవచ్చును. అలాగే మరొక రాయి గుమ్మడిపండులాగ లావుగా పొట్టిగా ఉందనుకో, దానికి 'బ్లాక్ మార్కెటీర్' అని పేరుపెట్టు. తరువాత కొన్నాళ్లకు బీహారులో క్షామంపోయి బెంగాల్లో కరువు వచ్చిందంటే దానికి 'బెంగాల్ కరువు' అని పేరు పెట్టు. అలాగే మాజీ మంత్రులమీద అవినీతి కేసులు విచారణ జరుగుతుంటే 'బ్లాక్ మార్కెటీర్' శిల్పానికి 'మాజీమంత్రి' అని పేరుపెట్టు. పేరు యెవరికీ అర్థకాకుండా ఉంటే దానికి తప్పకుండా యేదో ఒక బహుమతికూడా వస్తుంది. ఇంతకీ ఆధునిక చిత్రకళకు బ్రహ్మదేవుని వరం యిలాగ ఉంటే యెవరేం చేయగలరు' అన్నాడు చూడామణి.

ఏమావరం? అని చంద్రావు, చిదంబరం ఒకేసారి ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

బ్రహ్మదేవుని వరం

బ్రహ్మదేవుడు మొదట దేవలోకాన్ని దేవతల్ని సృష్టించాడు. తరువాత దేవలోకం కంటే అందంగా ఉండేటట్లుగా భూలోకాన్ని సృష్టిద్దామనుకొన్నాడు. అప్పుడు బ్రహ్మ ఒక పటంమీద భూమిని చిత్రించాడు. ఆ భూమి యెక్కడా యెత్తు పల్లాలు లేకుండా సమానంగా ఉంది. తోటలు అడవులు అన్నీ తీర్చి దిద్దినట్లుగా ఉన్నాయి, నదులన్నీ సమాంతర రేఖల్లాగే ప్రవహిస్తున్నాయి. ఇలాగ యెంతో అందంగా పటంలో ఉన్న భూమిని చూసి బ్రహ్మదేవుడు సంతోషించి, యీ పటంలోఉన్నట్లుగానే భూమి సృష్టింప బడాలని సంకల్పించి తపస్సుకు పూనుకొన్నాడు.

అప్పుడు కొంతమంది దేవతలు బ్రహ్మదేవుని దర్శనానికి వచ్చేరు. బ్రహ్మదేవుడు తపస్సుకు వెళ్లడంవలన ఆయన తిరిగి వచ్చేవరకు ఆ దేవతలు అక్కడనే ఉండిపోయేరు. వాళ్లు అక్కడ అటూ యిటూ తిరుగుతూ, బ్రహ్మదేవుడు రచించిన భూమి పటాన్ని చూసి తమలో తాము యిలాగ అనుకొన్నారు. 'ఈ భూమి

దేవలోకంకంటే అందంగా ఉంది. భూమి యిలాగే సృష్టింపబడినట్లయితే దేవలోకం యొక్క ఆధిక్యత యేమీ ఉండదు. అందుచేత యెలాగైనా యీ భూమియొక్క అందాన్ని చెడగొట్టాలి.'

ఇలాగ అనుకొని దేవతలు అక్కడ ఉన్న కుంచెలు తీసికొని భూమి యెత్తుపల్లాలుగా ఉండేటట్లుగాను, నదులు వంకర టింకర్లుగా ప్రవహించేటట్లుగాను అడవులు భయంకరంగా ఉండేటట్లుగాను, ఆ పటం మీద అడ్డదిడ్డంగా, వికారంగా ఉండే గీతలు గీసివేశారు. అప్పటికి బ్రహ్మదేవుని తపస్సు పూర్తికావడం వలన భూమి ఆ పటంలో ఉన్నట్లుగా వంకర టింకరలతో సృష్టించబడింది

వెంటనే బ్రహ్మదేవుడు భూలోకాన్ని చూసి చాలావిచారించి ఆ దేవతల్ని యిలాగ శపించాడు.

'ద్రోహులారా! మీరందరూ యే భూలోకపు సౌందర్యాన్ని చెడగొట్టేరో, ఆ భూలోకంలోనే మీరు మానవులుగా జన్మింతురు గాక! వంకరటింకరలుగా ఉండే గీతలు గీయడం తప్ప మరేమీ మీకు చేతగాక పోవుగాక!'

అప్పుడు ఆ దేవతలందరూ భయపడి బ్రహ్మదేవుని పాదాలమీదపడి యిలాగ ప్రార్థించారు. 'పితామహా! మీరు శపించినట్లుగా మేము భూలోకంలో మానవులుగానే జన్మిస్తాం, కాని మాకు వంకర టింకరలుగా ఉండేగీతలు గీయడంతప్ప మరేదీ చేతకాక పోయినట్లయితే మేము యెలాగ జీవించగలం? అందుచేత దాన్ని మార్చవలసినదిగా కోరుతున్నాం.'

బ్రహ్మదేవుడు అప్పుడు దేవతలను కనికరించి యిలాగ వరం యిచ్చేడు 'దేవతలారా నా శాపాన్ని మార్చడానికి అవకాశంలేదు. అయినా మీరుగీసే వంకరటింకర గీతలే కలియుగంలో ఆధునిక చిత్రకళగా గుర్తింపబడుతుంది. అప్పుడు మీరే కళాకారులుగా గౌరవింప బడుదురుగాక!'

ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని చంద్రలావు లేవగానే మిగిలిన యిద్దరూ కూడా అతన్ని అనుసరించారు. ●

జరిగిన కథ

శంకరం మాస్టారి ప్రభావంవల్ల వేణు ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. అతని అక్కయ్య జ్యోతికి ఆనందరావుతో వివాహమవుతుంది. ప్రాణస్నేహితులు అయిన జ్యోతి, రమణలు చాలకాలానికి కలుసుకుంటారు. రమణ భర్త వెంకట్రావు పార్టీ రాజకీయాలతో విరోధివర్గం అయిన కుటుంబాల వాళ్లవి. సెలవుల నెపంమీద వేణు సుశీలను చూడ్డానికి జ్యోతి యింటికి వెళ్తుంటాడు. వేణు సుశీలను వివాహం చేసుకుంటానని వాగ్దానం చేస్తాడు. కాలేజీలో వేణుకు లతతో పరిచయమవుతుంది. జ్యోతి సుశీలను గురించి ఉత్తరం రాసి వేణుకు కర్తవ్యాన్ని జ్ఞాపకం చేస్తుంది. పార్టీ రాజకీయాలకు ఆనందరావు బలై పోతాడు.

సీరియల్

తేజోవతి

24

'మా తల్లికి మంచి నెక్లెను చేయించాలి. పెళ్లి బ్రహ్మాండంగా చెయ్యాలి. అసలు మీదా అప్పటికి మర్చిపోకుండా పిలవవలసినవాళ్ల పేర్లు ఒక లిస్టు వ్రాసి అట్టే పెట్టుకుంటే అప్పుడు మర్చిపోకుండా వుంటాం.' ఇలా ప్లాను వేసుకుంటోంది కమలమ్మగారు, వంటయింట్లో కూచుని బియ్యం బాగుచేసుకుంటూ.

సుశీలను తీసుకువచ్చాక ఆవిడకు సగం పని తప్పింది. ఇంట్లో పిల్లల పనులు పై పనులు అన్నీ సుశీలే చూసుకుంటోంది. అన్నిటికంటె యింట్లో ఎక్కడి వస్తువులు అక్కడ పెట్టినట్టు వుంటున్నాయి. మిగతా పిల్లలు కూడా కిక్కురుమనకుండా చదువుకుంటున్నారు అక్క భయానికి. వచ్చిన పది రోజులకల్లా యింటినంతా ఒక పద్ధతిలోకి పట్టుకువచ్చింది సుశీల. పిల్లల పెంపకంలోనే వుంటుంది కాబోలు వాళ్లు బాగుపడడంగానీ, చెడిపోవటంగానీ, అనుకుంటుందేది కమలమ్మగారు, సుశీలను చూసినప్పుడల్లా. తన కడుపున పుట్టిన బిడ్డే చెల్లెలు పెంచితే రత్నంలా తయారైంది. ఏదీ—పాటా, చదువూ, సంగీతం కానీ తను పెంచిన పిల్లలు! అసలు సుబ్బుల్ని కూడా తనే చెడగొట్టిందేమో అనిపిస్తోంది ఆవిడకు అప్పుడప్పుడూ.

'మా కాబోయే అల్లుడు పెద్ద చదువు చదువుతున్నాడు. మా తల్లి అదృష్టవంతురాలు' అంటూ యిహాపరికి అందరికీ చెప్పేసి వచ్చిందావిడ.

'అమ్మాయి! సుశీలా! తలుపు తియి...' తండ్రి పిలుపు విని వెళ్లి తలుపు తీసింది సుశీల.

లోపలికి వస్తూనే తలపట్టుకుని కుర్చీలో వాలిపోయిన తండ్రిని చూసి, 'ఏం నాన్నా అలావున్నారు?' అని అడిగింది.

'ఏం లేదమ్మా. మీ అమ్మను పిలువు.' అన్నారేగానీ ఆయన కృంగిపోయి మరీ నీరసంగా కన్పించారు.

సుశీల, తండ్రివచ్చిన సంగతి తల్లితో చెప్పి, 'పాపం ఎండలో వచ్చినట్టున్నారు బాగా బెట్టు తగిలింది' అనుకుంటూ తండ్రికి కాఫీపెట్టే ప్రయత్నంలో మునిగిపోయింది.

కమలమ్మగారు వస్తూనే, 'ఆ వచ్చారా? ఆ గాజులూ గొలుసూ యిచ్చేవద్దాం పదండి. ఇప్పుడివ్వకపోతే మళ్లీ వాళ్లు సమయానికి అందివ్వరు' అన్నది.

వరదరాజులుగారు అతిహీనస్వరంతో, 'ముందీవుత్తరం చూడు' అన్నారు. ఆయన ముఖంలో జీవంలేదు. మాటలు బావిలోనుండి వచ్చినంత మెల్లిగావున్నాయి.

'ఎవరు రాశారు? ఏదీ చదవండి' అందావిడ.

'శ్రీ వరదరాజులుగారికి

నాకూ సుశీలకు పరిచయమున్నమాట వాస్తవమే. వివాహం చేసుకుంటానని ప్రమాణంచేసిందీ నిజమే. కానీ—సుశీల మీ అమ్మాయనే సంగతి తెలిసుంటే, మాట్లాడ్డంకాదు కనీసం మా అక్కాళ్లింటి గడపకూడా తొక్కనిచ్చేవాడిని కాను. నేను రాక్షసిని! దొంగను! కనుక మీ అమ్మాయికి మీరు వేరే సంబంధం చూసుకోండి. నన్ను ఒప్పించాలని ప్రయత్నించి లాభంలేదు. కనీసం మీ దగ్గర నుండి వుత్తరం వచ్చినా నేను చదవను. చించి పారేస్తాను. కాబట్టి అటువంటి ప్రయత్నం చెయ్యకండి.

ఇట్లు

వేణుగోపాల్'

కమలమ్మగారు తెరిచిన నోరు తెరిచినట్లే కొయ్యబొమ్మలా అలాగే నిలబడింది. ఆవిడ చిన్నప్పుడు, వాళింటి ఎదురుగా ఓ ఆఫీసరు గారుండేవారు. వాళ్ళలా హాయిగా వుండాలని, పిల్లల్ని వాళ్లు పెంచినట్టు అపురూపంగా పెంచాలని, ఆవిడ కట్టినట్టు పట్టుచీరలు కట్టుకుని, ఆవిడలా అధికారం చెలాయించాలనీ, డాబూ దర్పమూ దర్జా అవీ వుండాలనీ కోరుకునేది. 'నీ కేలాంటి మొగుడుకావాలే?' అని తమాషాకు వాళ్ళ అమ్మమ్మ అడిగితే తడుముకోకుండా చెప్పేది 'ఆఫీసరు కావాలని.' తొలినాటి రేయి బి.ఏ. చదువుతున్న భర్తను, 'మీరూ ఆఫీసరుద్యోగం చెయ్యండీ' అని అడిగింది గోముగా.

అటువంటి ఆశలన్నీ అడుగంటినయి.

కనీసం తన చిట్టితల్లి అయినా సుఖపడుతుందని ఆశించిందావిడ. ఇక్కడా ఇలా తన ఆశలు కూలి పోతయ్యని ఆవిడ అనుకోలేదు. కనుకొలుకుల్లో నీళ్లు నిలిచాయి. ఆ మాతృహృదయం ఆవేదనను భరించలేక పోయింది.

'పసిపిల్లలు వాళ్ళు ఏం పాపం చేశారని వాళ్ళ జీవితాలిలానాశనం చేస్తున్నాడు ఆ దేముడు?' అంది తల్లడిల్లి పోతున్న ఆ తల్లి. హృదయ క్షోభ కరిగి కన్నీళ్ల రూపంలో చెక్కిళ్ల మీదుగా ప్రవహించింది.

'వాళ్లు చేసిన పాపంకాదు అది మనం చేసిన పాపమే! మన బిడ్డలకు తగులుతోంది!' అన్నారు ఇన్నాళ్ళకు భార్య మొఖంమీద కుండ బద్దలుకొట్టినట్టు నిజం చెప్పారు, భరించలేని ఆవేదనతో

'మనం చేసుకున్న...పాపమా?...' మనసులో గొణిగినట్లే పెదవులు కదులుతున్నాయి...

ఇంతలో సుశీల వచ్చింది తండ్రికి కాఫీ తీసుకుని. తల్లితండ్రులిద్దరి కళ్లల్లో నీళ్లు చూసి ఏమీ అర్థంకాక 'అక్కడి నుండి వుత్తరం వచ్చిందా నాన్నా?' అని అడిగింది.

అంత విశ్వాసంతోవున్న ఆ అమాయకురాలికి ఏంచెప్పాలో తోచలేదు వరదరాజులు గారికి...'లేదమ్మా...'అన్నారు.

చిట్టితల్లి, అదృష్టవంతురాలు! రాళ్ల నెక్లెసు, గాజులూ గొలుసూ అన్నీ గిర్రున తిరిగాయి కమలమ్మగారి కళ్లముందు.. ఇంటి నుండి పారిపోయిన సుబ్బులు, జీవితం కూలిపోయిన సుశీల యిద్దరూ రెండు కళ్లల్లో కన్పిస్తున్నారు ఆవిడకు...ఆవిడ ఆ అఘాతాన్ని భరించలేకపోయింది...'

'ఏమిటమ్మా అలా చూస్తున్నావ్ పిచ్చిదానిలా?...' సుశీల గాభరా పడింది

'మేం చేసిన పాపం మీ రెండు కనుభవించాలి వద్దు... మీకొద్దు... మీరు సుఖంగా వుండండి... ఏమండీ.. గాజులూ గొలుసూ యిచ్చెద్దాం పదండి...క్రొత్త మోడల్‌గా చెయ్యమనాలి. హాఁ...హాఁ..'

నిరామయంగా తనలోతాను నవ్వుకుంటూ గొణుక్కుంటూ నిలబడింది కమలమ్మ గారు ...

'ఏమిటే పిచ్చిదానిలా ఆ నవ్వు? ... ఆ చూపులు?...వెళ్లి పనిచేసుకో ఫో..'

వరద రాజులుగారు భార్యమీద పేరుకుపోయిన కోపమంతా కలిపి కసిరారు...

కానీ ఆ కసుర్లూ, విసుర్లూ ఏదీ పట్టించుకునే మానసిక స్థితిలో లేదావిడ...

అలాగే సుశీలను చూస్తూ పిచ్చిగా నవ్వుతోందావిడ 'గాజులూ ... గొలుసూ...' అని గొణుక్కుంటూ ...

* * *

'ఏయ్! సుబ్బులూ! ఇక్కడుంటున్నావా? విజయవాడలోని ఒక హోటల్లో కాఫీ త్రాగడానికి వచ్చిన గోపీ, కాఫీ సర్వ్‌చెయ్యడానికి వచ్చిన సుబ్బుల్ని గుర్తుపట్టి పలుకరించాడు.

'గోపీ!...నువ్వా?!...' నాలుగు దిక్కులా భయంభయంగా చూసి గోపీ మొఖంలోకి చూచాడు విక్క మొహంతో...

మురికి బనీను.. పైకి కట్టిన లుంగీగుడ్డా, ఆ అవతారం చూస్తే జాలేస్తున్నది గోపీకి. ... బయటకి రాగానే,

'దయచేసి నన్ను పోలీసులకు - పట్టించకు గోపీ ... ఆ గడియారం అమ్మేశాను. నా దగ్గర లేదు. కావాలంటే, నా జీతం డబ్బులు దాచి. అలాంటి 'వాచి' ఎప్పుడోప్పుడు కొనిస్తాను...' అంటూ మళ్లీ చేతులు పట్టుకున్నాడు సుబ్బులు...

'అది కాదోయ్ .... ఇంట్లో చెప్పకుండా పారిపోయి...'

'ష్!...నీకు దణ్ణం పెడతాను గోపీ... ఇక్కడ పెద్దగా మాట్లాడకు. కావాలంటే బయటకు వెళ్లి మాట్లాడుకుందాం...' అంటూ గోపీ చేతులు పట్టుకు బ్రతిమాలాడు సుబ్బులు...

'సరే బయటకురా...'

ఇద్దరూ యివతలకు వచ్చారు సుబ్బులు



'ఓరిసీ!...అందుకా!...చావు బతుకుల్లో వున్న తండ్రిని వదిలిపెట్టి పారిపోయి వచ్చావ్!...అట్లా అంటే నువ్వు తెచ్చిస్తావని మా నాన్నగారు బెదిరించారు గానీ, నిజంగా రిపోర్టు యిచ్చారనుకున్నావా!!— భలేవాడివి!...పద పద.. ఇంటికి పద. వాచి పోతే కొనుక్కుంటాం కానీ మనుషులు పోతే తెచ్చుకుంటామా?...'

'అయితే మా నాన్న ఆరోగ్యం బాగు లేదా?' ఆదుర్దాగా అడిగాడు సుబ్బులు.

'ఆయనకు ముఖం చూపించలేకనే వచ్చేశాను గోపీ ... ప్రతి దానికీ వెనకేసుకువచ్చి మా అమ్మే నన్ను చెడగొట్టింది...పాపం!... ఆయన మొత్తుకుంటూనే వుండేవారు!...'

'మీ నాన్న ఏదో కాస్త తిరుగుతుండేవారు ఆ మధ్య ... మళ్లీ నెలరోజులనుంచీ లేవటంలేదుట .. మీ చెల్లెలు వచ్చివుంది యింట్లోనే...మీ అమ్మకు మతి స్థిమితం

షహా రాః సంధ్యా ప్రవర్తతే..

లేదట. అన్ని అవస్థలు మీా చెల్లెలే పడుతోందని అన్నారు...'

'నా మూలానే యింటికి యీా అవస్థలు వచ్చాయి గోపీ... నా దిగులుతోనే నాన్న జబ్బు పడుంటాడు ... నా దిగులుతోనే అమ్మకు మతి చలించి వుంటుంది. నేనే తులసివనంలో గంజాయి మొక్కలా పుట్టాను గోపీ...'

సుబ్బులు కళ్ళల్లోనుండి రెండు అశ్రుకణాలు రాలి పడినయి.

'మొత్తానికి నువ్వు చాలా మారావు సుబ్బులూ!...'

'ఇన్నాళ్ల యీా జీవితంలో తిన్న ఢక్కా ముక్కీలన్నీ ఆ మాత్రం మార్చవా గోపీ?..' అని జవాబిచ్చాడు సౌమ్యంగా...

'కబుర్ల తర్వాత...ముందు మీ ప్రొప్రయిటరుతో చెప్పి బయలుదేరు...'

'ఎందుకులే గోపీ...ఇలాగేవుండనీ నన్ను... ఇక్కడ యీా మాత్రం వుద్యోగమైనా దొరికింది...అక్కడ ఎరిగుండీ ఎవరిస్తారు నాకుద్యోగం? ఇక యింట్లోపడి తింటుండాల్సిందేగా?...

'ఒకసారి తెలిసీ తెలియని వయసులో ఏదో చేస్తే యిక దొంగని ముద్రవేసి వదిలెయ్యడమేనా ఏమిటి?...పద...ఎవ్వరూ యివ్వకపోతే మా నాన్నగారితో చెప్పి ఆయన దగ్గర గుమాస్తాగానైనా వేయిస్తాను...' అంటూ గోపీ పట్టుబట్టాడు ... అసలు నీకు యీా విజయవాడ జీవితం మంచి పాఠం నేర్పింది ... ఇంకెప్పుడూ నువు తప్పుదోవ పట్టవులే పద...' అంటూ బయలుదేర దీశాడు గోపీ...

* * *

ప్లాటుఫారం హడావుడిగా వుంది.. పట్టపగలులా చేస్తున్న దీపాలకాంతిలో జనం హడావుడిగా రైలెక్కుతున్నారు ఆ కంపార్టుమెంటులో ఖాళీలేదని, మరొకటి, అది కాదనీ యిదీ, యిలా తిరుగుతూ నేవున్నారు, విజయవాడ ప్లాటుఫారంమీద ప్రయాణీకులు.

'మద్రాసునుండి హౌరా పోవు ఎక్స్‌ప్రెస్ నాల్గవనెంబరు ప్లాటుఫారంనుండి కదులుటకు సిద్ధముగా నున్నది' అన్న ప్రకటన ప్లాటుఫారం అంతా మారుమ్రోగింది. ఆ ప్రకటన ప్రయాణీకులను హడావుడి పెట్టేసింది. రైలు కూతవేసింది...గార్డు [illegible]

'రండి...వరదరాజులుగారూ! ఈ పెట్టెలో ఎక్కుదాం.'.

రొప్పుకుంటూ రొజుకుంటూ, గుంటూరునుండి అప్పుడే వచ్చిన బండి దిగి పరుగెత్తుకుంటూ వచ్చిన శంకరంగారు, చేతిసంచిలోపల పడేసి బండెక్కారు...కదిలిన బండిని ఎక్కలేకపోయిన వరదరాజులుగార్ని చెయ్యి పట్టుకు లోపలకు గుంజుకున్నారు.

'హమ్మయ్య! ...అందదనుకున్న బండి అందింది...' అమితంగా ఆయాసపడుతున్న వరదరాజులుగారు వగరుస్తున్నారు.

'శంకరంగారూ! రండి—ఇక్కడ కూర్చుందురు గానీ...'.

శంకరంగారిని ఎరిగున్న వ్యక్తి ఆయన్ని పిల్చాడు...శంకరంగారు...

'వరదరాజులుగారూ!... మీారు వెళ్ళి కూచోండి...నేను నిలబడతాను.

'ఫర్వాలేదు ... మీారిక్కడికివచ్చి కూర్చోండి...!' బెర్తుమీద హోల్డాలు పరిచి ఆ జాగా అంతా తనదే అన్నట్లుగా పడుకుని వున్న ఓ సిల్కు లాల్చీగారు లేచి, హోల్డాలు చుట్టేసి చోటిచ్చారు...వయసు దరిదాపు యాభై సంవత్సరాలున్న ఆయనకు ధన్యవాదాలు అర్పించి కూర్చున్నారు శంకరంగారు.

'ఎందాకా ప్రయాణం శంకరంగారూ?'

'వైజాగ్...మీారెంతదాకా?'

'రాజమండ్రి...బస్సుకి వచ్చుంటే మీకీ హడావుడిలేకపోను...'

అవునన్నట్లుగా తలూపారు శంకరంగారు.

'ఇదేమిటి వరదరాజులుగారూ, మీారూ కలిసివెళుతున్నారు?' అని అడుగుదామనిపించిందిగానీ, ఆయన వుండగా అడగడం బాగుండదనిపించి వూరుకున్నాడు...

నిజానికి శంకరంగారూ, వరదరాజులుగారూ కలిసి ప్రయాణం చెయ్యడమనేది అందరకూ విడ్డూరంగానే తోచవచ్చు. కానీ ఈ మధ్య జరిగిన విశేషాలు తెలిసిన వాళ్ళెవ్వరూ ఆశ్చర్యపడరు.

వేణు వ్రాసిన వుత్తరం చూశాక కమలమ్మగారికి మతి స్థిమితం తప్పడం జరిగింది. అప్పటికే వెన్ను విరిగినట్లు కృంగిపోయిన వరదరాజులుగారు యీా అశనిపాతంతో పూర్తిగా కృంగిపొయ్యారు. ఆ మధ్య జబ్బు చేసినప్పటినుంచీ, ఎక్కువగా ట్యూషన్లు చెప్పడం మానేశారాయన. అప్పటినుంచీ ఆ

పూర్వాసంధ్యా ప్రవర్తతే...

జబ్బు చేసినప్పటినుండీ ఆయన పూర్తిగా కోలుకోలేదాయన... ఈ బాధలతో ఆయన మళ్ళీ మంచం పట్టారు. కమలమ్మగారికి ఎన్ని చికిత్సలు చేయించినా లాభం లేక పోయిందిగానీ, వరదరాజులుగారు ఓ నెల రోజులకు మనుషుల్లో పడ్డారు. సుబ్బులు కూడా యిల్లు చేరి, నెలకో వందరూపాయలు సంపాదిస్తున్నాడు కాబట్టి ఎలాగో నెట్టుకొస్తున్నారు.

'నాన్నా!...ఆయన వుత్తరం వ్రాశారా?' అని అడుగుతున్న సుశీలకు ఏం జవాబు చెప్పాలో తెలియక కాస్త ఓపిక రాగానే జ్యోతి దగ్గరకు వెళ్ళారాయన... 'ఇదివరలో వేణు తనదగ్గర చదువుకున్న విషయం అన్నీ చెప్పి అతడు వ్రాసిన వుత్తరం కూడా చూపించారు... 'మీరైనా గట్టిగా నచ్చ చెబుతూ వుత్తరం వ్రాయమ్మా' అని బ్రతిమాలుకున్నారు...వేణు మొండి పట్టుదల ఎరిగిన జ్యోతి, 'లాభంలేదండి...నేను వ్రాసినందున ప్రయోజనంలేదు. వాడి మార్పు గురించి ఒక్క శంకరం మేష్టారే...ఆయన చేత చెప్పించిచూడండి'అని సలహా ఇచ్చింది.

తన అగర్భ శత్రువులాంటివాడ్ని తను వెళ్ళి బ్రతిమాలుకోడమా? ఆయన యిష్ట పడలేదు...కానీ కళ్ళముందు తిరుగుతున్న సుశీల జీవితం తల్చుకోగానే ఆయన గుండె నీరయిపోయింది...మంచంలోవున్న దుర్గమ్మగారు ఒకరోజు సుశీలను దగ్గరకు పిలిచి ఆ పిల్ల మనసు తెలుసుకోగలిగింది.. ఆవిడ చనిపోయేముందు, 'సుశీల కిష్టంలేని పెళ్ళి చెయ్యమని' అక్కా బావలదగ్గర చేతిలో చెయ్యి వేయించుకుని. మాటతీసుకుని మరీ కళ్ళు మూసింది! ... అంటే పెళ్ళిగిళ్ళీ ఏమీలేకుండా, ఎండిన మోడులా యిలాగే వుండిపోతుందన్నమాట తన కూతురు !...

సరే! శంకరం ఏమన్నా అననీ, ఎంతన్నా అవమానపర్చనీ, కూతురు కోసం కాళ్ళు పట్టుకోక తప్పదు...అనుకొని శంకరంగారింటికి వెళ్ళారు వరదరాజులుగారు. శంకరంగారికి యీయన యిలా రావడం ఎందుకో అర్థంగాక తెల్లబోయి చూస్తూనే, మర్యాదగా లోపలికి ఆహ్వానించారు...

వరదరాజులుగారు జరిగిందంతా చెప్పి 'శంకరం! నేను నీకు ఎన్నో అపకారాలు తలపెట్టినమాట నిజమే ... కానీ నాకోసం కాదు...నా బిడ్డకోసం...దాని ముఖం చూసి నాకీ సాయం చెయ్యాలి...'అంటూ 'యివి చేతులు కావు కాళ్ళనుకో' అంటూ బ్రతిమిలాడారు.

మొదట శంకరంగారు వేణు యిలా చేశాడంటే నమ్మలేకపొయ్యారు...వేణు వ్రాసిన వుత్తరం చూపించి, యింటికి తీసుకువెళ్ళి సుశీలను చూపించారు. ఇంతదాకా బావ జవాబు ఎందుకు వ్రాయలేదు?తనను మర్చిపొయ్యాడా? లేక నాన్న వ్రాసిన వుత్తరం అందలేదా?...లేకపోతే నాన్నకే బావ వ్రాసిన వుత్తరం అందలేదేమో, అని పరిపరివిధాల తలపోస్తూ, తనైనా వుత్తరం వ్రాస్తే? అని మనసులో మనసులోనే మధనపడుతున్న సుశీలకు,

'ఈయనే నమ్మా శంకరంగారు!... వేణుకు చదువుచెప్పి వృద్ధిలోకి తీసుకువచ్చింది యితడే...' అని పరిచయం చేశారు వరదరాజులుగారు...

'బావ జీవితాన్ని చక్కదిద్దారని, వదినమ్మ ఎప్పుడూ చెబుతుండేది! మీరేనా మేష్టారూ!' అంటూ సుశీల వినయంతో శంకరంగారికి పాదాభివందనం చేసింది.

ఆయనముందు, తండ్రి ముఖతః వేణు వ్రాసిన వుత్తరం గురించి అప్పుడే విన్న సుశీల, కట్టెలా అలాగే చూస్తూ నిలబడి పోయింది...

'నాన్నా! ... నిజంగా బావ అలా వ్రాశాడా?' తను నమ్మలేనట్లు తండ్రి ముఖంలోకి చూస్తూ అతి హీనస్వరంతో అడిగింది సుశీల ... సుశీలకు యింత దాకా వేణు తన తండ్రి దగ్గర చదువుకున్న సంగతిగానీ, వేణుకు తండ్రికీ మధ్యగల పరస్పర ద్వేషభావం కానీ తెలియదు...అంత రాంతరాలలో ముంచి వచ్చిన ఆవేదనతో, వేణుమీద గల పరిపూర్ణ విశ్వాసంతో పలికిన పలుకులవి!...

శంకరంగారి హృదయం ద్రవించింది... 'నువ్వు ఆశ్చర్య పడకమ్మా ... నా చేతనైన సహాయం నేను చేస్తాను.' అని ధైర్యం చెప్పి, ఆ సాయంత్రమే వైజాగ్ బయలు దేరారు వరదరాజులుగారితో సహా...

శంకరంగారు కిటికీలోంచి బయటకు చూస్తూ కూర్చున్నారు, వేణుతో ఎలా మాట్లాడాలో ఆలోచిస్తూ...

'శంకరంగారూ! ... మీ భార్య మొన్న మార్చి పరీక్షకు కూర్చుందని చెప్పారు ... ఏమైంది?.' అని మొదట పలుకరించి పాయిన ప్రశ్నించారు.

'పాసయిందండి?'

'క్లాసు వచ్చిందా? ... అప్పుడే మూర్తి లెక్చరరుగారు అన్నారు లెండి, తప్పక క్లాసు వస్తుంది యీమె కని!. .'


'లేదండీ...మామూలుగా పాసయింది...' అని శంకరంగారు బరువుగా నిట్టూర్చారు..

'అయ్యో!...అదేం! ... ఆఖరికి సెకండ్ క్లాసు కూడా రాలేదా?.' అవతలాయన అత్యంత ఆశ్చర్యం ప్రకటించారు.

శంకరంగారు విర్లిప్తతతో పెదవి విరిచారు లేదన్నట్లు...

'పరీక్ష హాల్లో ఏదో గొడవ జరిగిందని ఎవరో అన్నారు...అసలేం జరిగిందండీ? ... నాకు బాగా తెలియలేదు...' అని కుతూహలంతో అడిగాడు..

శంకరంగారు జరిగిందంతా వివరించారు. ఇంత దాకా కిటికీలోంచి బయటకు చూస్తున్న ఆయన ఆశ్చర్యంగా యిటు తిరిగి



వింటున్నారు, శంకరంగారి వైపు పరిశీలనగా చూస్తూ ...

'అయ్యయ్యో! ఆయనెవరండీ మహానుభావుడు! .. కనీసం పరీక్షలకు వచ్చిన విద్యార్థుల మానసికస్థితి ఎలా వుంటుందో గూడా గ్రహించలేని ఆయన, అందులోనూ మొగపిల్లలయితే ఆట్టే బాధపడరు ... గండాగొండిగా ఎదురు తిరుగుతారు ... ఏమన్నా ఆటే లక్ష్యపెట్టరు .. స్త్రీల మనసు సున్నితం.. మామూలుగానే మాటంటే బాధపడతారే..! అటువంటిది. ఆ పరిస్థితుల్లో...'

'అసలు కాలేజీలోనే పడిపోవలసింది మెట్లు దిగుతూ... పరీక్ష ఎలా వ్రాసిందో నన్నుకుంటూ వెళ్ళిన నేను పట్టుకున్నాను గాబట్టి సరిపోయింది. డాక్టరును పిలుచుకెళ్లి యింజక్షను యిప్పిస్తే రాత్రికి కాస్త కళ్లు తెరిచింది... ఆ తర్వాత అసలు పరీక్షకే వెళ్లనంది.. నేనే నచ్చచెప్పి మిగతా పరీక్షలకు పంపాను... కానీ అసలా తర్వాత పుస్తకం పట్టి చదవలేదు ... ఆసక్తి కనబర్చలేదు భయపడుతూ బయపడుతూ పరీక్షకు మాత్రం వెళ్లి ఏదో వ్రాసి వచ్చింది...'

'పోన్లెండి ... ఎమ్ ఎ. చదివించండి... అందులో క్లాసు తెచ్చుకుంటే సరి..'

'అదే చెప్పాను..'బెనారెస్ ఎమ్మేకి కట్టమని' ... కాని తనకు చదువంటేను, పరీక్షలంటేను ఓ భయం పట్టుకుంది ఇక జన్మలో పరీక్ష పేరు చెప్పొద్దని భీష్మించుకుంది ... ఎంత చెప్పినా వినటంలేదు'

'సైకలాజికల్ షాక్ తగిరిందన్నమాట!... పాపం! ... సునిశితమైన బుద్ధి, మంచి పట్టుదల కూడా వుంది ... బాగా కృషి చేస్తుంది...' అంటూ లెక్చరరుగారు ఎప్పుడూ మెచ్చుకుంటుండే వారు ... ఇంతా కష్టపడి చదివి, ఫలితంలేక పొయ్యేసరికి ఆ ఆసక్తి చచ్చిపోయి వుంటుంది...ఇంతకూ ఆయనెవరో గానీ !...'

'ఆఁ ఆయన్ననుకొని ఏం ప్రయోజనం? మన ప్రాప్తమంతా వుందనుకోవాలి!... ఆశలు ఫలించడానికి కృషి ఒక్కటే చాలదు ...అదృష్టం కూడా కలిసిరావద్దా?...'

ఇంతదాకా ఆశ్చర్యంతో వింటున్న సిల్కు లాల్చీ ఆయన. 'గుంటూరులో మీ యిల్లెక్కడండీ?...' అని అడిగారు శంకరం గారిని .

అడ్రసు చెప్పారు శంకరంగారు...

(ఇంకా వుంది)



ఉపాయం

మల్లన్న మంత్రి

కౌటిల్య

మల్లన్నమంత్రి రాజ్యంలోని ఒక గ్రామంలో భీమయ్య, సోమయ్య అని యిద్దరు వర్తకులు ఉండేవారు. ఒకప్పుడు వాళ్ళిద్దరూ దూర దేశం వెళ్ళి వ్యాపారం చేద్దామనుకొన్నారు. అప్పుడు యిద్దరివద్ద చెరి అయిదు వేల వరహాలు ఉన్నాయి. విదేశాల్లో వ్యాపారం చేయడానికి చెరి ఒక వెయ్యి వరహాలు చాలునని వారు అనుకోవడం వలన మిగిలిన ఎనిమిదివేల వరహాలను ఊరిబయట ఒక రహస్య ప్రదేశంలో పాతిపెట్టి విదేశాలకు వెళ్ళేరు.

కొంతకాలంపాటు వాళ్ళిద్దరూ విదేశంలో వ్యాపారంచేసి డబ్బు గడించారు. తరువాత వాళ్ల ఊరు వెళ్లిపోదామని అనుకొన్నారు కాని భీమయ్యకు రావలసిన బాకీలు వసూలుకాకపోవడం వలన అతను మరికొంతకాలంపాటు అక్కడ ఉండిపోవలసి వచ్చింది. సోమయ్య మాత్రం ముందుగా బయల్దేరి వచ్చి వేశాడు.

తనకు రావలసిన బాకీలను వసూలు చేసికొని భీమయ్య కూడా, కొన్ని రోజులు పోయిన తరువాత వాళ్ల ఊరికి వచ్చేడు. వెంటనే అతను తాము ధనం దాచిన చోటుకు వెళ్లి చూసేడు కాని ధనం కన్పించలేదు. తరువాత అతను సోమయ్యను కల్సుకొన్నాడు. కాని సోమయ్య ధనం సంగతి యేమీ ఎత్త లేదు. సోమయ్య తనను మోసంచేశాడు కదా అని భీమయ్య విచారించాడు. సోమయ్య తన ధనం అపహరించేడని రుజువు చేయడానికి భీమయ్య వద్ద సాక్ష్యం యేమీ లేదు.

మల్లన్న మంత్రి తెలివి తేటలను గురించిన కథలు దేశమంతటా వ్యాపించి ఉన్నాయి. కాబట్టి భీమయ్య మల్లన్నమంత్రిని రహస్యంగా కల్సుకొని జరిగిందంతా అతనికి చెప్పి సలహాను అడిగేడు. అప్పుడు మల్లన్న మంత్రి భీమయ్యకు ఒక ఉపాయాన్ని చెప్పి అయిదు వేల వరహాలుగల సంచిని కూడా యిచ్చేడు.


తరువాత భీమయ్య సోమయ్యను రహస్యంగా కల్సుకొని యిలాగ అన్నాడు 'సోమయ్యా! నీదగ్గర నేను దాచవలసింది యేముంది? నీవు యిక్కడకు వచ్చివేసిన తరువాత నేను అక్కడ రత్నాల వ్యాపారం చేసేను. కొద్దిరోజుల్లోనే నాకు ఆ వ్యాపారంలో అయిదు వేల వరహా లాభం వచ్చింది. ఆ అయిదువేల వరహాలను మనం యిదివరకు ధనం దాచిన స్థలంలోనే దాచి మళ్లీ నేను ఆ దేశం వెడదామనుకొంటున్నాను' అని చెప్పి తనదగ్గర ఉన్న అయిదువేల వరహాలను చూపించేడు.

ఆ మాటలు వినగానే సోమయ్యకు ఆశ కలిగి తనలో తాను యిలాగ అనుకొన్నాడు 'భీమయ్య యిదివరకు ధనం దాచిన చోటు ఆ ధనం కన్పించకపోతే యిప్పుడు యీ అయిదువేల వరహాలను అక్కడ దాచడు. అందుచేత తాత్కాలికంగా అతని నాలుగు వేల వరహాలను అక్కడ తిరిగి ఉంచి వేసినట్లయితే తరువాత మొత్తం తొమ్మిది వేల వరహాలను తీసికొనవచ్చును'. తరువాత సోమయ్య భీమయ్యతో యిలాగ అన్నాడు:

'నాకు యీవేళ చాలా పని ఉంది. రేపు ఉదయం మనం యిద్దరం అక్కడకు వెళ్లి నీవు చెప్పినట్లుగానే యీ అయిదువేల వరహాలను కూడా అక్కడే దాచవచ్చును.'

(64 వ పేజీ చూడండి)

వడ్రంగం



(క) వడ్రంగం:

'ఒక కూలివాడు ఒక గోడని 10 రోజులలో కడితే ఇద్దరు కూలీలు ఎన్నాళ్లలో కడతారు?' వంటిలెక్కలు చిన్న తరగతులలో మనమంతా చేశాం. 'త్రైరాశిక సిద్ధాంతం' సరిగ్గా అర్థంకాని కుర్రవాడొకడు '20 రోజులలో కడతారు' అని సమాధానం ఇచ్చాడట. మేష్టారు ఆ సమాధానం విని, నవ్వి, 'అవును ఇద్దరు కూలీలుంటే కబుర్లతో పని త్వరగా తెమలనియ్యరు నువ్వు చెప్పింది నిజమే' అన్నారట. ఇటువంటి కోవకు చెందినదే ఒక చిత్రమైన సమస్య ఉంది.

ఒక వడ్రంగి, అతని కొడుకు కలిసి ఒక సోఫా రెండురోజులలో చేస్తారు ఆ వడ్రంగి దగ్గర పనినేర్చుకుంటున్న కుర్రవాడు, వడ్రంగి కలిసి అదే సోఫాని 3 రోజులలో చేస్తారు. వడ్రంగి కొడుకు ఆపని కుర్రవాడు కలిపి అదే సోఫాను 6 రోజులలో చేస్తారు.

వాళ్లు ముగ్గురూ వేరువేరుగా ఆ సోఫాను చెయ్యడానికి ఎన్నెన్ని రోజులు పడుతుంది?

* * *

(చ) క్రీడా సరస్సు:

ఒక మహారాజా తన ముద్దుల కూతురు ఈత లాడుకోడానికి ప్రత్యేకమైన నలుచదరపు సరస్సు ఒకటి తవ్వించాడు నాలుగు మూలలా నాలుగు అపురూపమైన చెట్లు పాతించాడు ఆ సరస్సు అంటే రాజకుమారికి చాలాఇష్టం.

రానురాను రాకుమారి చెలికత్తెల సంఖ్య

మెదడుకి మేత




డాక్టర్ మహీధర నళినీమోహన్

పెరిగి, ఆ సరస్సు మరీ చిన్నది అనిపించింది ఆమెకి. కుమార్తె ఇంగితం కనిపెట్టిన రాజా 'దానికేముందమ్మా. చేయింపిద్దాం' అన్నాడు.

'ఇప్పుడున్నదానికి రెట్టింపు చేయించండి' అంది రాకుమారి.

'అల్లాగే' అన్నాడు రాజా.



'సరస్సు నలుచదరంగా ఉంటేనే అందం'

'అవునవును' అన్నాడు రాజా.

'ఆ ఖర్జూర వృక్షాలు నీళ్లల్లో మునిగిపోకూడదు. ఒడ్డునే నీళ్లకు అనుకునే ఉండాలి అవి' అంది రాకుమారి.

'అవునవును. ఆ మొక్కలు తీసేస్తే అసలు అందమేలేదు'

'వాటిని పీకి, మళ్లా పాతుతామంటారేమో. వల్లకాదని చెప్పండి. అవి చచ్చిపోయాయంటే నేను బతకలేను' అంది.

'నువ్వింతగా చెప్పాలా చిట్టితల్లీ!' అన్నాడు రాజా. ఆ సరస్సు నిర్మించిన మేస్త్రీని పిలిపించి రాకుమారి కోరికలన్నీ తెలియజేశాడు.

'చిత్తం చిత్తం' అన్నాడు మేస్త్రీ.

తీరా పని మొదలుపెట్టబోతే రాకుమారి కోరికలన్నిటికీ అనుగుణంగా సరస్సును పెద్దది చేయడం ఎల్లాగో అతడికి అర్థంకాలేదు మీరు అతడికి ఏమైనా సాయం చేయగలరేమో ప్రయత్నించండి.


* * *

(ఛ) క, ఖ, గ, ఘ

ఆరు తెల్లని అట్టముక్కలను, ఆరు నల్లని (లేదా మరొక రంగు) అట్టముక్కలను గుండ్రంగా కత్తిరించు. తెల్లని ముక్కలమీద 'క, గ, చ, జ, ట, డ' అనే అక్షరాలు (ఒక్కొక్కదానిమీద ఒక్కొక్కటి) వ్రాయి నల్లని అట్టముక్కలమీద 'ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ' అనే ఆరు అక్షరాలు వ్రాయి. వాటిని పై బొమ్మలో చూపిన చోట్ల ఉంచు.

ఒకే గీతకు రెండు కొసలను వేరువేరు రంగు అట్టముక్కలున్నట్లయితే వాటి స్థానాలను తారుమారు చేయవచ్చు. గీతకు రెండు కొసలను ఒకే రంగు అట్టముక్కలుంటే వాటిని తారుమారు చేయడానికి వీలులేదు. ఉదాహరణకు: క్రిందిబొమ్మలో 'జ, ఠ' అనే అక్షరాలను తారుమారు చేయవచ్చు. కాని 'జ, గ' లను గాని 'ఖ.

(64 వ పేజీ చూడండి)



విషాకలి

యర్రంశెట్టి శాయి



శేషగిరి క్రోధవచ్చింది. అతనికోపం రాకూడదని కాదు. కాని ఇంతకుముందెప్పుడూ—చిన్నప్పుడు అమ్మమ్మ తన్ను కిష్టంలేని మధ్య పాపిడితో తలదువ్వినప్పుడూ— పెద్దయింతర్వాత 'నా కిష్టంలేదే' అని మొత్తుకుంటున్నా వినకుండా ఇంట్లో అందరూ కలిసి మావయ్యకూతురు చిట్టిని తనకిచ్చి వివాహం చేసినప్పుడూ—ఇంకా ఇలాంటివి బోలెడన్నాయాలు తనకి జరిగినప్పుడు కూడా అతని క్రోధంరాలేదు. కాని దేనికయినా ఓ 'లిమిట్' వుంటుందని శేషగిరి మధ్యే ఓ పుస్తకంలో చదివాడు. చిట్టి తన మధ్య ప్రవర్తిస్తోన్న విధం ఆ 'లిమిట్' దాటిపోయుంటుందని అనుమానం రాగానే శేషగిరి క్రోధం వచ్చింది. కాని ఈ సంగతి అతను చాలా సేపటివరకూ గ్రహించుకోలేదు. మరేదో విషయంగురించి అద్దంలో మొఖం చూసుకొంటూంటే ఓ మూల అప్పుడే రాజుకొంటున్న కోపం కనిపించింది. కళ్లు నులుముకొని మళ్లీ చూశాడు. నిజమే! తను కోపంగావున్నాడు. వెంటనే చావిట్లో ఓ కుర్చీలో కూలబడి మరింతకోపం తెచ్చుకున్నాడు...ఇక లాభంలేదు. ఈవిడతో కాపరం చేయడం తనవల్ల కాదు. తన వల్లేమిటి? ఆత్మగౌరవమంటూ తగలడిన ఏ మొగాడూ ఈలాంటి ఆడదానితో కాపరం చెయ్యడు... చెయ్యడేమిటి ?... చెయ్యలేడు. సువర్ణాక్షరాలతో కాపోయినా ఇండియనింకుతో రాసిస్తాడు తను. ఇప్పుడనికాదు. పెళ్లికాకముందునుంచే దాని సంగతి తనకు బాగా తెలుసు. మహా గర్వం. తనకంటె తెలివిగల పిల్ల ఆంధ్రాయూనివర్శిటీలోనే లేదుట. పి. యు. సి లో బోధవ సెకండ్ క్లాసులో పాసయేటప్పటికి ఇంత గర్వం పట్టుకొంది దానికి అదే ఇయర్ అదే పి. యు. సి లో ఫస్టుక్లాస్ తెచ్చుకొన్న తను

ఏమీడిసిపోటుగాలేకుండా మామూలుగావున్నాడు. ...పోనీలే! ఏదో చిన్నపిల్ల, పెళ్ళయిం తర్వాత గర్వం పోకపోతుందా అనుకొన్నాడు తను. కాని గర్వం పోలేదు సరికదా దానికి తోడు పెంకితనం కూడా కలిశి ఆ రెండు ఆయుధాలతో తనని ఉయ్యాల్లో వేసిన పాపాయిలా ఆడించేస్తోంది. (ఇంకా నయం! గిలక్కాయలు కొనిపెట్టేదు) అసలు దాని వన్నీ అత్తయ్య బుద్ధులే! తనకి బాగా తెలుసు...చిన్నప్పుడు తనూ చూశేడు కదా! అత్తయ్య కూడా మావయ్యని ఇలాగే డాన్సు చేయించేసేది. ఇంతకీ 'చిట్టి'నని ఏంలాభం? దాన్ని ఇంత గారాబంగా పెంచి ఇంత రౌడీతనం నేర్పేశిన మావయ్యనీ, ముఖ్యంగా అత్తయ్యనీ సాంబ్రాణి పొగవేశి మరీ తిట్టాలి. తనకావన్నాతగాపోతే ... తెల సిన వాళ్ళన్నలుగుర్ని పిలిచి తిట్టించాలి

శేషగిరి విసురుగా ఇంటోంచి రోడ్‌మీద కొచ్చాడు. సాయంత్రం ఆరున్నరయిపోయింది. చంద్రుడు అప్పటికే బోలెడు వెన్నెల గుమ్మరించేశాడు. ప్రక్కింటి సుబ్బిగాడూ, వాడి భార్యా షైరుకి బయల్దేరారు. వాడి చేసుకున్న అదృష్టం అది. సరదాగా కబుర్లు చెప్పుకొంటూ జీవితం హాయిగా చెరుగ్గడ తింటున్నట్లు గడిపేస్తున్నారు. పెళ్ళవక ముందు తనూ ఎన్నో అనుకొన్నాడు. తన పెళ్ళాం 'చిట్టి' కంటే ఇంకా బావుండాలనీ, చాలావరకూ తను చెప్పేట్లే వినాలనీ, రోజూ సాయంత్రం తనాఫీసునుంచి వచ్చేసరికి కాఫీ కంపెనీవాడి ఎడ్వర్‌టయిజ్‌మెంటులా, చక్కగా తయారయి కప్పునిండా కాఫీ అందిస్తూండాలనీ. ఆ తరువాత పిక్చర్‌కో, పార్కుకో షైరు కొట్టేయాలనీ...ఇంకా ఎన్నో వెధవ...కోరికలు... ఆనవాలుకూడా మిగలకుండా మర్చిపోయాడు. రోజూ సాయంత్రం కాఫీ తయారుంచదు సరికదా ...చాలాసార్లు తనతోనే ఇంటికొచ్చాక ఇద్దరిక్కలిపి కాఫీ కాయించింది. తలనొప్పని వంక. సాయంత్రంపూట మొగుడిగాడితో షైరు కెళ్ళడం ఓల్డు ఫాషనట...ఇప్పుడు ఆడాళ్ళొక్కళ్ళే వెళ్ళాలట! అంటే పెళ్ళి జేసుగొని దానితో సరదాగా తిరగడాని క్కూడా పనికిరాని సన్యాసయిపోయాడన్న మాట తను. అసలు దాన్ననాల్సిన పనిగూడా లేదు. ఈ కాలపు ఆడపిల్లల చదువులంట్లా తగలడిపోయినయి. అమ్మమ్మ చెప్తూంటుంది. తను ఇప్పటికీ, ఇన్నేళ్ళ కాపరం తర్వాత గూడా తాతయ్యని తకీమని గుర్తుపట్ట లేదుట కారణం! ఆ రోజుల్లో మొగుడంటే అంత రెస్పెక్ట్, వాల్యూ ఏడిచినయి మొగుడెదురుగా నిలబడితే తలెత్తి చూసే వాళ్ళే కాదుట. దూరాన్నుంచీ అతగాడికి తెలీకుండా చూడ్డమేనట! తను జవాబిచ్చేదు అమ్మమ్మకి 'నిజమేనే అమ్మమ్మా! ఆరోజుల్లో మొగుడంటే భయపడి చూసేవాళ్ళు కారు. ఈ రోజుల్లో మొగుడంటే చవక, చులకన అయిపోయి చూడటంలేదు.' అని అది విని చిట్టి ఘల్లున నవ్వి 'మీరు చెప్పింది నిజమే'నంది. పోనీలే, చదువుతానందిగదా అని, పెళ్ళయినా, తను చదివింది పి యు సి యే అయినా, దాన్ని బి ఏ. లో చేర్పడానికి వెనకాడలేదు తను. ఆ సంగతి విని తాతయ్య నోరు తెరచేశాడు. అమ్మమ్మ దవళ్ళ పీకేసుకొంది. అమ్మా నాన్నా సరేసరి! 'సుమతీశతకం'లాంటి ఓ నీతుల పుస్తకం రచించి తనకి ఉత్తరంగా వ్రాశేశారు.

వీళ్ళందర్నీ నోరు మూయించేసి, ఆవిడ గార్ని కాలేజిలో చేర్పించే సరికి, బి. ఏ. పాసయిన రెండోరోజు నుంచే తనెందుకూ పనికిరాని ఎల్డీసీగా చూశేసి లెఖ్ఖచెయ్యడం మానేశింది. తనకంటే ఆవిడ చదువూ, అందువలన్నే తెలివితేటలూ ఎక్కువని దీని అభిప్రాయం కాని తనని బి. ఏలో చేర్పినది బందరు సీ కోస్టంత విశాల హృదయంగల ఈ ఎల్డీసీ గాడేనన్న సంగతి మర్చిపోయింది. అక్కడినుంచి రోజుకో ఆర్డర్ పాస్ చేస్తోంది ఇంట్లో! కాఫీహోటలుకి పోడం మానెయ్యాలి! సిగరెట్లు త్రాగగూడదు! శ్లాక్‌షర్ట్సు వాడకూడదు, ఫ్రెండ్సుతో రోడ్లమీద బాతాఖానీ కొట్టగూడదు. సాయంత్రం ఆరయేలోపల ఇంట్లోవుండాలి. సెకండ్‌షోకి పోకూడదు. ప్రొద్దున్నే బెడ్ కాఫీ త్రాగగూడదు. ఇంకా బోలెడు బోడి ఆర్డర్లు. పోనీలే ప్రతి ఆడదీ పెళ్ళవక ముందు 'నా మొగుడిలా వుండాలి' అని వూహించుకోడం సహజం గదా! వాళ్ళకీ కొన్ని అభిరుచు లుంటయి అని ఆవిడ చెప్పి నట్లే నడుచుకొంటున్నాడు తను.

రాను రాను తనని పెళ్ళాంలా చూసేసి ఆవిడ గారేమో మొగుడులా ఫోజు కొట్టే స్తోంది. తన బట్టలుగూడా తను కొను క్కోడానికి వీలులేదు. మొన్న దసరాకి ఆవిడే కొనేసి ఆ దవాళ్ళ టైలర్‌దగ్గరే తన షర్ట్సు, పాంట్సు కుట్టించేశింది. వాడు వాటిని, జాకెట్లూ లంగాల్లా కుట్టేశాడు. ఆఫీసులో ప్రతివాడూ తనని ఒహాటే ఏడిపించడం...'మా గ్గూడా ఆ టైలర్ని చూపించు గురూ!' అని. ఛ.. ఛ... ఏమయినా సరే...దానితో కాపరం చెయ్యడం ఇక తనవల్ల ఏమాత్రం కాదు ... విడాకు లిచ్చి పారేయాలి... విడాకులు. డైవర్స్ ... అవును ఇస్తే తప్పేముంది ? ఏమీలేదు. మహారాజులా ఇచ్చెయ్యొచ్చు! మహారాజు విడాకు లిస్తాడా ? వాడెలాపోతే తనకేం ?... తను ఇచ్చేస్తే సరి! గిరి వెంటనే అయి దేళ్ళ నుంచి లా చదువుతున్న రాంజీదగ్గరకు బయల్దేరాడు. రాంజీరావు బజార్లో 'ఎక్సరే' క్లినిక్ ముందు నుంచొని ప్రక్కనున్న మరో చిరంజీవికి ఆట్టే నవ్వురాని జోకులు చెబుతున్నాడు.

'గురో! అర్జంటు!' అన్నాడు గిరి.

'పద!' అన్నాడు రాంజీ ప్రక్కనున్న హోటల్లోకి దారితీస్తూ. చిరంజీవి ఆఖరి జోకుకి గట్టిగా నవ్వేశి 'వస్తాన్సార్! రేపి క్కడే కల్సుకొంటానని' వెళ్ళిపోయాడు ... ఇద్దరికీ స్పెషల్‌కాఫీ ఆర్డరిచ్చి రాంజీరావుకో సిగిరెట్టిచ్చి, వెలిగించుకో నగ్గిపెటిచ్చి, అడిగాడు గిరి 'గురో! విడాకు లివ్వాలి! ఎలా ?'

'ఇచ్చేసెయ్యి...కాని...ఎవరికి ?'

'ఎవరికేమిట్రా నా వైఫ్ కే! లేపోతే మరోడిభార్య కిస్తావేమిటి ?'

'మీ ఆవి డొప్పుగుందా ?'

'అదేమిటి ? ఆడొప్పుగునేదేమిటి ? ఇచ్చే వాడి న్నేగదా ?'

'ఊహూ! 'లా' వప్పుకోదు?'

గిరికి రాంజీమీదా, వాడు చదువుతున్న 'లా' మీద వళ్ళు మండిపోయింది.

'మన కుపయోగం లేని 'లా' నువ్వు చదివేం ? చదవకేం ? రేపే మానెయ్!' అన్నాడు కోపంగా!

'ఒరేయ్ అలా గోల్చెయ్యకు. 'లా' వప్పుకోదన్నాను గాని మీ ఆవిడొప్పుకో దన్లేదుగా!' ఆవి డొప్పించేందుకు బోలెడు చిట్కాలున్నయి. పెళ్ళయిన ఏమొగాడ్నయినా అడుగు! కిలోల్లెక్క అమ్ముతాడవి! అంతెందుకు ? మన బాచిమేటు బీడీలాగే పెడన శంకరంగాడేం చేశాడు ? చక్కగా విడాకు

వ్వాడు. ఏలా? వాళ్ళావిడకేం ఇష్టమయ్యా? ఏంగాదు. పైగా విడాకు లిచ్చి సంవత్సరమయినా ఇప్పటికీ వాడంటే పడి ఛస్తుంది. అలాంటి ఆవిడకి విడాకు లెలా ఇచ్చాడు...సింపుల్! ఉన్నట్టుండి ఓరోజు ఆ వూళ్ళో డాన్సుచేసే 'బంగారు'ని ఇంటికి తీసుకొచ్చాడు. అంతటితో వదలక దాన్ని 'నువ్వేనా పెళ్ళామన్నాడు.' పోనీ లే మన కెందుకని వాళ్ళావిడ పాతివ్రత్య ధర్మం నిర్వర్తించబోయింది కాని మనవాడు ఊరుకుంటేగా! మరోరోజు తెల్లారు ఝామున భార్యని నిద్రలేపి 'నువ్వు నా పెళ్ళానివి గాదు పో'మ్మన్నాడు.

'తొందరగా పో! తెల్లారితే అందరూ నిన్ను నాయింట్లో చూస్తే నీ పరువే పోతుందని' తొందరచేశాడు. ఆవిడ లబో దిబో మంటూ చంటాణ్ణి చంకనేసుకొని పుట్టింటికి పరుగెత్తుకెళ్ళి వాళ్ళ నాన్నని పంపించింది. ఆయితేమాత్రం, శంకరం గాడు జంకాడా 'మావయ్యా! అత్తయ్యతో ఇన్నేళ్ళు ఎలా కాపరం చేశావో నా కర్థం కావడంలేదు ఇప్పటికయినా మించిపోయింది లేదు. వెంటనే విడాకులికి అప్లై చేసుకోమంటూ' ఆయనిగ్గాడా విడాకుల జ్ఞానం ప్రసాదించబోయాడు. ఆయన అదిరిపోయి 'బాబూ! నా కూతురు కాపురం పోతే పోయింది...నీతో కాసేపు మాట్లాడితే నా కాపురం గూడా పోతుందం'టూ సైకిల్ రిక్షా ఎక్కి వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు. ఆ తరువాత శంకరంగాడు విడాకులకి దావావేసి గెల్చుకొన్నాడు. అదీ సంగతి

ఇకపోతే ... మన వీధిలో రిక్షాలాగే ఉప్పరి వీరిగాడు వాడి పెళ్ళాం రత్తితో పోట్లాడి విడాకులిస్తానని కూర్చున్నాడు. రత్తి ఒప్పుకోలేదు. రత్తి ఒప్పుగోందే వీల్లేదన్నాడు కులం పెద్ద. అప్పుడేం చేశాడు?... వీలా చాతకాని వెధవలా కూచున్నాడా? లేదు. లేచి నుంచున్నాడు. ప్రక్కవీధిలోని వాసిగాడి సారా కొట్లో జొరబడి పీకల వరకూ త్రాగాడు. త్రాగి వాళ్ళావిడని కొడతానికి బయల్దేరాడు. రోజూ అలా త్రాగొచ్చి, చావగొడుతూంటే విడాకులివ్వక ఛస్తుందా అని వాడి ధైర్యం. కాని రత్తి అంతకుముందే త్రాగేసి వాడినే చితగ్గొట్టి ఇంట్లో పడేసింది...అది వేరే సంగతనుకో! కాని...నేజెప్పేది...ఇలా ఎన్ని చిట్కాలు

విడాకులు

లేవు? లక్ష! అన్నీ ఏవీ ఆవిడ కిష్టంలేని పన్లే జేస్తుంటే విడాకు లొద్దంటానికి ఆవిడేం సీతాదేవా? కాదుగదా!'

గిరి బుర్రగోక్కున్నాడు. 'నిజమేగురూ! మళ్ళీ కనబడ్తా'నంటూ చల్లారి పోయిన కాఫీ గడగడ త్రాగేసి, బిల్లిచ్చేసి బయటకు పరుగెత్తాడు.

'నిజమే! తనూ చిట్టికి ఇష్టంలేని పన్లన్నీ జేయాలి! సిగిరెట్లు గొలుసు కట్టుగా త్రాగేయాలి. ఇష్టం వచ్చినప్పుడల్లా నాయర్ హోటల్లో కాఫీ త్రాగేయాలి. ఇష్టం లేపోయినా త్రాగేయాలి. స్లాక్షర్ట్సు కుట్టించేసి, వూటకోటి తొడిగెయ్యాలి, ఎదురింటి రూములో కాలేజీ కుర్రాడిలా పిచ్చికగూడు క్రాఫింగ్ పెట్టేయాలి. సారా కూడా త్రాగెయ్యాలి.

గిరి వెంటనే వాసిగాడి సారా కొట్టువేపు నడిచాడు.

అక్కడ బోలెడు మంది నుంఛొని సారా గ్లాసుల్లో తీసుకొని 'కూల్ డ్రింక్'లా త్రాగేస్తున్నారు. ఒహడో మూల కూర్చొని దూరంగా వున్న ఖాళీ గ్లాసుని దగ్గరకు పిలుస్తున్నాడు 'దా! దావే! నిన్నేంచేయను. . రా! రావూ!.. హయ్యో రావేమే!' అంటూ క్రిందపడి ఏడ్చేశాడు.

గిరికా సీను బోలెడంత అసహ్యం వేసింది. ఓ గ్లాసులో తనూ అందుకొని నోటి దగ్గర ఉంచుకొన్నాడు. అసహ్యమయిన వాసన. తిప్పేస్తోంది. కొద్దిగా చొక్కామీద వలికించి మిగతాది విసిరవతల పారేసి ఇంటికి బయల్దేరాడు. దోవలో ఓ సిగరేట్ పాకెట్, అగ్గిపెట్టె కొని జేబులో వేసుకొన్నాడు త్రాగిన వాళ్ళందరూ తూలిపోతూ నడుస్తారు. తనూ అలానే నడవాలి. ఇంటి గేటు తీసుకొని తూలుకొంటూ లోపలికి నడిచాడతను.

చిట్టి దీపం ముందు కూచొని పత్రిక చదువుకొంటోంది.

'ఐ...లావ్...యూ...' అంటూ గాఠిగా ఇంగ్లీషులో పాడేశాడు గిరి.

చిట్టి గమనించినట్లు లేదు. పత్రికలో ఏదో సీరియల్ చదువుతున్నట్లుంది. చాలా సీరియస్‌గా వుంది. సిగరెట్టు వెలిగించి పొగ గుప్పున ఆమె ముఖంమీదికి వదిలాడు. ఆమె ఏమీ మాట్లాడలేదు. కనీసం చూడనుకూడాలేదు. ఆమె రెండు భుజాలూ పట్టుకొని లేవనెత్తి మళ్ళీ 'ఐయ్...లా...వ్ యూ!' అంటూ మరి కొంచం గట్టిగా పాడేశాడు.

'ఛీ! పాడు!' అందామె వదిలించుకొని. అంతేగాని ఏమీ ఆశ్చర్యపోలేదు. పైపెచ్చు మళ్ళీ పత్రిక చదువుకోసాగింది. ఈసారి గిరి ఆశ్చర్యపోయాడు.

తరువాత బోలెడు కోప్పడిపోయాడు. 'తను త్రాగి చచ్చినా దీనికేం ఫరవాలేదన్న మాట!' మళ్ళీ సిగిరెట్టు పొగ ఆమె కళ్ళల్లోకి వదిలాడు.

లేచినుంచుం దామె.

'నా...కే...మీ...అక్కర్లేదు...' అన్నాడు అచ్చం త్రాగినవాడిలానే.

కొద్దిగా తూలి గోడపట్టుకొని నుంచున్నాడు.

'అన్నం తినకుండా వుండకూడదు!' అంది చిట్టి నవ్వుతూ.

'నా యిష్టం!...నేను నీకు విడాకు లిస్తాను! వీధి చివరి శీత్రనాజగారి మొగుడు లేని మూడో అమ్మాయిని పెళ్ళి చేసుకొంటాను' అన్నాడు ఉక్రోషంగా.

'మూడోఅమ్మాయి నిగాపోతే శీత్రనాజనే చేసుకోండి! ఎవరొద్దన్నారూ?' అంటూ లోనికి నడిచిందామె.

హబ్బే! ఇలా లాభంలేదు...ఓ రెండు తగల్నియ్యాలి. అనుకొంటూ వెనుకే నడిచాడు. ఆమె భోజనం వడ్డిస్తూంటే కొట్టేద్దామని చెయ్యెత్తాడు. కాని హటాత్తుగా ఆమె వెనక్కు తిరిగేసరికి ఏమీ ఎరగనివాడిలా చెయ్యి దించేసి నుంచున్నాడు. ఊహూ! ఇదీ లాభంలేదు. ఇంకోటేదయినా చెయ్యాలి.

భోజనం చేసేసి గదిలోకి పోయి పడుకొన్నాడు గిరి.

చిట్టి వంటింట్లో గిన్నెలు సర్దుతోంది. ప్రక్కింటి బాబాయి. వాళ్ళ చంటాడు ఇళ్లెగిరేట్లు ఏడుస్తూంటే, అంతకంటె హెచ్చుస్థాయిలో జోలపాట పాడుతున్నాడు.




Binaca



విడాకులు

అంటే పిన్నిగారు, పిల్లల్ని. బాబాయిని ఇంట్లో వదిలేశి సినిమాకెళ్లిపోయిందన్న మాట! అంచేత ఆ యిల్లు ఓ వియత్నాంలా వుంది.

గిరికి ముందస్తుగా పిన్నిగారి మీద మూడువందలపదకొండోసారి కోపం వచ్చింది. ఆ తరువాత బాబాయిమీద సరిగ్గా అన్నే సారే జాలివేశింది. ఆ పిన్నితో ఎలా నెగ్గుకొస్తున్నాడో గిరికి తెలియని రెండు విషయాల్లో ఒకటి (రెండోది చిట్టివయసు) పాపం! పిన్ని బాబాయిని భర్తలా చూడదు. భార్యలా చూస్తుంది

తను అనేకసార్లు అడిగాడు బాబాయిని 'ఎలా బాబాయ్!...ఎలా సహిస్తున్నావు పాపం!' అని. బాబాయి పిన్ని ఎదురుగా నవ్వినట్లే నిస్సహాయంగా నవ్వాడు

'చూడు గిరీ! నీ కెలా అనిపిస్తుందో కాని నాకు మా ఆవిడతో .కలిసిమెలిసి పన్జేయడంలో చాలా ఆనందంగావుంటుంది. మొగుడూ పెళ్లాలన్నతర్వాత ..ఆ మాత్రం .. కోపరేషన్ వుండాలోయ్ ... ఒక్కటి !... అప్పుడప్పుడు మా ఆవిడ విద్యార్థుల మీది పోలీసుల్లా.. ,కొద్దిగా అథార్టీ చేస్తూంటుందనుకో! అయితేనేం! సర్దుకుపోడమంటే నాకు సరదా!...'

ప్రక్కింటి పిన్నిగారితో పోలిస్తే చిట్టి ఓ దేవతనుకోవల్సిందే! తనంటే ఎంత ప్రేమని? అసలెంత ప్రేమలేపోతే,తనెక్కడ కష్టపడిపోతాడోనని తన పన్లన్నీ గూడా ఆవిడే చూసేస్తోంది? తనని సిగరెట్లు తాగొద్దని నిషేధం తెచ్చింది తనారోగ్యం గురించేకదా!అయినా నిజవేఁలెస్తూ! సిగిరెట్లు త్రాగి త్రాగేకదా, ఎలక్షన్లో గెలచిన వాయుధుగారు 'ఇప్పుడే వస్తానెప్పి భార్యతో, మళ్లీ రాకుండా పైకెళ్లిపోయింది! బెడ్ కాఫీగూడా అలాంటి వెధవలవాటే! శ్లాక్ షర్టు తనకి అంత సూట్‌గావని, తను కాలేజి చదివేరోజుల్లో, స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీగా నుంచొన్న కాలేజ్ బ్యూటీ భవాని అప్పుడే చెప్పేశింది వెంటనే ఓ రెండెల్లపాటు తనసలు శ్లాక్ షర్టు తొడగడం మానేశేడు. ఆ అమ్మాయికి పెళయిపోయిందని తెల్సిన తర్వాత తిరిగి తొడిగేడనుకో! అది వేరేవిషయం!

అంతెందుకు! మొన్న శనివారంసాయంత్రం తను తలనొప్పితో బాధపడుతోంటే చిట్టెంత గిజగిజ లాడిపోయిందని! తన దగ్గరే కూచొని అమృతాంజనం రుద్దుతూంది రాత్రంతా! భోజనం కూడా చేయలేదు (శనివారం రాత్రెలాగూ భోజనం చేయదనుకో!...అయితే మాత్రమేం! ఆ రోజు శనివారం కాపోయినా ఖచ్చితంగా మానేసేది! గ్యారంటీ ఇస్తాడు తను!)

'అప్పుడే నిద్రపట్టిందేమిటి ?' మంచం మీద అతని ప్రక్కనే కూర్చొంటూ అడిగింది చిట్టి.

ఉలిక్కిపడి కళ్లు విప్పాడు గిరి.

చిట్టి నవ్వుతోంది...చాలా అందంగా... కనీసం ఇంతకు ముందెప్పుడూ తను చూడనంత అందంగా !

ఆమెను, దగ్గరకు లాక్కొని అడిగాడు గిరి 'ఇందాక నన్ను చూస్తే నీకు భయం వేయలేదూ ?'

గట్టిగా నవ్వేసింది చిట్టి 'హాయ్! భలేవారే! భయం ఎందుకు?'

'ఎందుకేమిటి...సారా తాగినట్లు బ్రహ్మాండంగా ఏక్టేసేయలేదూ?...'

'ఓహో! మీకంత ధైర్యం లేదని నాకు తెలీదేమిటి? . అదీగాక మీ స్నేహితుడు రాంజీగారు మీరొచ్చే అరగంట ముందు వచ్చి 'చెల్లాయ్! వాడివాళ చాలా హుషారుగా వున్నాడు నువ్వేం భయపడకని' చెప్పి వెళ్లిపోయారు.

'హారి! రాస్కెల్...' రాంజీరావు మీద కోప్పడి పోయాడు గిరి.

'అయినా...మన విషయాలన్నీ ఆయనకు చెప్పేయడాలేమిటి...ఏదయినా పొరపాటుంటే నన్నే అడగొచ్చుకదా!'

'అబ్బే! హి ... హి... ఏం పొరపాటుందనీ!... ఛఛ ...ఊరికే, సరదా కన్నాను వాడితో! ... నీ అంత మంచి అమ్మాయి'...

'హుష్! పొగడొద్దు!' అతని గుండెల మీద తలవుంచేసి తృప్తిగా కళ్లు మూసుకొందామె !

గిరి రోజూలానే భగవంతుడిని ప్రార్థించుకొన్నాడు. 'ఎందుగ్గురూగరూ! ఇంత దృష్టం నాకు' ●

వారఫలం

6-10-1967 శుక్రవారం మొదలు 12-10-1967 గురువారం వరకు.

మేషం. వృత్తివ్యాపారాల్లో ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగ ఉంటుంది

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : ఫలితం వెంట యెలాగఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు వారం మధ్యలో చికాకులకు గురి కాగలరు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు. బంధమిత్రులను కల్సుకొంటారు.

మిధునం. వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారము [redacted] తగదు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కర్కాటకం: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల మీకు ముమ్మందు ఉపయోగం ఉంటుంది సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి పోటీవారితో మాటపట్టింపులు తగవు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు.— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

సింహం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయువలసి వస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు పోటీవారిలో గౌరవం బాగ ఉంటుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు.— ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల, భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగానె నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలించ గలవు సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు.— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి.

స్త్రీలకు.— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించ గలవు. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. విలువైన వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు.— ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం. వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారాంతంలో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

మీనం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారం కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించ గలవు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయ గలరు.

స్త్రీలకు.— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్

వెన్నెల దీపం

కావేరి-సావేరి



శ్రీనివాసులు నారాకతో యెగిరి గంతు వేశాడు ఆనందంతో. 'నీవు రావేమో అనుకున్నాను' అన్నాడు.

'ఏం' అన్నాను.

'పట్టణంలో వుండేవాడివి రైలు ప్రయాణం, బస్సు ప్రయాణం, బోటు ప్రయాణం, చివరకు నడక కూడా నీవు చేయలేవేమోనని, అందుకే నీవు వచ్చేవరకు నాకు నమ్మకంలేదు. ఎలా అయితేనేం వచ్చావు' అన్నాడు నవ్వుతూ,

నిజమే, ఆ గ్రామం చేరటానికి ఆ అవస్థలన్నీ పడాల్సిందే తప్పదు 'ఇంతకీ యెన్ని రోజులు శలవు పెట్టావు?' అన్నాడు శ్రీనివాసులు.

'నీ ప్రాణం తీయటానికి వారం రోజులు యిక్కడే వుంటాను.' అన్నాను నవ్వుతూ.

అయితే ఫరవాలేదు. మళ్ళీ మన పాత రోజులు ఒకసారి తిరగవేసుకోవచ్చు.'

'శలవు పెట్టలేదు. ఉద్యోగరీత్యా వచ్చాను, కావాలని ప్రత్యేకంగా నీ కోసం.'

'మొత్తంమీద చాలా గట్టివాడవే. లే! స్నానం చేసి భోజనం చేద్దువుగాని' అన్నాడు ఆ గ్రామానికి పోష్టు మాష్టరు, నా కాలేజీ మిత్రుడు అయిన శ్రీనివాసులు. వేడి నీళ్ళ స్నానంచేసి భోజనాలు కానిచ్చి వెన్నెల్లో మంచంమీద పడుకున్నాము యిద్దరం!

'నాయుడుగార్ని యెప్పుడు కల్సుకుంటే బావుంటుంది?' అని అడిగాను, నేను వచ్చిన పనిలో సగం పూర్తి చేయటానికి.

'అబ్బ! అవన్నీ రేపు మాటాడుకుందాంలేరా! చక్కగా యేమయిన కబుర్లు చెప్పు! స్వర్గానికి పోయినా. అన్నట్టుగా ఆవెందుకు మధ్య!' అన్నాడు కొంచెం విసుగ్గా శ్రీనివాసులు రాత్రి పన్నెండుగంటల వరకు మా కాలేజీ ముచ్చట్లతోనే సరిపోయింది. ఆ తరువాత నాకెప్పుడు నిద్దర పట్టిందోగాని తెల్లారి ఎనిమిదింటికి మెలుకువ వచ్చింది. నేను వచ్చానని శ్రీనివాసులు కబురు చేసాడులావుంది నేను స్నానం చేసి వచ్చేసరికి హాల్లో నాయుడుగారు కూచుని వున్నారు నన్ను చాలా ఆదరంగా చూస్తూ తన యింట్లోనే బస యేర్పాటు చేస్తానని చెప్పి నన్ను బంవంతం చేశారు. కానీ నేనే వద్దన్నాను. శ్రీను కూడ నాయుడుగార్ని బలవంతపెట్టనీలేదు. ఆ రోజునుంచే మా పిక్చరును ప్రదర్శిస్తామని నాయుడుగారు అనగానే బాక్సును వారికి నేను అందజేశాను.

సాయంకాలం శ్రీను నేను హాలుదగ్గరకు వెళ్ళాము. అది హాలు అని శ్రీను చెప్పే వరకు నేను నమ్మలేకపోయాను. ఊరికి రెండుఫర్లాంగులదూరంలో రెండు గ్రామాలకు మధ్యగావుంది. నాలుగుప్రక్కలా తడికెలు, మానవులే కాక పైనుంచి దేవతలు కూడా చూడటానికి వీలుగా హాలు కప్పు విరిగిపోయిన తడికెలతో కప్పబడివుంది. దాన్ని ఆనుకునే ఒక కిళ్ళీ బడ్డిలాంటి దాన్ని చూపించి కాబిన్ రూం అన్నాడు నాయుడు. లోపల ప్రొజెక్టర్‌వుంది కాబట్టి కాబిన్ రూం అని నేను నమ్మవలసివచ్చింది. ఇంక తెర సంగతి చెప్పనవసరంలేదు. అది మాత్రం దీర్ఘ చతురస్రాకారంలోనే వుంది. కానీ, శ్రీకృష్ణుడు తన పొట్టలో పద్నాలుగు లోకాలను దాచుకున్నట్టుగా. ఆ తెర తనలో చతుర్భుజం, పంచభుజి మొదలగు సైన్యాలు జామెట్రీ బొమ్మలన్నిటిని మచ్చుకు

ఒక్కొక్కటి చొప్పున దాచుకుంది. ఆట ప్రారంభం అయింది ఎనిమిదింటికి. తెరమీద బొమ్మలు చూస్తూవుంటే యీ పిక్చరు నేను తీసుకువచ్చినదేనా అనే అనుమానం నాకు కలిగింది. గాలికి తెర అటు యిటు వూగుతూవుంటే సత్యభామ నరకాసురునితో యుద్ధం చేస్తున్నట్టుగా లేదు, సరసాలాడుతున్నట్టుగా వుంది ఆ సినిమాహాలు. అమాయకులగు ప్రేక్షకులు చూస్తూంటే నాకు యెంతో ఆశ్చర్యంగా వుంది నాకు తెలీకుండానే ఆరురోజులు గడిచిపోయాయి శ్రీనుతో హాయిగా కాలక్షేపం చేశాను. ఆ చివరరోజు రాత్రి నాయుడుగారు హాలుదగ్గర తన సినిమా వ్యాపారం గూర్చి గంటసేపు బోరుకొట్టారు. నేను తాపీగా వింటూ జేబులోంచి సిగరెట్టు తీసి కొత్తగా వచ్చిన చిన్న అగ్గిపెట్టెతో వెలిగించి ఒక్క దమ్ము లాగాను.

'అదేంటండోయ్! ఈ అగ్గిపెట్టె చాలా చిన్నదిగా వుంది' నాయుడు ప్రక్కనున్న మరొక ఆసామి ఆశ్చర్యంగా నా చేతిలోని అగ్గిపెట్టెవైపు చూస్తూ అన్నాడు

'నేను నవ్వుతూ' యిది చాలా సింపుల్‌గా జేబులో పెట్టుకోవడానికి వీలుగావుంటుంది.' అన్నాను, వారి ఆశ్చర్యానికి ఆనందిస్తూ.

'యిలాంటివి యిక్కడ అసలు దొరకవు దొరికినా అగ్గిపెట్టెలు కొనటం చాలా తక్కువ' అన్నారు నాయుడుగారు. ఆయన కలెక్షను లెక్క చూసుకుని యింటికి వెళ్లిపోయాడు. నేను పన్నెండువరకు హాలు దగ్గరనే కూచుని యింటికి బయలుదేరాను. పున్నమినాటి వెన్నెల, చేతిలో సిగరెట్టు మనస్సుకు హుషారుగా వుండి తొందరగా అడుగులు వేస్తున్నాను.

'ఏమండీ!' అని యెవరో పిలుస్తూన్నట్టుగా వుంటే వెనక్కు తిరిగాను. ఎవరూ కనబడకపోవటంతో మళ్లీ నడక సాగించాను. ఈసారి దగ్గరగా వినిపించింది. అగి పరిసరాలు పరికించాను. చుట్టూ పొలాలు. అరఫర్లాంగుదూరంలో ఒక పూరి పాకా. ఆ పాకా ముందు యెవరో కదులుతున్నట్టుగా వుంటే బహుశా యెవరో రైతు అయివుంటాడని అటు దారి తీశాను. చేతిలో సిగరెట్టు వ్రేళ్లకు వెచ్చదనాన్నిస్తూవుంది. ఆ యింటిముందు నిలుచున్నాను.

'దీపం ఆరిపోయింది కాస్త వెలిగించరూ!' యెంతో ప్రార్థనాపూర్వకంగా మృదువుగా వినిపించింది ఒక స్త్రీ కంఠం! మల్లెపూలలాంటి తెల్లని చీర నల్లని జాకెట్టు పాలరాతి మెరుపులాంటి శరీరం యింటి కప్పులోంచి పడుతున్న వెన్నెలలో ఆమె కనిపిస్తూ వుంది వయస్సు పాతిక వుండవచ్చు. మొహం మాత్రం సరిగ్గా కనిపించటం లేదు

నేను మాటాడకుండా పాకెట్‌లోంచి అగ్గిపెట్టెతీసి ఒకపుల్ల వెలిగించాను. రివ్వున ఒక గాలి తెరవచ్చి మండేపుల్లను విసిరి కొట్టింది. మరొక పుల్ల తీసి నా రెండు చేతులను గూడుగా అమర్చాను గాలికి ఆరిపోకుండా! కానీ యెక్కడనుండివచ్చిందోగాని పెద్ద సుడిగాలి పెద్ద ఝుంకారంతో వచ్చింది, చేతిలో పుల్ల ఆరిపోయింది. అలానే మరి కొన్ని పుల్లలు వృధా అయిపోయాయి. నాకు విసుగు పుట్టింది. కానీ దీపం వెలిగితే ఆమె ముఖాన్ని పరిశీలించటానికి అవకాశం వుంటుందని మరికొన్ని పుల్లలను వృధా చేశాను

'గాలి వేస్తున్నట్టుగా వుంది లోపలకు వచ్చి వెలిగించండి!' ఆమె యీసారి యింకా మృదువుగా సన్నగా అంది. నేను పంచలోనికి అడుగుపెట్టి మరికొన్ని పుల్లలు వెలిగించాను నా ఓపికను పరీక్షిస్తున్నట్టుగా అవికూడా ఆరిపోయాయి. నా చేతిలోని సిగరెట్టు మాత్రం వ్రేళ్లను చురుక్కుమనిపించింది. ఆమె గలగల నవ్వుతూవుంది నా అసమర్థతను వెక్కిరించినట్టుగా. నేను కుంచించుకుపోయాను.

'మీరు రోజుకు యెన్ని సిగరెట్లు కాలుస్తూంటారు?'

ఆమె అడిగిన యీ వింత ప్రశ్నకు ఆశ్చర్యపోయి 'రెండు పెట్టెలు' అన్నాను.

ఆమె యింకా అందంగా నవ్వుతూ అంది. 'అయితే ,సిగరెట్టుకు యెన్ని పుల్లలు వెలిగిస్తారు?'

ఒక స్త్రీ నన్ను సవాలు చేస్తున్నట్టుగా అడుగుతూవుంటె నాకేకాదు యెవరికయినా పౌరుషం వస్తుంది. ఆమె యెత్తిపొడుపులకు నాకూ బాధ అనిపించటంలేదు. ఇంకా మాటాడితే బావుణ్ను అనిపించింది పైగా. అప్పటికే నా అగ్గిపెట్టెలో పుల్లలు రెండు మాత్రమే మిగిలాయి.

'ఈ గాలి చూడగా జగాన్నే చీకటిగా చేసేటట్టుగా వుంది. ఇప్పుడు వెలిగించండి.' అంటూ ఆమె ముందుకు వచ్చి తన పైట చెరగును నా మొహంమీదనుంచి జారేటట్టుగా విసురుతూ నా చేతులకు అడ్డం పెట్టింది. ఆమె చొరవకు నా శరీరంలో నెత్తురు ఆవేశంగా పొంగసాగింది. 'ఎవరీమె? ఎందుకిక్కడ ఒంటరిగా, యీ పాడు గుడిశెలో వుంది? ఈమె ప్రవర్తనకు అర్థంయేమిటి?' అని ఆలోచనలో పడ్డాను. ఒక పుల్లను చాలా జాగ్రత్తగా వెలిగించి చప్పున నా చేతులు గూడుగా అమర్చి సగం పుల్ల మండేవరకు పట్టుకుని చేతులు విప్పాను. ఆమె ఫక్కున నవ్వింది. ఆమె ముఖం నా చేతులకు దగ్గరగా వుంటంవల్ల ఆ మండే పుల్ల కాస్త ఆరిపోయింది. నాకు విపరీతంగా కోపం వచ్చింది. ఆమె యింకా నవ్వుతూనేవుంది.

'ఎందుకలా నవ్వుతావు ?' ఆమె నవ్వుతున్నందుకు నాకు కోపంలేదుగాని, ఆమె ముఖం యీసారి అయిన చూడటానికి అవకాశం కలగలేదనే విసుగువల్ల కోపంగా అన్నాను.

'మీకు కోపం వచ్చినట్టువుందే! పోనీ లేండి! దీపం లేకపోతే జగత్తు అంతటికీ 'వెన్నెలదీపం' వుందిగా! అంది నా కోపాన్ని గ్రహించి.

'ఎవరు నువ్వు? ఒంటరిగా యిక్కడ ఎందుకుంటున్నావు?' నిశితంగా చూస్తూ అడిగాను. ఆమె నవ్వటం ఆపుచేసి 'ఈ ప్రశ్న మీరు అడుగుతారని నాకు తెలుసు. అయిన నా కథ తెలుసుకోవాలని వుందా? నా జీవితం చాలా విచిత్రమయినది. రేపు యీ వూరిలో యెవర్ని అడిగినా చెపుతారు.' అంది.

'పోనీ పేరేమిటో తెలుసుకోవచ్చా?' అన్నాను.

'నాకు తెలీదు. ఈ వూరిలో నన్ను యేమని పిలుస్తారో కూడా నాకు తెలీదు. ఈ వూరివాళ్లను ఒకటి రెండుసార్లు తప్ప, యెక్కువసార్లు చూడలేదు. వారి గురించి నాకు తెలీకపోయినా నా గురించి వారికి పూర్తిగా తెలుసు'

ఆమె సమాధానాలతో ఆలోచనలో పడ్డాను.

'మీరు' యింతసేపూ నిలుచునేవున్నారు.

వెన్నెల దీపం

లోపలకు రండి!' అంటూ ఆమె తలుపు దాటి లోపలకు నడిచింది. ఆమెను వెంబడిస్తున్న నాకు తలుపు నా తలకు తగలటంతో 'అబ్బా' అంటూ వెనక్కు పడబోయాను. ఆమె గలగల నవ్వుతూ వచ్చి నన్ను పట్టుకుని 'క్షమించండి దీపంలేదు' అంది. నేను బాధపడుతూవుంటే కనీసం జాలి అయినా చూపకుండా సెలయేరులా నవ్వుతూవుంటే నాలో రేగిన కోపం బాధ యెగిరిపోయాయి. ఆమె శరీరస్పర్శకు నా శరీరం జలదరించసాగింది ఆమె తలుపు తెరవగానే లోపలకు నడిచాను. ఆమె చూపిన మంచంమీద కూచుని చుట్టూ పరికించసాగాను. చుట్టూ మట్టిగోడలు ఇంటికప్పు పై భాగం తాటాకులు లేకపోవటంలో లోనికి వెన్నెల పడుతూవుంది ఆమె మొహం మీద వెన్నెలపడితె పరిశీలించుదామనివుంది. కానీ నా ప్రయత్నం ఆమె కనిపెట్టినట్టుగా ఆమె నీడలో కూచుంది. ఇలాంటి శిధిలావస్థలో వున్న యీ యింటిలో ఆమె ఒంటరిగా యెలా యెందుకు వుంటుందో నాకు భయం ఆశ్చర్యం కలుగసాగాయి.

'నాకో సహాయం చేయగలరా?' అంది ఆమె.

'ఏమిటో చెప్పండి! నావల్ల జరిగేదయితే చేస్తాను.' అన్నాను ఆమె యేమి కోరుతుందా అని. 'నాకు మద్రాసువెళ్ళి అక్కడ సినీమాలలో నటించాలనివుంది. అందుకు మీరు సహాయం చేయండి' అంది

ఆమె కోర్కె నాకు ఆశ్చర్యం కలిగించలేదు. సహజంగా చాలామంది అమ్మాయిలు నన్ను అలా అడగటం నా వృత్తిరీత్యా అనుభవమే! కానీ ఆ పరిశ్రమ అంత మంచిది కాకపోవటంవలన చూస్తూ చూస్తూ అమాయికులయిన అమ్మాయిలు అందులో నాశనమవటం నా కిష్టంలేదు.

'ఆ పరిశ్రమ అంత మంచిదిగాదు. నీవు అందులో ప్రవేశించటం నాకు యేమాత్రం యిష్టంలేదు. నీకు మరోసహాయం కావాలంటే చేయగలను' అన్నాను.

కానీ ఆమెకు నా సమాధానం రుచించలేదు. 'మీరు నే నడిగిన సహాయం చేయగలిగితే చేయండి. మిగతా విషయాలు అనవసరం. మీరీ సహాయం తప్పక చేయగలరని ఆశించాను. ఇది కూడా తీరేలా లేదు. నా జీవితం యెప్పుడూ అంతే అందుతుందనుకున్న ఆశాఫలం అందకుండానే పోతూ వుంది. అది నా దురదృష్టం!' ఆమె అంత నిరాశలోను కూడా లేత చిగుళ్ళ కదలికలా నవ్వసాగింది సన్నగా!

ఆమె అంతగా అడుగుతూంటే నా సమర్థతను యెందుకు దాచుకోవాలానిపించింది. 'మీకు అంతగా వెళ్ళాలని వుంటే మీక్కావలసిన సహాయం చేస్తాను మద్రాసులో నాకు తెలిసిన నిర్మాత వున్నాడు. అతనికి వుత్తరం వ్రాసి యిస్తాను. తీసుకు వెళ్ళండి' అన్నాను.

ఆమె 'నిజంగానా...' అంటూ నవ్వసాగింది ఆమెకు నవ్వటం తప్ప యేం తెలీనట్టు వుంది ఆనందంలో అదే నవ్వు... కోపంలో అదే నవ్వు...ఆశలో అదే నవ్వు... నిరాశలో అదే నవ్వు. ఇంత విచిత్రమైన మనిషిని నే నెన్నడూ యెక్కడా చూడలేదు. జేబులో పెన్ను కాగితం తీశాను.

'అక్కడ చీకటిగా వుంది. ఇక్కడకు రండి వెన్నెల దీపం వుంది.' అందామె.

నేను మాటాడకుండా పైనుంచి పడుతున్న వెన్నెల వెలుగు క్రింద కూచుని 'మీ పేరు చెప్పండి?' అన్నాను వుత్తరం వ్రాయటానికి వుపక్రమిస్తూ.

'నా పేరు అంత ముఖ్యమా?' అయితే మీ యిష్టం వచ్చిన పేరు పెట్టండి?' అంది.

ఇంక లాభంలేదని వుత్తరం పూర్తిచేసి ఆమెకు ఇచ్చాను.

'మీ ఫోటో ఒకటి యివ్వండి! నాకు మీ గుర్తుగాను వుంటుంది, మీ మిత్రునికి చూపించటానికి వుంటుంది.' అంది. నేను కాస్సేపు తటపటాయించి చివరకు యిచ్చాను. కనీసం నాకు కృతజ్ఞత అయిన చెప్పకుండా వుత్తరం, ఫోటో దగ్గరలోవున్న ఒక కొయ్యపెట్టిలోవుంచి నా దగ్గరకు వచ్చింది. 'మీరు చేసినదానికి ప్రతిఫలంగా యివి మీ దగ్గర వుంచండి.' అంటూ ఐదువందరూపాయల నోట్లు నా కివ్వబోయిందామె.

'అదేమిటి సహాయానికి ప్రతిఫలం ఎందుకు? ప్రతిఫలం యిస్తే అది సహాయం అనిపించుకోదు' అన్నాను తెల్లబోతూ!

'మద్రాసులో నా అదృష్టం బావుండి వెళ్ళినపని అవుతే అది నిజమయిన సహా


కుసుమ-కోమలం
Himalaya Bouquet Snow
Himalaya Bouquet Snow
కుసుమం వంటి కోమలం పూబంతి వంటి సౌందర్యం. హిమాలయా బుకే స్నో వల్ల మీ చర్మ సౌందర్యం అంత మనోహరం. దాని మృదులత మీ చర్మాన్ని మునుపటికంటె అతి కోమలంగా వుంచుతుంది...పట్టు వంటి కోమలం, సౌరభము ఎంతో చక్కగా అంటి యుంటుంది కూడా. ఆ పరిమళమేమో!
కోమలం, సౌమ్యం, దివ్యం.
కుసుమం వంటి కోమలం, పూబంతి వంటి సౌందర్యం......
...అట్టి మనోహరమైన చర్మసౌందర్యం కోసం
హిమాలయా బుకే స్నో
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి.

యం అనిపించుకుంటుంది. కాకపోతే మీ వృధా శ్రమ అవుతుంది. మీ శ్రమకు ప్రతిఫలంగా వుంచుకోండి! నా అదృష్టం బాగా వుండి అవకాశంవస్తే మీ మిత్రుని పేర యీ డబ్బు నాకు పంపండి' అంది.

మాటాడకుండా అవి అందుకున్నాను. ఇంతవరకు నా ముందే నిలుచుంది. ఆమె ముఖాన్ని పరిశీలించకపోయినందుకు నాకు అసంతృప్తిగానే వుంది సిగరెట్టు తీసినోట్లో వుంచి చివరకు మిగిలిన అగ్గిపుల్లను తీసి వెలిగించాను భగ్గుమని మండింది. నేను సిగరెట్టు ముట్టిస్తున్నట్టుగా నటిస్తూ మండేపుల్లను ఆమె మొహం దగ్గర పెట్టాను. ఆమె గప్పున నోటితో ఆర్పేసి నవ్వ సాగింది, నా ప్రయత్నాన్ని కోర్కెను కనిపెట్టి. ఛరున కోపం వచ్చింది నాకు. ఈసారి ఆమె నవ్వుతూ వుంటే నాకు భయం వేయసాగింది. ఆ నవ్వు యింతకు ముందులా లేదు. చుట్టూ వెన్నెలవాన.. మధ్యన జుట్టును విరబోసుకున్న మర్రిచెట్టులా పూరిల్లు...మర్రిచెట్టుపై కూచున్న దేవతలా యీమె... పగిలిన గోడలు...శిథిలావస్థలో వున్న పాక... ఎందుకో నాకు భయం వేయసాగింది. వెళదామని లేచి నిలుచున్నాను.

'వెళుతున్నారా అప్పుడే?' అంది.

'రేపు కలుసుకుంటాను.'

'రేపు మీకు కనిపించను. ఈ రాత్రితో యీ ప్రదేశానికే స్వస్తి చెప్పబోతున్నాను.'

వెన్నెలదీపం

'అయితే మద్రాసువచ్చి కల్సుకుంటాను' అంటూ అక్కడనుండి బయలుదేరాను. ఇంటికి వచ్చి పరుపుమీద వాలిపోయాను ఆమె ఆలోచనతో నాకు నిద్రరావటంలేదు ఆమె యిచ్చిన ఐదువందలరూపాయలు నాకు మనశ్శాంతిని కలిగించటంలేదు. నేను వెంటనే ఒక కవరులో పెట్టి వుంచాను నా మిత్రునికి పంపటానికి. ఆమె చరిత్ర యేమిటో శ్రీనివాసులుద్వారా సేకరించా లనుకున్నాను. టైము చూస్తే అప్పుడే ఒంటిగంట అయింది. శ్రీను అక్కడకు వచ్చాడు సిగరెట్టు వెలిగించుకోవటానికి కాసేపు అవి యివీ మాటాడుకున్నాము. అంతలోకే నాయుడుగారు అక్కడకువచ్చి నా బాక్సులు నాకు అందించి కంట్రాక్టు ప్రకారం డబ్బు గూడా యిచ్చేసి వెళ్ళిపోయారు. నేను వుదయం నిద్రలేచేసరికి గదిబయట కోలాహలంగా వుంది. నాయుడుగారి హోలు రాత్రి తగల బడిపోయిందట. శ్రీనివాసులు చెప్పాడు. 'రాత్రి రెండవ ఆట కాగానే హోలుకు నిప్పు యెవరో ఒకామె అంటించిందట.'

'ఆమె యెవరో తెలీదా' అడిగాను.

'చాలామంది వెంబడించారుట, కానీ ఆమె దొరకలేదట. నాయుడు అంటాడూ అదంతా మంజుల చేసినపనే అంటున్నాడు.'

'ఆమె యెవరు?' కుతూహలంగా అడిగాను.

'అదొక పెద్ద గాధలే! నాయుడు యీ హోలు కట్టించి పదేళ్ళయింది. బాగానే సంపాదించాడు. ఒక సినిమా కూడా తీద్దామనుకున్నాడు. ఒకసారి పట్నం వెళ్ళి తన సినిమాలో ఛాన్సు యిస్తానని చెప్పి ఒక అమ్మాయిని తీసుకువచ్చాడు. అంతలో నాయుడుకు పంటల్లో నష్టం రావటంవల్ల సినిమా ప్రయత్నం మానుకున్నాడు. కానీ ఆమెను విడిచిపెట్టలేదు ఆమె నిజం గ్రహించి తనను యింటిదగ్గర దిగ విడిచి పెట్టమని లేదా సినిమాలో చేర్చమని బతిమిలాడుకుంది. కానీ అతను ఆమెను విడిచిపెట్టక యెటూ పోకుండా కట్టుదిట్టం చేశాడు. ఆమె తను సినిమాలో నటించాలనే కోర్కెతో తన తల్లిదండ్రులను ఎదిరించి వచ్చింది. కానీ అది నెరవేరలేదు. పైగా తన శీలం అతనివల్ల కలుషితం అయిపోయింది అంతే! ఆ మరునాడే వురి పోసుకుని చనిపోయింది.' శ్రీనివాసులు ఆగాడు

అతను చెప్పిన గాధ నాకు చాలా బాధ కలిగించింది. నాయుడు నా కలా కనిపించ లేదు. మానవుల్లో అలాంటి వ్యక్తిత్వం భగవంతుడు యెందుకు సృష్టించా డనిపించింది నాకు.

శ్రీనివాసులు మళ్ళీ ప్రారంభించాడు. 'ఆమె అసలు పేరు మంగ! నాయుడే 'మంజుల' అని మార్చాడు. హోలుకు పూరికీ మధ్య పాడుపడిన పూరి పాక వుంది చూశావా అదే ఆమె యిల్లు!'


శ్రీనివాసులు చెపుతూంటే నేను నిర్ఘాంత పోయాను. 'వూరవతల పూరిల్లేనా' అరిచా నేమో గట్టిగా.

'ఆఁ అదేనోయ్! ఏదీ అగ్గిపెట్టె యిలా తే సిగరెట్టు ముట్టించాలి.' అన్నాడు.

'లేదు. పెట్టె అయిపోయింది.' అన్నాను రాత్రి సంఘటన గుర్తుకు తెచ్చుకుంటూ.

'అరె! అప్పుడే యెలా అయిపోయిందోయ్! రాత్రేగా కొత్త పెట్టె తీశావు. కొంపదీసి నీవు రాత్రి ఆ పూరింటిలోకి వెళ్ళలేదుగదా!' అన్నాడు నన్ను అనుమానంగా చూస్తూ.

'వెళ్ళాను ఆమె నన్ను పిలిచింది.' శ్రీను గభరాగా కుర్చీలోంచి లేచాడు. 'నేను అనుకున్నదంతా అయిందన్న మాట! ఆ



విషయం నీకు చెప్పుదామనుకున్నాను అయితే దీపం వెలిగించమన్న దన్నమాట!'

'అవును.'

'పుల్లలన్నీ వెలిగించావు గదూ! అన్నీ ఆరిపోయాయి గదూ!'

'అవు నవును.' ఆశ్చర్యంగా అన్నాను.

'వెంటనే తిరిగి వచ్చేసి వుంటావు.'

'లేదు! చాలా సేపు మాటాడాను.' ఈసారి శ్రీను ఆశ్చర్యపోయాడు రాత్రి జరిగిందంతా చెప్పాను. అతను నమ్మనట్టుగా నావేపు చూశాడు. 'నిజం శ్రీనూ! ఆమె నిజంగా చనిపోయి వుంటే నే నిచ్చిన వుత్తరం, ఫోటో అక్కడే వుంటాయి వెళదాం పద!' అంటూ యిద్దరం వరుగెత్తాము. ఆ యింటిని చూసి మేం నిర్ఘాంతపోయాము. అది పూర్తిగా కాలిపోయి వుంది రాత్రి హోలు తగలబడినపుడే అది కూడా తగలబడిపోయిందట, అక్కడెవరో చెప్పారు. తలుపులు సగం కాలి వున్నాయి. ఇద్దరం లోపలకు అడుగు పెట్టాము. ఎదురుగా కొయ్యపెట్టె! నే నిచ్చిన వుత్తరం ఫోటో అందులోనే ఆమె వుంచింది కానీ ఆశ్చర్యం యేమిటంటే ఆ పెట్టె కూడా పూర్తిగా కాలిపోయివుంది ఆ కాలిన బొగ్గులన్నీ నెట్టాను. నిర్ఘాంతపోయాను ఆ బొగ్గుల మధ్య నా వుత్తరం, ఫోటో వున్నాయి నేను అర్థం కాక శ్రీనుసు చూశాను. శ్రీను నా వైపు చూస్తూ అన్నాడు. 'చూడు మిత్రమా! రాత్రి నీకు జరిగిన సంఘటనలు లాంటివి యీ గ్రామంలో చాలామందికి జరిగాయి. ఆమె సినిమా పిచ్చిలో చనిపోయింది గాబట్టి నిన్ను సినిమాలో చేర్పించమని అడిగి వుంటుంది' శ్రీను అంటుంటే ఆశ్చర్యంగా వుంది. రాత్రి ఆమె యిచ్చిన నోట్లు గుర్తుకు వచ్చి పర్సులోవున్న కవరు తెరిచాను. ఆశ్చర్యం! అవి లేవు'

నా చర్యలకు శ్రీనివాసులు పకపక నవ్వసాగాడు. 'మిత్రమా! నీకు ఆశ్చర్యం కలిగించేది మరొక విషయం! అటు చూడు!' అన్నాడు. అటు చూశాను. ముందు వున్న అగ్గిపుల్లలు' నన్ను వెక్కిరించాయి.

లెస్లీ బెయిన్ బ్రిడ్జి విహరించే "దిగంబర ప్రపంచం"

'నేను దిగంబరవాదిని' అంటాడు లెస్లీ బెయిన్ బ్రిడ్జి. కుండ పగలగొట్టినట్టు అట్లా మాటాడడమే అతని ప్రత్యేకత.

అవును మరి! 'హెల్త్ అండ్ ఎఫిషియన్సీ' పత్రిక సంపాదకుడు దిగంబరవాది కాక మరేమవుతాడూ? మరయితే లెస్లీ బెయిన్ బ్రిడ్జ్ ప్రత్యేకతేమిటి? — దిగంబరవాదినని అంగీకరించడమే.

ప్రకృతి వాదులమని చెప్పుకునేవారు కొంతమందుంటారు. ఇంగ్లీషులో 'నేచరలిస్ట్స్ అనే మాటయే 'నేచురిస్ట్' అని భ్రమించే పొరపాటున్నది. కానీ నేచురలిస్ట్ లంటే ఎగిరే పక్షులను పరిశీలించేవారు సీతాకోకచిలుకలను పట్టుకునేవారు. ఇటువంటివారిని దిగంబర వాదులుగా అభివర్ణించితే పాపం వారికి చాలా బాధ కలుగుతుంది. సహజమే గదా! ప్రకృతివాదుల వాదనలో ప్రత్యేకత ఉన్నది — వంటిమీద దుస్తులేమీ లేకుండా తిరిగే పద్ధతికంటె ప్రకృతిని పరిశీలించేపద్ధతి సరసంగా వుంటుందంటారు. వాస్తవానికి దిగంబర పద్ధతికీ ప్రకృతిపద్ధతికీ తేడా యేమీలేదు.

ఈ రెండు మతాలవారూ కూడా పొరపాటుపడుతున్నారని లెస్లీ బెయిన్ బ్రిడ్జి అంటాడు. 'దుస్తులు ఒక బెడద. శరీరాన్ని కప్పివేస్తయ్' అని వీరు చెబుతారు. గాలీ వెలుతురూ ఎంత ఎక్కువగా శరీరానికి అందితే అంత ఆరోగ్యంగా వుంటుందంటారు. కానీ యీ వాదన సరయినది కాదు? అతనంటారా?' అని ప్రశ్నిస్తాడు ఈ సంపాదకుడు. ఇంకా యిట్లా చెప్పాడు బ్రిటన్ వాతావరణం సంగతే తీసుకోండి ఈ దిగంబరవాదుల వాదన ఈ దేశంలో చెల్లుతుందా? అదంతా యేమీలేదు. తమ విపరీతాలను కప్పిపుచ్చుకునేందుకే యీ డొంక తిరుగుడు తిరుగుడు కారణాలన్నింటినీ సృష్టిస్తున్నారు.

మరి ఎందుకూ?

'వంటిమీద ఆచ్ఛాదనమేమీ లేకుండా దిగంబరంగా నగ్నంగా వుంటే హాయిగా వుంటుంది వీళ్ళకు. సంతోషంగా వుంటుంది. ఆ సంగతి గ్రహించలేదు వారు. వారికే తెలియదేమో కూడా. శరీరంలో కండరాలన్నీ — మాంసం ముద్దలన్నీ కనిపిస్తూంటే వాళ్ళకు సంతోషంగా వుంటుందంటాను నేను.'

ఇదేదో చెయ్యరాని పని అనే దురభిప్రాయంలేని కొద్దిమందిలో బెయిన్ బ్రిడ్జి ఒకడు. 'సిగ్గు' అనే న్యూనతా భావంనుంచి విముక్తిపొందిన మనిషి బెయిన్ బ్రిడ్జి.

ఈ 'సిగ్గు'దాస్యంనుంచి 'దిగంబరవాదులు బయటపడలేదంటాడు బెయిన్ బ్రిడ్జి నిజమే కావచ్చు. కానీ దిగంబరత్వమనేది. సభ్యతకు విరుద్ధం కాదా? ఎబ్బెట్టుగా కనిపించదా? సభ్యతా సమాజంలో ఇదో విపరీతంగా, వికృతంగా ఉండదా? విచిత్రమేమిటంటే దిగంబరులను చూడడానికి ఇష్టపడేవారూ, తాము దిగంబరులుగా వుంటే హాయిగా వుంటుందనుకునేవారూ సమాజంలో చాలామంది ఉంటారు — కానీ ఎవరూ బహిరంగంగా అంగీకరించరు.


'దానికి కారణం వారికి గట్టి నమ్మకం లేకపోవడమే. తాము దిగంబరవాదులమని ఇతరులకు తెలిస్తే తమకు చెడు జరుగుతుందని వాళ్లు భయపడుతున్నారు! కానీ నిజం అది కాదు' అంటాడు బెయిన్ బ్రిడ్జి.

మరి వారికేమి కావాలని అడిగితే 'దుస్తులేవీ లేకుండా నగ్నంగా వుంటేనే తమకు ఎక్కువ హాయిగా వుంటుందన్నీ, తమ అవయవాల సొంపు ఇచ్చే ఆనందాన్ని ఇతరులతో పంచుకుంటేనే తమకు హాయిగా వుంటుందనీ బహిరంగంగా అంగీకరించగల ధైర్యం వీరికి ఉండాలి' అంటారు బెయిన్ బ్రిడ్జి.

ఇదొక సంస్కృతి

దిగంబరంగా వుండేపద్ధతివల్ల కలిగే ప్రయోజనాలేమిటని అడిగితే బెయిన్ బ్రిడ్జి ఇట్లా చెప్పాడు 'ఇదో సంస్కృతి. నిజం. నమ్మండి. వంటిమీద ఆచ్ఛాదన మేమీలేని ఒక స్త్రీని ఒక పురుషుడు చూడడం, దిగంబరుడైన పురుషుణ్ని స్త్రీ చూడడమనేది ఆ సంస్కృతిలో చాలా చిన్న భాగాలు మాత్రమే.'

దిగంబరత్వంవల్ల సమాజంపట్ల సరయిన దృష్టి, వైఖరీ అలవడుతవి. విశేషించి స్త్రీ పురుష సంబంధాల సమస్యపట్ల



నేరయిన వైఖరి అలవడుతుంది. ఇందుకు ఒక ఉదాహరణ. మామూలు పద్ధతిలో పెండ్లి చేసుకున్న భార్యాభర్తలకంటె దిగంబరపద్ధతిలో పెండ్లి చేసుకున్న భార్యాభర్తలు ఎక్కువ హాయిగా వుంటున్నారు—వారి సంసార జీవితం ఎక్కువ ఆనందదాయకంగా వున్నది.

'చీకట్లో—ముసుగులాట ప్రేమాయణానికి స్వస్తి చెబుతుంది దిగంబరపద్ధతి చీకట్లో ప్రేమాయణం ఎంతమంది మహిళలకు ఇష్టమో చెప్పలేము. ఇట్లా ప్రేమాయణం సాగించడం ఓరకం నేరమేమో! ఎందుచేతనంటే ప్రేమాయణంలో కూడా 'చూడడము' అవసరమే'

లెస్లీ బెయిన్ బ్రిడ్జి జననం ఇండియాలో తండ్రి ఆంగ్లేయుడు. తల్లి ఐరిష్ మహిళ.

విదేశ వ్యవహారాలశాఖలో ఉద్యోగంతో బెయిన్ బ్రిడ్జి జీవితం ప్రారంభమైనది. మధ్యప్రాచ్యంలో కొన్ని సంవత్సరాలున్నాడు. కానీ తృప్తి కలిగించలేదు ఆ ఉద్యోగాలు. బరువు ఎత్తే పోటీలలో పాల్గొన్నాడు. ఆఖరికి మిస్టర్ యూనివర్స్ పోటీలలో పాల్గొన్నాడు.

బెయిన్ బ్రిడ్జి దిగంబరుల క్లబ్‌లకు వెళ్ళివస్తూంటాడు. సెలవులలో వెస్ట్‌కౌంటీ దిగంబరుల హోటల్‌కు వెళ్తాడు. వయస్సు 42 సంవత్సరాలు. చాలామంది మహిళలు చుట్టూ తిరుగుతున్నా ఇంతవరకూ పెండ్లి చేసుకోలేదు. ఇట్లా చెప్తాడు.

'పాపబుద్ధి, పాపభీతి కలుగకుండా, ప్రేమాయణం సాగించాలనే కోరిక కలక్కుండా ఒక యువతి నగ్న శరీరంలోని ఎత్తుపల్లాలనూ, సొంపులనూ, అందచందాలను—పరిశీలించడం చాలా సంతోషం కలిగిస్తుంది. వచ్చిన చిక్కేమిటంటే—నగ్నంగా వున్న స్త్రీని మగవాడు చూడడం పాపమనీ, నగ్నంగా వున్న పురుషుణ్ణి స్త్రీ చూడడం పాపమనీ నూరిపోశారు. ఈ కారణంగా స్త్రీ పురుష సంబంధాల కథ అంతా గాడి తప్పిపోతున్నది. రక్తి విరక్తిగా మారిపోతున్నది.

'దిగంబర పద్ధతిలో యీ విపరీతాలకు ఆస్కారం ఉండదు. దిగంబరులతో కాలక్షేపంచేసే సందర్భాలలో ఒక మహిళకు నేను చాలా సన్నిహితుణ్ణి కావచ్చు. కొంత వ్యవహారం జరిగినా జరగవచ్చు. కానీ అదేదో పెద్ద నేరమన్న సంభ్రమం కలగదు నాకు.

'దిగంబరులుగా కలుసుకునే స్త్రీ పురుషులు ఒకరిమీద మరొకరు పడిపోతారని చాలామంది అనుకుంటారు. కానీ అటువంటిదేమీ జరగదు. సంసార జీవితానుభూతి పొందడానికి సమయ సందర్భాలుంటవి. ఇంట్లో చాటుగా చేయవలసిన పని అది.'

ఇట్లా స్త్రీ పురుషులందరూ బ్రిటన్ బీచ్‌లలో నిర్భయంగా విహరించగలగడానికి వీలైన పరిస్థితులు మరో 50 సంవత్సరాల తరువాత వస్తాయేమోనంటారు బెయిన్ బ్రిడ్జి. ఇదీ దిగంబర నాగరకత కథ—అపోసంస్కారం! అదో ప్రపంచం. వి. ఎస్. అవధాని

మట్టిబొమ్మలు

సీరియల్



తాడిగిరి పోతరాజు

జరిగిన కథ

వెంకట్రామయ్యగారు వో హైస్కూలు సంస్థాపకులు. ఆయన కుమారుడు మధు. వారింట్లో పెరిగిన అనాధ ప్రసాద్. ఆ స్కూల్లో పనిచేసే హెడ్మాష్టరు కామయ్య ఆయనకు అప్తమిత్రులు. పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నికల్లో ప్రత్యర్థి వర్గంలోని కామయ్యమాష్టారి మీద శివరామయ్య నిందలుమోపి, స్కూల్లోనుంచి తొలగిస్తాడు. కర్తవ్యాన్ని గుర్తుతెచ్చుకుని శారదను ప్రసాద్‌తో వివాహానికి అంగీకరించమంటాడు కామయ్య. మధు శారదను తనతో వచ్చెయ్యమని ప్రాధేయపడతాడు. శారద ప్రయాణానికి సిద్ధమవుతుండగా ప్రసాద్ వస్తాడు అంతా అర్థంచేసుకున్న ప్రసాద్ శారదను మధుదగ్గరికి చేర్చడానికి బస్సుఎక్కిస్తాడు. ప్రసాద్ ఇల్లు విడిచి వెళ్లిపోతాడు.

26

ఉ. తను వయసుకు చిన్న పిల్లయినా, అంతా అవగాహన చేసికొంది. కొన్ని దశాబ్దాల తరబడిగా జీవితం వెళ్లదీసికొంటూన్న పెద్దవాళ్ళకు అనుభవంకాని, ఎన్నో విశేషాలు ఎందరివో అంతర్మర్మగాలూ— అనుభవాలూ— ఆ పసి హృదయం హృదయస్థమం చేసుకొంది.

తన తండ్రి యెవరినైతే ఎక్కువగా ప్రేమించాడో, తననే ఎక్కువగా ద్వేషించుకొంటున్నాడిప్పుడు.

తన అక్కయ్యపట్ల చెప్పలేని పగ.

అవ్యక్తమైన కసి— కానీ కసి తీర్చుకొనే అవకాశం లేదు. అందువలన తాను ఆ కోపానికి గురికావల్సివస్తోంది తరుచు. తన అక్కయ్యకు బదులు తాను శిక్ష అనుభవిస్తోంది. తన అక్కయ్య— 'ప్రసాద్'— 'మధు'— ఒక్కొక్కరే తన కళ్ళ ముందు తిరగసాగారు. వాళ్ళందరి మధ్య తాను గడిపిన తియ్యటి రోజులు స్ఫురించసాగాయి.

అంతలోనే—'అమ్మా, భానూ'' అంటూ ఆయన వెతుక్కుంటూ లోనికొచ్చాడు.

'ఏడుస్తున్నావా...తల్లీ...'

తను వంటగదిలో ఆ మూలన చెక్కపెట్టెపై కూర్చుంది. తండ్రిని చూసి తను తత్తరపాటుతో చెంపలపై కన్నీటిని తుడుచుకుని లేచి నిలబడింది.

'లేదు, నాన్నా...' ఆమె కంఠం పెగలించుకొని అంది.

ఆయన ముఖం విచారగ్రస్తమైంది. ఏకాంతంలో చీకటిలో కూర్చొని అనాధలా కుళ్ళి కుళ్ళి ఏడుస్తూన్న కూతుర్ని చూసి ఆ వృద్ధుని గుండె తరుక్కుపోయింది. దుఃఖావేశంతో ఒక్క ఉదుటున ఆమెను కౌగిలించుకొని శిరస్సును తన గుండెలపై చేర్చుకొని విలపించసాగాడు.

'నిన్ను కాలేజీకి పంపించనని ఏడుస్తున్నావా?... ఏడవకు...నీవు చూస్తున్నావుగా తల్లీ పరిస్థితులు—నావద్ద మిగిలిందేముందమ్మా...నీవు చదువుకొచ్చేసరికి డబ్బంతా వృధా చేశాను. నిన్ను ఎన్నడూ సుఖపెట్టలేదు... నీకు పుట్టినప్పటినుండీ కష్టాలే అమ్మా... దానికిలా చదువు చెప్పించలేదు... అలాంటి బట్టలు కూడా నీకు కొనలేదు... దేవుడు నన్ను క్షమించడు తల్లీ...'

క్షణం క్రిందట క్రోధావేశాలతో శివమెత్తి విజృంభించిన మనిషీ—ఇప్పుడు ఆడకూతురుకంటే అన్యాయంగా ఏడ్వసాగాడు.

అతని చెంపలపైనుండి జారిన అశ్రువులు ఆమె తల్లో ఇంకిపోసాగాయి.

'నాన్నా...' ఆమె తండ్రిని కుదిపింది.

'నేను—నీకు నాన్నను కానమ్మా...అలా పిలవకు...'

'నాన్నా...' ఎందుకలా బాధపడతారు ... అప్పుడు మీకు ఉద్యోగముంది. దానితో పాటు డబ్బూ ఉంది... ఇప్పుడు మనం చితికిపోయ్యాం...అక్కయ్య అదృష్టవంతురాలు... తనకు అలా జరిగింది... మీరు బాధపడకండి నాన్నా...' ఊరడించడానికి ప్రయత్నించింది.

'అదికాదమ్మా...నీకు చదువు చెప్పించాలనీ, నిన్నొక ఇంటిదాన్ని చెయ్యాలని గానీ ఆలోచించి డబ్బు దాచాల్సింది తల్లీ...నిన్ను 'అది చదివిస్తుంద'ని పొరబడ్డాను తల్లీ... నన్ను క్షమించు...' చిన్నపిల్లవానిలా వలవలా ఏడుస్తూ—ఒక్కొక్క మాట— ఆగి ఆగి పలుకసాగాడు.

తన కుమార్తెను ప్రాణప్రదంగా ప్రేమించాడు — ఎన్నో ఆశలు నిలుపుకొన్నాడు.తను చక్కగా చదువుకొని. ఉద్యోగంలో ప్రవేశించి, వృద్ధాప్యంలో తనకు చేయూత నిస్తుందని ఆశించాడే కానీ— తన గౌరవ మర్యాలను మంటగలిపి, అలా లేచిపోతుందని కలలోకూడ అనుకోలేదు.

మానని 'కాన్సర్ వ్యాధి'లా ఆ అవమానాలూ— ఆవేదనలూ ఆయన గుండెల్లో పేరుకుపోయ్యాయి.

ఆ అమ్మాయి తలపైకెత్తి తండ్రి ముఖంలోకి చూసింది.

ఆయన గాజు కళ్ళలో ఎన్నో వ్యథలు జీర్ణించుకు పొయ్యాయి.

'ఆ విషయాలు మరచిపోండి నాన్నా... జీవితంలో మళ్ళీ కొత్తరోజు లొస్తాయి...'

'ఇక రావు తల్లీ...ఇక ఆ ఆశలేదు... మన యిల్లు సర్వనాశనంచేసిందది — అది నా కూతురు కాదు...నీవే...నీ వొక్కదానివే నా బిడ్డవు... నీ వొక్కర్తివే తల్లీ......' మరింత గాఢంగా తనను గుండెలపై హత్తుకొన్నాడు.

నైరాశ్యంతో. అవమానంతో వెత్తు

రోదుతున్న ఆతని హృదయంలో ఎక్కడో మారుమూలన తన చిన్న కూతురు పట్ల అణగిపోయిన ప్రేమ వాత్సల్యం... మనః కవాటాలు ఛేదించుకొని పొంగిపొర్లింది— ఆ నిముషం.

* * *

ఊరంతా మాటుమణిగింది.

నూనె లేని 'బెడ్‌రూమ్' లాంపు వత్తి గిలి పడుకోటానికి ప్రయత్నిస్తోంది. మృత్యుశయ్యమీద విలవిలా తన్నుకొంటున్న ప్రాణిలా, రెపరెపలాడుతోంది. మసక మసక కాంతిలో భీతిగొలిపే ప్రశాంతత ఆ ఇల్లంతా ఆవరించింది. ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ మంచం 'కిర్రు' మని శబ్దం చేసింది.

ప్రయాసతో ఒక శరీరం మంచంపై లేచి కూర్చుంది. రెండు క్షణాలు మౌనం. భారంగా వంగి మంచంక్రింద ఏదో వస్తువు కోసం తడుముకొన్నాయి చేతులు. ఏదీ అందుబాటులో లేదు. 'ఉస్సురు' మంటూ నిట్టూర్పు విడిచింది.

'అమ్మా... భానూ'... ఆ కంఠం పిలిచింది.

సమాధానం లేదు.

మళ్ళీ పిలువలేదు ఆ గొంతు. ఆశరీరం రెండడుగులు ముందుకు కదిలింది. కాళ్ళకు స్పర్శ తగిలింది. చేతికర్ర వంగి అందుకొంది ఆ ఆకారం. దాని ఆసరాతో మరో నాల్గడుగులు ముందుకు కదిలి దీపం వత్తి పెద్దది చేసింది ఆ శరీరం వణకుతున్న చేతితో.

'గుప్పున' ఇంత వెలుగు ఆ ముఖంపై పడింది. వెలుగు చూడలేక కనురెప్పలు బాధగా మూసికొన్నాయి ఒక్క క్షణం.

దవడ ఎముకలు పొడుచుకొస్తున్న శుష్కవదనం. అర్ధశతాబ్దపు అనుభవాలను ధృవపరిచే పాలిపోయిన విశాలమైన నుదురు. గుంటలు పడి పీక్కుపోయిన కళ్ళు—సన్నగా పొడుగాటి ముక్కు, గిజిగాని గూడులా పెరుగుతున్న ఆ గడ్డం అస్పష్టంగా కనిపిస్తున్నాయి.

ప్రసరిస్తున్న ఆ దీపపు వెలుగు సహాయంతో చూపు ప్రక్కకు మరల్చాడు. చెంతనే చాప మీద ముడుచుకు పడుకుంది భాను. అతుకులు వేసిన చాలీచాలని ఓ చీర కప్పుకొంది. నిద్రపోతున్న ఆ పిల్ల కాళ్ళూ చేతులూ చలికి ఒణుకుతున్నాయి.

తన పై కప్పుకొన్న చిరుగుల శాలువ



మట్టి బొమ్మలు

తీసి ఆ యువతిపై ప్రేమతో కప్పి తలనిమిరాడు. 'పిచ్చి తల్లీ' — అన్నాడు. దీర్ఘంగా ఆ పిల్లకేసి చూసి కాళ్ల వద్ద కాలువా పర్చాడు. వెళ్లి వీధివాకిలి తలుపు తీసి బజార్లో అడుగు పెట్టాడు.

ప్రక్క ఇంటి నుండి గోడ గడియారం పది గంటలు వినిపించింది.

ఆవరించిన చీకటిని చీలుస్తూ 'దిక్కు దిక్కు' మంటూ పంచాయితీ దీపస్తంభం వీధిలో నిలబడి ఉంది. ఆశ్రయంలేని కుక్క పిల్లలు 'కుయ్యో' మంటూ ఆ స్తంభం ప్రక్కనే గొయ్యితీసి పడుకొంటున్నాయి. ఆ కుటిలమైన ఇరుకు మార్గంలో నడిచే బాటసారులకు సక్రమ మార్గాన్ని చూపుతోంది. వెలుగు నిమిత్తంలేని వాళ్లు దాని చిమ్నీ అద్దం పగులకొట్టారు. దాని హృదయం సహస్రధా ముక్కలైపోయింది నల్లగా తుప్పుపట్టిన రేకులమీదుగా బొట్లు బొట్లుగా కన్నీరు కారుస్తోంది. దీపపు కాంతిలో స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. కొన్ని క్షుద్రజీవులు. వాటిని తినటానికై 'తెల్ల బల్లి' ఆ చిమ్నీ అద్దంపై 'వలస' ఏర్పరచుకొంది.

ఆ వృద్ధుడు రెండడుగులు దీపంకేసి వేశాడు.

ఈదురోమంటూ చలిగాలి ఉధృతంగా వీచసాగింది. దీపస్తంభం గజగజలాడింది. చిమ్నీ వాకిలి తలుపు అటూ ఇటూ కొట్టుకొంది.

అతని ఎడమచెయ్యి స్తంభాన్ని గట్టిగా పట్టుకొంది. కుడిచెయ్యి నిర్లక్ష్యంగా నిర్జీవంగా చిరిగిన లాల్చీనుండి వ్రేలాడుతోంది. బలంగా గాలి వీచింది. ఎంగిలాకులు లేచి, కొత్త ప్రదేశాలకు పయనం సాగించాయి.

దీపం ఆరిపోయింది. బల్లి అతని చేతి మీదుగా క్రిందకు దూకింది. కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి ఒక్కసారే అలుముకున్నది. క్రమేపి ఈదురుగాలి నెమ్మళించింది. చెయ్యి పైకెత్తి దీపాన్ని తడిమి చూశాడు. పగిలిన దాని హృదయపు ముక్కలన్నీ చల్లగా తగిలాయి.

వెలుగు నిమిత్తం లేకుండ ముందుకు కదిలాడు. గతుకుల్లోపడి లేస్తూన్న అతని కుంటి కాలులా, గత జీవితపు స్మృతుల్లో పడిలేస్తోంది అతని మనసు.

వీధి మలుపు తిరిగాడు.

వీధిమలుపులో గిలకలబావి. అది ఊరికంతటికీ మంచి నీళ్లబావి. బావి లోపల, కప్పపిల్లల 'బెక—బెకలు'— కీచురాళ్ల శబ్దం అవిరామంగా వినవస్తోంది. బావిగట్టు మీద నిర్భయంగా 'దయ్యంలా' కూలబడ్డాడు.

పెద్ద కోలాహలం. కళ్లముందు కనిపించసాగింది. ఊళ్లో ఉన్న పెద్దరెడ్డి— చిన్నరెడ్డి, కరణం— మునసబు— అందరూ మీసాలు దువ్వుకొంటూ కన్నెర్రచేసి, కర్రలు చేతబట్టి తనమీద కొస్తున్నారు.

'ఏం పంతులూ,— ఈ గడ్డమీద మా మాటకు ఎదురు చెప్పే వాడివి నీ వొక్కడివే బయల్దేరావ్? నీకు గుండెలుంటే బావిలో చేదవేయించు చూస్తాను'...అన్నాడు మునసబు మీసం మీద చెయ్యివేసికుంటూ.

'మా తాతముత్తవ్వల కాడ్నించి వస్తూన్న ఆచారాన్ని కాదని — గుగ్గిళ్ల... గాడిదనూ ఒక గాటకట్టేస్తావా!... మాల మాదిగల చేతి నీళ్లు తాగిస్తావన్న మాట మాకు. నీకు ఎంతధయిర్నం —'

ఒక వయస్సు మళ్లిన ఆసామి గర్జిస్తున్నాడు మురుగులు పైకి తీసకొంటూ.

మాల మాదిగలు కడవలూ—చేదలూ తీసికొని నిల్చున్నారు బావిగట్టు క్రింద — దొరలు రక్తం కళ్ల జూస్తారేమోనని భయపడి పోతున్నారు వాళ్లు.

'అసలు — పంతుల్ని — బావిగట్టు మీద నుండి లాగండో' — ఒకడరుస్తున్నాడు.

'పొగరుబోతు వెధవ — రెండచ్చరం ముక్కలు నేరవటంతోనే పనయిపోయినట్టొంట వాడికి జాతిలేదని మనకూ కూడ లేదనుకొంటున్నాడు కాబోలు!' ఒక ఆసామీ చుట్ట కొరుక్కొంటూ ప్రసంగిస్తున్నాడు.

పంతులు నిస్సహాయుడై నిలబడ్డాడు.

అంతలో జీప్‌కారు హారన్ ప్రయోగించుకొంటూ వచ్చింది. కలెక్టరు దిగాడు. పోలీసులు బావికేసి నడిచారు.

ప్రత్యర్థులంతా ఒకళ్లనొకళ్లు త్రొక్కుకుంటూ పోతున్నారు. మాలమాదిగలు మంచి నీళ్లు తోడుకొంటున్నారు. పంతులుగారి మొహంపై దరహాసం మెరిసింది.

బావివెంత నున్న మురుగు కాలువలో తుంగ బొట్టికలు కొరుకుతోంది ఒక పంది

మట్టి బొమ్మలు

దాని సంతానంతో. రెండు కుక్కలు దాన్ని కవ్విస్తున్నాయి. ఆత్మరక్షణకై అది 'ఫ్ఫ' పెట్టుకొంటూ సంతానసమేతంగా కదలిపోతోంది.

బావిగట్టుమీద కూర్చున్న అతని కళ్ళ ముందు దృశ్యాలు చెరగిపోయ్యాయి గట్టుమీద నుంచి లేచి ఒక్కసారి నిట్టూర్చాడు. పొగమంచు, నిశీథ జగత్తును చుట్టివేయ సాగింది. బాధలూ, అనుభవాలూ అతన్ని చుట్టివేయసాగాయి.

వీధులన్నీ దాటి ఊరి బయటకొచ్చాడు. నల్లని చెట్ల గుబుర్లలోంచి, రణరంగంలో పరాజయం పొందిన యుద్ధభటునిలా, ఎర్రగా — నెత్తురు ముద్దలా పైకొస్తున్నాడు చంద్రుడు. చంద్రకాంతిలో నల్లగా హైస్కూలు భవనపు ఉపరితలం కన్పిస్తోంది.

అతను సూటిగా స్కూలువద్దకు చరచరా నడిచాడు. తాళంవేసిఉన్న గేటు ఇనుపచువ్వల మధ్యగా తలపెట్టి లోపలకు తొంగిచూడసాగాడు. వెన్నెల భవనాన్ని తాకుతోంది. ఆయన దృష్టి భవనపు గదులన్నిటిలోకీ ప్రవేశిస్తోంది.

'గణ-గణ' గంట కొడుతున్నారు క్షణంలో విద్యార్థులు కోలాహలంగా అటూ ఇటూ పరుగెత్తుతున్నారు. 'బిలబిల' మంటూ క్లాసు రూమ్సులోకి చొరబడుతున్నారు. తను క్లాసు రూములో ప్రవేశిస్తున్నాడు. పిల్లలందరూ వినయంగా లేచినిలబడి 'నమస్తే' అంటున్నారు చేతులు జోడించి. తను పాఠాలు చెబుతున్నాడు భావిభారతదేశానికి విజ్ఞాన జ్యోత్స్నలను వెలిగించటానికి శ్రమిస్తున్నాడు. పెళ్ళిపందిరిలా నిత్య నూతనంగా శోభించే ఆ బడిలో తను సంతోషంతో పచార్లు చేస్తున్నాడు.

పాఠశాల వార్షికోత్సవం జరుగుతోంది. రంగు రంగుల కాగితాలు — తోరణాలు కట్టారు—విద్యాశాఖాధికారి ఇంకా కొందరు అతిథులొచ్చారు. వారితో తను కరచాలనం చేస్తున్నాడు—తను నాటిన పొగడచెట్టు—గుత్తులుగుత్తులుగా పువ్వులు రాల్చుతోంది. ఆ ఏకాంత నిశీథంలో సువాసనలు విరజిమ్ముతోంది గుప్పున వచ్చే ఆ సువాసన ఆఘ్రాణిస్తూ చిరునవ్వుతో అటుకేసి చూశాడు.

అదిగో... ఆ పూలమొక్కను తాను నాటుకొన్నాడు.

కమ్మని పరిమళం వెదజల్లే పూలతో విరియబూసింది ఆ తీగె. పువ్వులకోసమై చేతులు జాచాడు. రెండుచేతులూ గేటు చువ్వలమధ్య ఇరుక్కుపోయ్యాయి కోపం వచ్చిందతనికి. గేటు పట్టుకొని రెండు ఊపులు ఊపాడు గేటు అటూ—ఇటూ ఊగి అచంచలంగా నిలబడింది. అతను చుట్టూ కలయచూసుకున్నాడు. ఎవర్నో పిలవబోయ్యాడు ఎవ్వరూ లేరు. విద్యార్థులు లేరు—రంగు కాగితాలు—తోరణాలు, అంతా అదృశ్యమైపోయింది.

రోడ్డుమీద స్కూలు ప్రక్కగా లారీ వెళ్తున్న శబ్దం—గేటుమీద కాంతివంతమైన వెలుగు—వెలుగులో చువ్వలు పట్టుకొన్న అతను—ఖైదీలా అతనినీడ నేలపైబడి వికృతంగా వ్యాపించింది.

వెను తిరిగి చూశాడు.

దూసుకొస్తోంది శరవేగంతో లారీ—ప్రకాశవంతమైన వెలుగు ఆతని కళ్ళు మూసింది దృష్టి ప్రక్కకు తిప్పుకొన్నాడు.

గేటు ప్రక్కనున్న సిమ్మెంటు స్థంభంలో చలువరాయి పొదగబడిఉంది చలువరాతిమీద చెక్కిన అక్షరాలు మిలమిలా మెరసిపోతున్నాయి వెలుగులో 'భవననిర్మాణానికి ఏభైవేలు విరాళమిచ్చిన దాత—స్కూలు కమిటీ శాశ్వత కార్యదర్శి — పంచాయితీబోర్డు అధ్యక్షులు — శ్రీ. శ్రీ...శ్రీ శివరామయ్యగారు.

'దాత దయా దాక్షిణ్యాలు లేని పశువు. నన్ను దొంగంటాడా? హైస్కూలుకి వసూలు చేసిన డబ్బు తిన్నానా నేను. వాడొక అప్రాచ్యపు వెధవ వాడు చెప్పిన మాటల్లో నమ్మకం పెట్టుకొని నన్ను ఉద్యోగలోనుండి తీసివేస్తాడా?... చూస్తాను. ఇన్నిసంవత్సరాలనుండి పని చేస్తూంటే నేను.. నిన్నగాక మొన్న వచ్చిన వాడంటే ఇంత విలువ...రోగ్...' పళ్ళు పటపట కొరికాడు

లారీ దూసుకుపోయింది. గుడ్డివెన్నెలలో బాట తెలియక చాదమామ కారుమబ్బుల్లో చిక్కుకున్నాడు.

సైడు కాలువపై వంతెన—దాని ప్రక్క ఆకులురాలి మోడు వారినచెట్టు దాని వితవైభవాన్ని తలంచుకొని ఏడుస్తోంది. ఎముకలు కొరికే చలిగాలికి తాళలేక చెటు

మీదనున్న గుడ్లగూబ శరీరం గగు ర్పొడిచేలా అరుస్తోంది.

సీరియస్‌గా ఆ చలువరాతివద్దకు నడిచాడు గుప్పిళ్లు బిగపట్టి 'ఊ' అంటూ చలువ రాతికేసి చూశాడు. రాతిమీద అక్షరాలు వెక్కిరించాయి.

'ఏం పంతులూ ?'

'పంతులు — నీడి గంజి త్రాగి బతుకు తున్నట్టు' ... 'మర్యాదతేని పశువు'—విధి లింపుతో చూశాడు ఆ రాతికేసి.

'బాగా ఆలోచించుకో ఇద్దరాడ పిల్లలు కలవాడివి. మా మాటకు నీవు విలువిస్తే ముందుముందు మా వలన ఎంతో మేలు కలుగుతుంది'...శివరామయ్య కంఠం పలుకు తోంది.

పంతులు ముభావంగా కూర్చున్నాడు.

అధికారదర్పం—ధనహంకారం మార్మోగు తున్నాయి ఆ మాటల్లో.

'ఈ ఊరిలో మొదటికాన్నించి—మాదే పైచెయ్యి--ఇస్కోలు నెంబర్లుగా గానీ—మునసబు గిరిగానీ ఈ రోజువరకూ మేమే చలాయించుకొంటున్నాం ఇప్పుడీ పంచాయితీ ప్రెసిడెంటు పెత్తనం మా లమాదిగల మూలకంగా ఆ మురాకు పోతుందంటే మా తల తెగనరికినట్టుంటుందంటే నమ్మ పంతు లూ'...ఒక అజ్ఞానపుకంఠం పట్టుదలను ప్రకటిస్తోంది

'ఎవరిపట్ల గౌరవాభిమానాలుంటే వారికే ఓటిస్తారు. ఇందులో నా ప్రమేయ మేముంది'— పంతులుగారి సమాధానం.

'నాదేముందంటే అంత తేలిగ్గా గడిచే యవహారం కాదు కామయ్యగారూ!.. మీ ఉద్యోగం మీ పిల్లల బాగోగులూ మా చేతుల్లో ఉన్నాయన్న విషయం మరచి పోతున్నారు— 'పింఛను' పుచ్చుకోవాల్సిన ఈ వయస్సులో మీకు మరొక ఉద్యోగం దొరకట మనేది'...శివరామయ్య కంఠం శ్రేతిక జీవి తపు విలువలను హెచ్చరిస్తోంది.

'పెళ్లి కెదిగిన ఇద్దరాడపిల్లలను ఇంట్లో పెట్టుకొని—ఏం పంతులూ ? నీ మాటే మాటగానీ మా మాట చెారనివ్వవు—ఇప్పుడు మా మాట కాదని రేపు వాళ్లకు ఏ మాన్యాలమ్మి పెళ్లిళ్లు చేస్తావంట'....

'అసలివంతా కాదు పంతులూ!... మాల మాదిగలకు నీవు చెప్పి మాకు వాళ్ల ఓట్లు వేయించకపోతే—ఈ తూరి పెసిడెంటుపదవి మా మురాకు రాదు... ఏటో మా మనిషి వని ఈ యవ్వారం నీ ద్వారా తేల్చుకోవా లనుకొంటున్నాం.'

ఆ మాటలు పలుకుతున్న పెదవులు చుట్టలు త్రాగుతున్నాయి. చుట్ట పొగ గాలిలో తేలుతోంది. ఆ పొగలో పంతులు గారి ఆశయాలు తేలుతున్నాయి. ఆర్థిక పరిస్థితుల ప్రభావం అతని స్థిరసంకల్పాన్ని దెబ్బ కొడుతోంది.. జారిపోతూన్న నైతిక బలాన్ని మళ్లీ పుంజుకున్నాడు.

'కష్టాలనూ, ఆర్థిక దుస్థితినీ అవ కాశంగా తీసికొని ఇతరులను మీ పనులకై వినియోగించుకోకండి అది చాలా తుచ్ఛ మైన మార్గం. మీ సహాయాన్నాశించి మాలమాదిగల ఓట్లు మీ కిమ్మని ప్రచారం చేసే అధోగతికి నే నింకా దిగజారలేదు. డబ్బు కాశించి నా వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టుకొనేటంత అధముణ్ణికా'నని చివ్వున లేచి ఉత్తరీయం భుజాన వేసికొని బయటికి నడిచాడు.

'పొగరు—ఏమి చూసుకోనో ఈబర్రు... చూద్దాం...ఆ ఉద్యోగం కాస్తా ఊడబెరికితే కుక్కలా రావాలి మన కాళ్లవద్దకు...' శివరామయ్య ధనాతిశయంతో పలికాడు.

'రాస్కెల్స్ . ఉద్యోగంకోసం వాళ్ళ కాళ్ళా వేళ్ళా పడతాననుకొన్నారు. కాబోలు...'కసిగా చలువరాతికేసి చూశాడు—అతను.


'పరీక్షలకు నిలువబడినప్పుడే మన ఆశ యాలకు విలువనాన్నా'...పరిస్థితులకు తల ఒగ్గిపోతే మనకూ, సాధారణ మానవునికీ బేధమేముంది. నమ్మినసత్యానికి బలి గావించ బడ్డప్పుడే జన్మ సార్థకతగానీ, ఆర్థిక విజ యాలూ, సన్మానాలూ—జన్మ సార్థకతను నిరూపించే కొలతబద్దలు కావని మీరే చెప్పారు....అయినా మీ రీ వయస్సులో ఉద్యోగంచేసి మమ్మలను పోషించాలా...బి. యస్. సీ వరకూ చదువు చెప్పించారు ఇక మన ఇంటిబాధ్యత నాపై ఉంచి మీరు నిశ్చింతగా ఉండండి నాన్న. నేను మీ పెద్ద కొడుకును కదూ?'...సన్నగా ఒక యువతి కంఠం వినిపించింది.

'అవునమ్మా ..నీవు నా బంగారు కొండవు కదూ?'...నీపై ఆశలు పెట్టుకొనే ఏమాత్రం చలించలేదు – తల్లీ ..మూర్ఖులు .. నీపాటికూడ తెలియదమ్మా వాళ్లకు... ఏళ్లొండగనే సరా! అమ్మా'... పెద్దదాని ముహంలో దరహాసం పొడ చూపింది. తన్మయత్వంతో కళ్లు మూసికొన్నాడు. మళ్ళీ తెరచి చూశాడు.

ఎవరూ కన్పించటంలేదు.

'నాన్న . నా . న్న'...పిడికిలి గట్టిగా పట్టుకొని పళ్లు కొరుక్కున్నాడు. నాలుక తెగింది రక్తపుబొట్లు ఒక్కొక్కటే లాల్చి మీద పడుతున్నాయి. ఆవేశం కలిగింది. రక్తం ఉద్వేగంతో ప్రవహించేసరికి శరీరం నిలువలేకపోయింది. ఎంతేనపై కూల బడ్డాడు.

(ఇంకా ఉంది)



ఒకకారం విపరీతం

తాగునీటి చెరువులో ఈత, మునక

అలహాబాదులో 16 తేదీన వానలకు ఓ భవనం కొంచెం కూలి, దానికింద తలదాచుకోడానికి నించున్న వారి తలమీద పడింది. నలుగురు వెంటనే చనిపోయారు. ఓ యిరవై మందికి తీవ్రగాయాల తగిలాయి బొంబాయిలో త్రాగునీటి చెరువులో ఈతకొట్టబోయి, ఐదుగురు పిల్లలు ఈతరాక, మునిగి మొన్న తొమ్మిదో తేదీన చనిపోయారు. పైగ అది 'త్రాగునీటి చెరువు' ఆ ప్రదేశంలో యీత నిషేధం అని రాశారట కూడాను.

* * *

ఈట్వా దగ్గర (ఢిల్లీ) సెంగర్ నది మీద వంతెన కూలిపోయి మరణించిన వారిసంఖ్య అయిదే అని ఆ 'శాఖ' ప్రకటిస్తే, "కానేకాదు. చనిపోయిన వారు నూటపాతికకు పైగనే" అని ఓ స్థానిక పత్రిక విలేఖరి ఖండించాడట. ఆ 'శాఖ'ల వారికన్నా ఆ విషయాల్లో ఆసక్తి వున్నవారే ఎక్కువ విషయాలు సేకరించగలరు

నాజరాబాద్ (రాజస్థాన్) లో రోడ్డు మీద కనబడిన ఒక వస్తువును తీసిన ఫలితంగా యిద్దరు చనిపోయారు అది ఒక బాంబుట! సిసితియ్యడంతోనే పేలి తీసిన వ్యక్తి తునాతునకలై ఎగిరిపోయాడట. మిగతా అయిదుగురికి తీవ్రగాయాలు తగిలాయనీ, ఆ బాంబు అసలక్కడికి ఎలా వచ్చిందో ఆరాలు తీస్తున్నామనీ ప్రభుత్వం ప్రకటించింది.

సెప్టెంబరు 18 తేదీన ఆహారంతో కుక్కగొడుగులను తిన్న ఫలితంగా సివ్హాలో ఓ కుటుంబంలో ఏడుగురు చనిపోయారు.

రామరావణయుద్ధమా

కతివాకల (మద్రాసు) లో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై జన్మదినోత్సవ సందర్భంలో, ద్రావిడమున్నేట్ర కజగంవారు విజృంభించి కాంగ్రెస్ వారిని, వారి యిళ్ళను నాశనం చేశారట. పచ్చి అనే కాంగ్రెసువ్యక్తిని, ఆరుముగంఅనే వ్యక్తినీ చితక్కొట్టి, వాళ్ల రక్తంఆగది నిండా గోడలకూ పులిమి యిల్లంతా సామానంతా విరక్కొట్టి పారేశారట మానవునిలో దాక్కుని, నిద్రబోతున్న రాక్షసత్వం మేల్కొని విజృంభిస్తే వేరే దారుణాలక్కరలేదు.

కలకత్తాలో ఒక థియేటరులో 'తారలు' అంతా కలిసిచేస్తున్న నాటకం చూడ అవకాశంలేని ఓ వెయ్యిమంది ప్రేక్షకుల వుత్సాహం వుద్రిక్తంగ మారిందట. వాళ్ళు రాళ్ళూరప్పలూ, సోడాబుడ్లూ విసిరి నానా భీభత్సమూ చేసి, పోలీసులను రెచ్చగొట్టారు. ఫలితం 'నష్టం' మనదేగా!

దాబోలి అనే వూళ్లో ఒక జైన్ గుడికి పూజకు వెళ్ళిన ఎనమండుగురు ధనికులను 'పూర్గ్లపింగ్' బందిపోటు దళం ఎత్తుకుపోయి, విడుదల చేయాలంటే చాలా ఎక్కువ ధనం యివ్వాలి అని వాళ్ళ వాళ్ళకు తెలియజేశారట. భయంకరమైన యీదళం ఎలా, ఎక్కడ నుంచి వస్తుందో ప్రజలకే గాక ప్రభుత్వానికి కూడా తెలీదట. ఈ ఘోరం సెప్టెంబరు 18వ జరిగింది.

ఆడదొంగ అబలా?

21 ఏళ్ళ—ఇరవై రెండేళ్ళ అతిలోక సుందరి, నవనాగరిక యువతి ఒకామె బొంబాయి నగరంలో ఒక యింటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేస్తుండగ పట్టుబడింది ఆమె ఆ రకమైన దొంగతనాలను లోగడ చాలా చేసిందట. స్త్రీలను అబలలుగ పుస్తకాల్లో చదువుకుని ఆనందించాల్సిందేనా!

ఇంతకీ గాంధీకాడా?

"నేనూ మనిషినే! నాకూ పెళ్లి చేసుకోవాలని కోర్కె వుంటుంది. 'గాంధి మహాత్ముని' విగ్రహం మార్చి అక్కడ ఆయన పోలికలుండే మంచి విగ్రహము పెడ్తే నేను సుఖంగ వివాహం చేసుకుంటాను" అని సుబ్బరాజన్ అనే ఆయన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకు ఒక లేఖ వ్రాశారట మద్రాసు మెరీనా బీచ్‌లో గాంధి విగ్రహం 'పోలిక లేదనీ, అది మార్చిచేసేవరకూ తాను వివాహంచేసుకోననీ తీవ్రంగా శపథం పట్టాడట. అనాటినుంచీ కనీసం గడ్డం గూడా గీసుకోలేదాయన — పాపం!!

ముద్దులో మరణం!

ఇటలీలో ఒక కాలేజీలో ప్రేయసీ ప్రియులు ఎవరూ లేకుండా అటూ యిటూ చూసి, చటుక్కున ముద్దు పెట్టుకున్నారట. అయితే ప్రియురాలు తన ప్రియుని ముద్దు విడకుండానే ప్రాణాలు కోల్పోయింది. ఆమెకు అసలు గుండె జబ్బు, గట్టిగా హత్తుకోడంవల్ల ఏర్పడిన వుద్రేకంలో గుండె ఆగిపోయిందని నిపుణులు అన్నారు. ముద్దుకు చావా! విపరీతం!

ఏట్లోకి బస్సు...

కటక్‌లో ఓ కాలవలో ఆగిపోయిన బస్సును ప్రయాణీకులంతా దిగి, తోసి, మళ్లీ ఎక్కేలోగా ఆ కాలవలోకి వుప్పెనగా నీరొచ్చి, మొత్తం ప్రయాణీకులంతా (మొన్న 20 వ తేదీన) కొట్టుకుపోయారట.

* * *

పదిహేడో తేదీన పట్టపగలు నడిరోడ్డుమీద (ఫైజ్ బాద్ అనేవూళ్లో) నడిచిపోతున్న ఆచార్య రామ్ లక్ష్మన్ అనే ఆయన్ని ఎవరో ఆగంతకులు హఠాత్తుగా వచ్చి దారుణంగ చంపి పారిపోయారట.


* * *

న్యూయార్క్‌లో ఒక యింట్లో ఒక పెట్టి సోదాచేస్తే మూడు పిల్లల శవాలు దొరికాయట. ముగ్గురు పిల్లలూ చనిపోయి యీనాటికి పలభై ఏళ్ళయ్యిందనీ, శరీరంలో మాంసం అవీ తీసి కుళ్ళిపోకుండా వాటిని తిరిగి కుట్టారనీ నిపుణులు అనుమానించారు. 1920, 22, 23 సంవత్సరాల దినపత్రికల కాగితాల్లో ఆ మూడు శవాలూ చుట్టి వున్నాయట. ఆ యింటి యజమాని తన కేమీ తెలీదనీ, ఆ పెట్టె తన భార్యదనీ, ఆమె 1954 లో చనిపోయిందనీ, ఇవ్వాళదాకా ఆ పెట్టె జోలికే పోలేదనీ గోల పెట్టాడట.

సినిమా నటుడికి ప్రమాదం

'నవ్ యార్ తెరియుమా' (నేనెవరో తెలుసా) అనే సినిమా షూటింగ్‌లో ఉపయోగించిన తుపాకి లోంచి వచ్చిన బాస్పటం మండి, అనుకున్న దానికన్నా ఎదురుగా వున్న కథానాయకుడు జయశంకర్ ముఖమంతా కాల్చేసిందట. కళ్ళు పోలేదు. అంతవరకూ అదృష్టం అన్నారు.

—ప్రాణాపాయుడు.



LITQUIZ NO. 23

Rs. 26,000

FIRST PRIZE **Rs. 13,000**

RUNNERS-UP UP TO 4 ERRORS **Rs. 7,000** | MINIQUIZ UP TO 2 ERRORS **Rs. 5,000**

FAMINE RELIEF FUND: Rs. 1,000

ఆఖరు ముగింపు తేది: **12—10—67.**
సొల్యూషన్ భారత్ జ్యోతిలో*: 15-10-67.
ఫలితాలు భారత్ జ్యోతిలో*: 29-10-67.
* సొల్యూషన్ వెంటనే పొందుటకు 6 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను. *లిట్ క్విజ్ వీక్లీ 10సంచికలకు రు.2 పంపవలెను.* విగా ఎంట్రీలను 11-10-67 బుధవారమునాడు కూడా పంపవచ్చును. కాని వాటిని ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపవలెను.

—— లిట్ క్విజ్ నెం. 23 అధికార ఎంట్రీ ఫారము ——

ADDRESS

LITQUIZ No 23, ALANKAR, BALARAM ST., BOMBAY-7(WB)

షరా:- (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో రెండవకూపన్ కొట్టివేయుండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీఫారమునకు జతపరచవలెను. M O రసీదు లేని ఎంట్రీ నిరాకరింపబడును. (4) I.P.O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 23, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1	Re. 1	
1	BEAUTY	UNITY
2	DUTY	HUMANITY
3	EDUCATION	RELIGION
4	EQUALITY	LIBLRTY
5	EQUITY	HARMONY
6	FEARFUL	RESENTFUL
7	HFLPLESS	RECKLESS
8	IDEALS	IDEAS
9	IGNORANCE	INTOLERANCE
10	IRRELIGIOUS	IRRESPONSIBLE
11	LIFE	NATURE
12	POTENTIALLY	TRULY
13	PURITY	TRANQUILLITY
14	RESPECT	RFST
15	SELFLESSNESS	TRUTHFULNESS
16	UNEASY	UNHAPPY
17	UNSTEADY	UNWORTHY

2	Re. 1	
1	BEAUTY	UNITY
2	DU1Y	HUMANITY
3	EDUCATION	RELIGION
4	EQUALITY	LIBERTY
5	EQUITY	HARMONY
6	FEARFUL	RESENTFUL
7	HELPLESS	RECKLESS
8	IDLALS	IDEAS
9	IGNORANCE	INTOLERANCE
10	IRRELIGIOUS	IRRESPONSIBLE
11	LIFE	NATURE
12	POTENTIALLY	TRULY
13	PURITY	TRANQUILLITY
14	RESPECT	REST
15	SELFLESSNESS	TRUTHFULNESS
16	UNEASY	UNHAPPY
17	UNSTEADY	UNWORTHY

SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE

MiniQuiz

10 CLUES FREE COUPON

NO. 23

BEAUTY	UNITY	IDEALS	IDEAS
DUTY	HUMANITY	LIFE	NATURE
EQUALITY	LIBERTY	RESPECT	REST
FEARFUL	RESENTFUL	UNEASY	UNHAPPY
HELPLESS	RECKLESS	UNSTEADY	UNWORTHY

23
(ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/- ఈ పూర్తి ఎంట్రీ ఫారం ఎంట్రీ ఫీజు రు. 2/- M.O. రసీదు/ I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను.
వాటి నెం. ....

CAPITAL LETTERS

NAME..

ADDRESS..

....

—— ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను ——

17 CLUES

1. The art of Ajanta unfolds the secret of the **Beauty/ Unity** of all existence
2. It is love for **Duty / Humanity** which makes one forget one's self
3. No **Education / Religion** is of real value without a philosophy of life.
4. Political **Equality / Liberty**, without social and economic equality, becomes a farce.
5. Religious freedom and social **Equity / Harmony** are infact, the two foundations on which the secularity of the Indian tate is based
6. If we really have faith in God and in His infinite power and goodness we can never feel **Fearful / Resentful** about anything.
7. In our weakness we are no doubt often quite **Helpless / Reckless.**
8. People do not embrace new **Ideals / Ideas** all at once
9. Why is there so much persecution if God is one? Because of the **Ignorance/ Intolerance** of His believers.
10. The modern man is **Irreligious / Irresponsible**, seeking pleasure for selfish purposes
11. Most certainly we do want facts and not fiction to slove the enigma of **Life / Nature** '
12. Every one of us is like God, eternal immortal, and '**Potentially / Truly** divine.
13. Inner **Purity / Tranquillity** is achieved by complete self-abnegation, as by it we free ourselves from all selfish and personal desires.
14. There is no **Respect / Rest** for slaves
15. Simplicity is the highest stage of **Selflessness / Truthfulness** and is a sublime trait
16. It is a tragedy that the more advanced is a state the more insecure and **Uneasy / Unhappy** are its people.
17. Iswara the ever pure and ever bright is ever and everywhere present but cannot be properly reflected in our minds if they are impure or **Unsteady / Unworthy.**

గమనిక : పై క్లూలు గ్రంథకర్తలు, రచయితల పుస్తకముల నుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు రచయితల పేర్లు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

విమానం నుంచి వెండితెరకు నటి శైలశ్రీ



రచయిత్రి కూడా

రెండున్నేర ఏళ్ల క్రితం సినిమా రంగ ప్రవేశం చేసిన శైలశ్రీ దక్షిణాదిన గల చిదంబరంలో జన్మించింది. పెరుగుదల అంతా ఉత్తర భారతంలో చండీఘర్, ఢిల్లీ మొదలైనచోట్ల. ఈ అమ్మాయి బెంగుళూర్ మహారాణీ కాలేజీ విద్యార్థిని. బి. యస్ సి. పాసయింది.

డిగ్రీ తీసుకున్న తర్వాత బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌లో ఎయిర్‌హోస్టెస్‌గా చేరింది. 14 మాసాల పాటు ఆ ఉద్యోగాన్ని నిర్వహించింది. బి. ఓ. ఏ. సి. సంస్థలో పని చేస్తూనే ప్రపంచంలో గల ముఖ్య నగరాలను సందర్శించింది. ఈ విమాన సుందరి వెండి తెరకెలా ఎక్కిందంటే-అదొక తమాషా కథ.




లలితకళలన్నిటిలో ప్రవేశం ఉంది.

శైలశ్రీకి నటి ఎం. వి. రాజమ్మగారు తెలుసు. సెలవు రోజుల్లో ఆమెను వెళ్లి కలుస్తూండేది శైలశ్రీ. రాజమ్మగారి ద్వారా ఒక మళయాళ చిత్రంలో బుక్ అయింది. ఆ మళయాళ చిత్రం రషెస్ చూసి దర్శకుడు శ్రీధర్ తాను అప్పుడు నిర్మిస్తున్న 'వెణ్ణీర్ అడయ్' చిత్రంలోకి తీసుకున్నారు. అలా వరసగా నాలుగైదు చిత్రాల్లో నటించే అవకాశాలు రాగానే — చిత్ర పరిశ్రమలో స్థిరపడే సూచనలు కనిపించి ఉద్యోగం నుంచి తప్పుకుంది.

నిర్దోషి, భామా విజయం చిత్రాలలో నాట్యం చేసిన శైలశ్రీ—'నిండు మనసులు' చిత్రంలో కొత్తనటుడు సంతోష్‌కుమార్ పక్కన నటించింది కూడా. ఇప్పుడు అంబికా పిక్చర్స్‌వారి తెలుగు చిత్రంలోను, 'జై జవాన్—జై కిసాన్' హిందీ చిత్రంలోను, అరడజనుకుపైగా తమిళ చిత్రాల్లోను, కొన్ని కన్నడ చిత్రాలలోను నటిస్తున్నది.

శైలశ్రీకి లలిత కళలన్నిటిలోను ప్రవేశం వున్నది. సంగీత విద్వాంసుల కుటుంబంలో పుట్టింది, శాస్త్రీయ సంగీతంలో ఎంతో కృషి చేసింది. మంచి గొంతు ఉంది. బాగా పాడుతుంది. వీణ చక్కగా వాయిస్తుంది. అనేక నృత్య నాటికలను స్వయంగా కంపోజ్ చేసింది. నాట్యంలో



నాట్యంలో ఎంతో అనుభవం

ఎంతో అనుభవం గడించింది. ఈమె ఇంగ్లీషు, తమిళ భాషల్లో రాసిన అనేక చిన్న కథలు, కవిత్వం వివిధ పత్రికల్లో ప్రచురించబడినవి.

చదువు, సంస్కారం పుష్కలంగా వున్న శైలశ్రీకి భరతనాట్యం, ఓరియంటల్ నృత్యాల నుంచి ఆధునిక పాశ్చాత్య నృత్యాలన్నిటిలోను ఎంతో నేర్పు వుంది. వచ్చే నెలలో మద్రాసులోని అన్నామలై మన్రమ్‌లో నృత్య ప్రదర్శనలు యివ్వబోతున్నది.

ఎల్. విజయలక్ష్మి ఫీచర్స్, మూవ్‌మెంట్స్ ఈ అమ్మాయిలో కనిపిస్తున్నవి. ఆ స్థానాన్ని భర్తీ చేయగల నటీ నర్తకి శైలశ్రీ. 1968 ఆమెకి బిజీ ఇయర్ అవుతుంది.

వ్యాసం: మోహన్‌కుమార్

ఫొటోలు: ప్రభాకర్ ●

చిత్రలహరి

'ఏమి స్వామీ, కృష్ణ శ(ర్మా - షాటు ఎమ్మనా?' అడిగింది కాంచన, మేకప్ పూర్తి చేసుకువచ్చి...లేత పసుపు పచ్చ రంగు జాకెట్టుమీద, అదే రంగుచీర ఎంబ్రాయిడరీ చేసింది వేసుకుని ఎంతో అందంగా, ఉషారుగా కనిపించిందామె హీరో కృష్ణ కూడా మేకప్‌తో సిద్ధంగావున్నాడు 'వచ్చునుగాని, కొంచెము లేటగును. వేచి యుండవలెను' అన్నాడతను కాంచన ప్రశ్నకు సమాధానంగా. అంతలో అసోసియేట్ డైరెక్టర్ సత్యనారాయణ అక్కడికి వచ్చి 'ఇంకా సయం లేచినిం చోవలెను అన్నారు కాదు...పదండి, వెళదాం:' అంటూ లాన్‌లోకి తీసుకువెళ్లారాయన. డైరెక్టర్ త్రిలోక్‌చందర్ తియ్యబోయేషాట్‌కి ప్లానింగ్ చేస్తున్నారు. అలానే ఏ. వి. యం. స్టూడియోలో షూటింగ్ హడావిడి కూడా ఏ. వి. యం. వారి చిత్రానికే 'అవే కళ్లు' వర్ణచిత్రానికి అవాళ ఆఖరిరోజు షూటింగ్. రాజనాల, పద్మనాభం, గీతాంజలి గుమ్మడి, రామదాసు, సురేంద్రనాథ్, ఆనందమోహన్, నాగభూషణం, రమణారెడ్డి, నిర్మల, పుష్పకుమారి యితర ముఖ్య పాత్రలు పోషించారీ చిత్రంలో.

రచన: డి. వి నరసరాజు.

* * *

ఏ. వి యం. వారు యోగానంద్ దర్శకత్వంలో మరొక కొత్త తెలుగు సాంఘిక చిత్రాన్ని ప్రారంభించారు. దాని పేరు 'మూగనోము'. సెప్టెంబరు 14న షూటింగ్ మొదలు పెట్టారు. 'ముందు మౌనవ్రతం అని పెడదామనుకున్నాం. ఆ పేరు అంత బాగుండలేదని 'మూగనోము'గా మార్చాము. చిత్రంలో ఆ అమ్మాయి మూగనోము పడుతుంది. అంచేత అదే కరెక్టని ఖాయం చేశాము' అన్నారు డైరెక్టర్ యోగానంద్, యిటీవల డి. వి. యస్. వారి 'తిక్క శంకరయ్య' సెట్లో కలిసినపుడు. మూగనోములో నాగేశ్వరరావు, జమున, యస్. వి రంగారావు, పద్మనాభం,

సినిమా డైరీ

● శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన ''ఛోటాభాయి'' హిందీ చిత్రం వెనాసు ఫిలిం ఫెస్టివల్‌కి ఎన్నుకోబడింది

● వైజయంతిమాల డాన్సింగ్ స్కూలుకి బొంబాయిలో కిందటివారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్ ప్రారంభోత్సవం జరిపారు.

● రాజకపూర్ యిటీవల బొంబాయిలోని ఒక సభలో ఆంగ్లంలో ప్రసంగించబోతే సభికులు 'హిందీ—హిందీమే బాత్ కరో' అని అరిచారు.

● ఉర్దూ సాహిత్యంలో రిసెర్చిచేయటానికి అక్తర్‌మీర్జా హార్వర్డ్ యూనివర్సిటీ (అమెరికాకి) వెళ్లుతున్న సందర్భంలో 'మేరా సాయా' నిర్మాత ప్రేమ్‌జీ అభినందన సభ ఏర్పాటు చేశాడు. ఇపుడు ప్రేమ్‌జీ నిర్మిస్తున్న 'చిరాగ్' చిత్రానికి అక్తర్‌మీర్జా రచయిత.

● మజ్ లిదీది హిందీ చిత్రానికి ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రెండులక్షల రూపాయలు అప్పు మంజూరు చేసింది. లోన్ అగ్రిమెంటు ప్రకారం యీ చిత్రం హక్కులు ఫైనాన్స్ కార్పొరేషన్‌కి చెందినవి.

● శశికళ కూతురు శైలజ యుక్త వయసులోకి అడుగు పెట్టింది. రజశ్రీ ప్రొడక్షన్స్, (బొంబాయి) వారు తమ చిత్రాలలో నాయికి భూమికలు ధరించవలసిందిగ కోరారట యీ అమ్మాయిని.

● దృశ్యక నిర్మాత శ్రీధర్ నిర్మిస్తున్న హిందీ చిత్రంలో మొదట నాయికగ హేమమాలిని ఎటిస్తుందని ప్రకటించారు. ఇపుడా వేషాన్ని వహీదారెహమాన్ పోషించగలదని తెలుస్తున్నది.

● ''పూలరంగడు'' చిత్రం సెప్టెంబరు 20న సెన్సారు అయింది.

● తెలుగు దర్శకుడు శ్రీగిడుతూరి సూర్యం 'ఫూల్ ఔర్ కాంటే' హిందీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.



'ప్రయివేటుమాస్టారు'లో కృష్ణ, విజయలలిత.



'పెద్దఅక్కయ్య'లో జ్యోతిలక్ష్మి.

చిత్రలహరి

నాగయ్య, రాజనాల నటిస్తున్నారు. దీనికి నరసరాజుగారే రచయిత.

* * *

'పిచ్చాసుపత్రిలోకి వచ్చారేమిటి? అన్నారు, కళాదర్శకుడు తోట—ప్రసాద్ స్టూడియోస్‌లో 'తిక్క శంకరయ్య' సెట్స్‌లోకి అడుగుపెట్టినప్పుడు. కంగారు పడకండి. పిచ్చెక్కిరాలేదు' అన్నారు నవ్వుతూ. అవాళ పిచ్చివాళ్ల చేష్టలకి సంబంధించిన దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు యోగానంద్. ఆ పిచ్చాసుపత్రి మెంబర్స్‌లో రేలంగి, రాజ్ బాబు, రావికొండలరావు, ఫొటోగ్రాఫర్ భూషణ్, రామచంద్రరావు బైరాగి ఉన్నారు. వాళ్లకి డాక్టరు—అసిస్టెంటు డైరెక్టరు



'చిక్కడుదొరకడు'లో విజయలలిత.

విజయారావు, యన్. టి రామారావు, కృష్ణకుమారి జయలలిత, పద్మనాభం, నాగభూషణం. సూర్యకాంతం, హేమలత, అల్లు రామలింగయ్య. నాగయ్య, బాలకృష్ణ ముఖ్య భూమికలు పోషిస్తున్నారు.

* * *

'ఇందులో రామారావు రెండు వేషాలు. ఒక రామారావు అఫ్‌మేడ్. ఇంకో రామారావు సాఫ్ట్' అన్నారు, డి. వి. యస్ అధినేత డి. వి. యస్. రాజు. నరసరాజు రచయిత, టి. వి. రాజు సంగీత దర్శకుడు

* * *

నాగేశ్వరరావు కూడా రాజ్యం ప్రొడక్షన్స్ వారి కొత్త చిత్రంలో రెండు వేషాల్లో కనిపిస్తారు. ఒక నాగేశ్వరరావు పిచిలైజ్డ

అమూల్ నుంచి క్రొత్త పదార్థము!


అమూల్‌స్ప్రే

ప్రోటీన్లు అధికంగాగల బేబీ ఫుడ్

ఏ ఇతర పాల ఆహారంలోను
శరీర నిర్మాణ ప్రోటీన్లు
ఇంతకు మించి లేవు !








20 సెకెండ్ల లోపుగా కరుగుతుంది...సులభంగా జీర్ణమవుతుంది !

బిడ్డ తన మొదటి రెండేళ్ళలోను బరువును నాలుగు రెట్లు అధికం చేసుకుంటూ త్వరగా పెరగాలి. ఇందుకు ఆధారమైన ప్రోటీన్ అమూల్‌స్ప్రే నుండి లభిస్తుంది. దీనిలో విటమిన్‌లు, ఇతర మంచి పదార్థములు కూడ వున్నాయి.

అమూల్‌స్ప్రేలో విటమిన్‌లు వున్నాయి. కార్బొహైడ్రేట్స్. క్రొవ్వు పదార్థములు, లోహపదార్థములు తదితర పోషకత్వపు పదార్థములు కూడ సరితూకి మిశ్రమముగా వున్నాయి. నియాసిన్, సోడియమ్ అయొడైడ్, ఫోలిక్ ఏసిడ్ సహజ స్థితిలో వున్నాయి.



సులభంగా జీర్ణమవుతుంది

అమూల్‌స్ప్రే, యూరప్, యు.ఎస్.ఏ.లలో చేసే ఉన్నతమైన 'స్ప్రేడ్రైయింగ్' పద్ధతి ప్రకారం చెయ్యబడుటచే బాగా జీర్ణమగుటయే గాక పాలలోని ప్రోటీన్ యొక్క విశిష్టత, ఉత్తమత్వము ఉన్నతస్థితిలో వుంచబడతాయి.

అద్భుతంగా కరుగుతుంది

పేస్టు చెయ్యనవసరం లేదు. కావలసిన వేడి నీటిలో అమూల్‌స్ప్రేను బాగా కలపండి. 20 సెకండ్ల లోపుగా మీ బిడ్డకు పాలు తయారవతాయి! పాలపీక అడ్డుకు పోదు.

మీ బిడ్డకి తగినది అమూల్‌స్ప్రే

అమూల్‌స్ప్రే మీకు
500 గ్రాముల డబ్బాలు
(1 పౌనుకు పైగా
46 గ్రాములు)లో లభిస్తుంది

ASP/AS-1/67-TL-9

ఏకైక డిస్ట్రిబ్యూటర్‌లు: వాల్టాస్ లిమిటెడ్

కయిరా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్‌చే తయారు చెయ్యబడినది
మద్రాస్, కేరళ, ఆంధ్ర స్టేట్‌లలో పంపిణీ చెయ్యబడుతోంది.



ఇటీవల వినాయక చవితి సందర్భంగా నటి రాజశ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తున్న దృశ్యం. ఫొటో. ప్రభాకర్

చిత్రలహరి

మరొక వాగేశ్వరరావు అన్‌సివిలైజ్డ్. ఈ చిత్రానికి సెప్టెంబర్ 16 న సారథీ స్టూడియోలో ప్రారంభం జరిగింది. బేబీ రాజలక్ష్మి సహతా కెమెరా స్విచ్ ఆన్ చేసింది. శ్రీ సుందర్‌లాల్ సహతా సమర్పించే ఈ చిత్రంలో గుమ్మడి, రేలంగి, చలం, రాజశ్రీ, భారతి సూర్యకాంతం సుకన్య ముఖ్య తారాగణం. భమిడిపాటి రాధాకృష్ణ మాటల రచయిత. ఘంటసాల సంగీత దర్శకుడు, సి. యస్. రావు దర్శకుడు. శ్రీధరరావు లక్ష్మీరాజ్యం నిర్మాతలు. ఈ చిత్రానికి కెమెరా స్విచ్ ఆన్ చేసిన బేబీ రాజలక్ష్మి సహతా—సుందర్‌లాల్ సహతాగారి అయిదో అమ్మాయి.

* * *

గిడుతూరి సూర్యంగారిపుడు మద్రాసుకు చెందిన తారకేశ్వర చిత్రాలయావారి 'ఫూల్ ఔర్ కాంటే' హిందీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నలుపు తెలుపుల్లో నిర్మించబడే యీ చిత్రంలో జమున, సంజీవ్‌కుమార్ నాయకీ నాయకులు. కైఫీ ఆజ్మీ రచయిత మదన్ మోహన్ సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు.

—మోహన్‌కుమార్

చిత్రసమీక్ష:

బార్న్ ఫ్రీ

మనిషిలో జీవకారుణ్యానికి, క్రూర జంతువుల్లో సాధుతత్వానికి మధ్య నడచిన సృష్టి విచిత్రమైన కథ ఆంగ్లచిత్రం 'బార్న్ ఫ్రీ'కి మాతృక ఎల్సా ఒకసింహం తన సైజగుణాన్ని మరచిపోయి మనుషుల్లో మనిషిగా సంచరిస్తుంది. జాయ్ ఆడమ్సన్స్, ఆమె భర్త జార్జ్ పెంపకమే అందుకు కారణం. జాయ్ అడమ్సన్స్—ఆడసింహం ఎల్సా రాగాను రాగాల సంబంధబాంధవ్యం హృద్యంగమంగా కనిపిస్తుంది. ముఖ్యంగా, ఎల్సా కన్న పిల్లలిని ఒకనాటి తన యజమానులకి చూపించి ముగిసిన సన్నివేశం విచిత్రమైన అనుభూతిని కలిగజేస్తుంది. కథాంతంవరకూ వినోదమూ, సస్పెన్సూ వున్నాయి.

పూర్తిగా కెన్యా అడవుల్లో చిత్రీకరించారు అసాధ్యాన్ని సాధ్యంచేసిన దర్శకుడు శ్రీ జేమ్స్ హిల్ ప్రతిభ ప్రతి అడుగునా తెలియవస్తుంది.

ముఖ్యపాత్రల్లో భార్యాభర్తలయిన వర్జీనియా మెక్కన్నా, బిల్ట్రావెర్స్ ఉన్నారు. ఎల్సా అనే ఆడసింహానిది ప్రముఖపాత్ర. ప్రపంచ ఖ్యాతి నందుకున్న జాయ్ ఆడమ్సన్స్ నవల ఆధారంగా కొలంబియావారు బార్న్ఫ్రీ నిర్మించారు.

ఇప్పుడు మద్రాసులోని 'రాజ్ కుమారి' థియేటర్లో ఆడుతున్నది. —సికరాజు.



పై ప్రైవేటుమాస్టార్లు'లో కృష్ణ, విజయలలిత.

బుచ్చిబాబు కాలధర్మం

తెలుగు పాఠకలోకానికి ప్రఖ్యాత నవలాకారుడుగా, రచయితగా సుపరిచితుడైన శ్రీ బుచ్చిబాబు సెప్టెంబర్ 20 వ తేదీన కాలేయ సంబంధమైన వ్యాధితో హైద్రాబాద్‌లో కాలధర్మం చెందారు. ఆయన



వయస్సు 50 సంవత్సరాలు. కొన్ని నెలల నుంచి ఆయన ఈ జబ్బుతో బాధపడుతూ ఉన్నారు. పదిహేను రోజాలపాటు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందినా ఫలితం దక్కలేదు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో కార్యక్రమాలనిర్వాహకుడుగా ఆయన పనిచేస్తున్నారు. శ్రీ బుచ్చిబాబు 22 సంవత్సరాల క్రితం ఆకాశవాణిలో చేరారు. ఆయన పూర్తిపేరు శ్రీ శివరాజు వెంకటసుబ్బారావు. శ్రీ బుచ్చిబాబు భార్య శ్రీమతి వెంకటసుబ్బలక్ష్మికూడా రచయిత్రే వీరికి పిల్లలు లేరు.

శ్రీ బుచ్చిబాబు రచించిన 'చివరకు మిగిలేది' నవల ఆంధ్రపాఠక లోకంలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది. ఆయన చాలా కథలు, నాటికలు, సాహిత్య నాటికలు. వ్యాసాలు కూడా రాశారు. కథలలో 'నాకథ వ్రాయవు' 'మేడమెట్లు' విశేష ప్రచారాన్ని పొందాయి 'ఉమర్ ఖయ్యాం' నాటిక పాఠకుల, విమర్శకుల ప్రశంసలను అందుకుంది. శ్రీ బుచ్చిబాబు షేక్స్పియర్ సాహిత్యంపై ఒక విమర్శనాత్మక గ్రంథాన్నికూడా రచించారు. ఆయన మరణించేనాటికి వ్రాస్తున్న 'నా అంతరంగ కథనం' అన్న ఆయన స్వీయ చరిత్రను తెలిపే గ్రంథం యింకా ప్రచురణ కాలేదు. శ్రీ బుచ్చిబాబు మరణం ఆంధ్ర సాహిత్య రంగానికి తీరనిలోటు.

అవీ...ఇవీ...

గోదావరి పుష్కరాలలో ఆస్ప్రో-నికొలాస్ ప్రజాసేవ

లక్షలాది యాత్రికులు రాజమండ్రికి గోదావరి పుష్కరాల సందర్భంలో వస్తారు. ఈసారి సుమారు 30లక్షల మందిని అంచనా వేశారు. ఈ సందర్భంగా మైక్రోఫైన్డ్ ఆస్ప్రో తయారీదారులు ఆస్ప్రో నికొలాస్ వారు వ్యక్తి ప్రచారం, కరపత్రాలు, లౌడ్ స్పీకర్ల ద్వారా టీకాలను గురించిన సందేశాన్ని ప్రచారం చేశారు. సెప్టెంబర్ మొదట్లోనే ఆస్ప్రో నికొలాస్‌వారు నర్సులను, ప్రచారకులను గోదావరి, రాజమండ్రి రైల్వే స్టేషన్ల దగ్గర, బస్‌స్టాండ్, వార్ఫ్‌లవద్దా నియమించారు. ఆస్ప్రో నికొలాస్‌వారి ప్రజాసేవకు రాజమండ్రి పౌరులు అభినందనలు తెలిపారు.

(ఒ. వి)

(64 వ పేజీ చూడండి)

వెదడుకివేత

(31 వ పేజీ తరువాయి)

ఢ' లను గాని తారుమారు చేయకూడదు.

ఈ విధంగా తారుమారులు చేస్తూ సాధ్యమైనన్ని తక్కువ మార్పులతో ఈ 12 అక్షరాలను

క ఖ గ ఘ

చ ఛ జ ఝ

ట ఠ డ ఢ

అనే క్రమంలోకి తీసుకురావాలి.

జవాబులు

(క) వడ్రంగి 3 రోజులలోనూ, వడ్రంగి కొడుకు 6 రోజులలోనూ సోఫా పూర్తి చేయగలరు. పని కుర్రవాడికి అప్పగిస్తే ఆ పని అసలు ఎప్పటికీ పూర్తికాదు! అనుమానమైతే ఈ క్రింది సమీకరణాలు మూటిని సాధించి చూడండి.

ఒక్క రోజులో—


వడ్రంగి + కొడుకు $\frac{1}{2}$ పనిచేస్తారు

వడ్రంగి + పనివాడు $\frac{1}{3}$ పని చేస్తారు

కొడుకు + పనివాడు $\frac{1}{6}$ పని చేస్తారు.

* * *

(చ) ఇక్కడి బొమ్మలో చూపినట్లు ఆ సరస్సును పెద్దదిగా చెయ్యాలి. ఈ కొత్త



సరస్సు మొదటి సరస్సు కన్న వైశాల్యంలో రెట్టింపు అని ఋజువు చెయ్యవచ్చు చాలా సులభంగా.

* * *

(ఛ) 17 ఎత్తులలో ఈ క్రింది విధంగా సమస్యను సాధించవచ్చు.

1. ఝ—డ, 2. ఝ—చ, 3. ఝ—గ, 4. ఝ—క, 5. ట—ఢ, 6. ట—ఛ, 7. ట—ఘ, 8. డ—ఢ, 9. జ—ఠ, 10. ఠ—క, 11. ఛ—డ, 12. ఢ—చ, 13. ఘ—డ, 14. చ—ఛ, 15. చ—ఘ, 16. చ—ఖ, 17. ఖ-డ. ●

బాలసాహితి

(30-వ పేజీ తరువాయి)

భీమయ్య ఆ మాటకు సరేనని తనయింటికి వెళ్లిపోయాడు. సోమయ్య ఆ రాత్రే భీమయ్య తొలాకు నాలుగు వేల వరహాలను తిరిగి అక్కడ పాతి పెట్టేశాడు.

మర్నాడు సోమయ్య యేమీ తెలియనట్లుగా భీమయ్యతోపాటు ధనం దాచిన చోటుకు వెళ్లాడు. భీమయ్య అక్కడ తవ్వి తన నాల్గువేల వరహాలను యింటికి తెచ్చివేశాడు. తరువాత సోమయ్య భీమయ్యను విదేశ ప్రయాణం గురించి అడగ్గా 'నా భార్య విదేశాలకు తిరిగి వెళ్లవద్దని పట్టుపట్టింది. అందుచేత నేను విదేశ ప్రయాణం మానుకొన్నాను' అని భీమయ్య సమాధానం యిచ్చేడు. దానికి సోమయ్య పైకి యేమీ అనలేక తనలో తానే విచారించాడు.

తరువాత భీమయ్య మల్లన్న మంత్రికి తన కృతజ్ఞతను తెలిపి, అతను యిచ్చిన అయిదువేల వరహాలను తిరిగి యిచ్చివేశాడు. ●

అవీ...ఇవీ...

(62 వ పేజీ తరువాయి)

ఎమెస్కో పాకెట్ బుక్స్

మంచి పుస్తకాలని మహాజనానికి అందించే కొత్త కార్యక్రమా న్నొకదాన్ని ఎం. శేషాచలం కంపెనీవారు రూపొందించారు. దీని పేరు 'ఎమెస్కో పాకెట్ బుక్స్' నవీన పద్ధతిలో అందరికీ అందుబాటులో ఉండటానికి ఉభయతారకంగా రూపొందించిన ఈ పుస్తకాలు నెలకి నాలుగు చొప్పున సంవత్సరానికి 50 వెలువడతాయి. ఇవన్నీ ఆంధ్ర పాఠకుల అభిమానాన్ని చూరగొన్న ఉత్తమశ్రేణి తెలుగు రచయితల రచనలు. ఈ పథకం తెలుగు పుస్తక ప్రచురణలోనే ఒక కొత్త పంథా మొట్ట మొదటి నాలుగు పుస్తకాలు అక్టోబర్ 1 వ తేదీలోగా మార్కెట్‌లోకి వస్తాయి. ఈ పుస్తకాల ముద్రణ, సైజు సరికొత్తగా విదేశాలలో పేపర్—బాక్ ఎడిషన్‌లా, రంగుల్లో ఆకర్షణీయంగా వెలువడుతాయి. ముఖచిత్రాలంకరణ శ్రీ బాపు. ఎమెస్కో పాకెట్ బుక్స్ అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభ్యం అవుతాయి. ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

